


న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 92 వెల : 4 సోమవారం 17 మార్చి 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12



# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఆర్థిక వనరులు పెంచి.. పేదలకు అండగా నిలుస్తాం
- సంక్షేమ పథకాల అమలులో రాజీ పడేదే లేదు
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి

**హనుమకొండ, మార్చి 16:** పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అన్నారు. ఆదివారం, జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ప్రజాపాలన ప్రగతి బాట బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. గత పాలకులు అప్పుల కుప్పగా రాష్ట్రాన్ని మార్చారన్నారు. వరంగల్ జిల్లాకు ఒక ప్రత్యేక స్థానం ఉందని, ఓరుగల్లుకు ఒక చరిత్ర ఉందని, అలాగే ఎందరో మహనీయుల పోరాటాల గడ్డ ఓరుగల్లు అని అన్నారు. హైదరాబాదుకు ధీటుగా



రెండో నగరంగా వరంగల్ జిల్లాను అభివృద్ధి చేస్తామని, ఇప్పటికే రూ. 6500 కోట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి కేటాయించామని స్పష్టం చేశారు. ఈ మారుమూల ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గానికి ఇచ్చిన హామీ ప్రకారం రూ. 800 కోట్లను పలు అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు కేటాయించడం జరిగిందని అన్నారు. అభివృద్ధే లక్ష్యంగా ఈ ప్రభుత్వానికి ఆదర్శంగా నిలవాలన్నారు. అదే విధంగా వరంగల్ జిల్లాకు మామునూర్ విమానాశ్రయం, కాజీపేట రైల్వే కోచ్ ప్రత్యేక కృషి వల్ల వచ్చిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గత కాంగ్రెస్ పాలనలో ఎన్నో అద్భుతమైన ప్రాజెక్ట్ లు చేపట్టి, లక్షల ఎకరాలకు సాగు నీరు అందించామన్నారు. గత ప్రభుత్వం రూ. 8 లక్షల 29 వేల కోట్ల అప్పులు అప్పగించిందని, ఆర్థిక పరిస్థితి బాగోలేనప్పటికీ కూడా ఇచ్చిన

వివరాలు 2లో

# తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోంది

- మంత్రి బండి సంజయ్



వివరాలు 2లో

## ఒయులో నిరసనలకు నిషేధ విధించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే:కెటిఆర్



**హైదరాబాద్,మార్చి 16:** ఉస్మానియా యూనివర్సిటీలో నిరసనలకు నిషేధం విధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు ఇవ్వడం పట్ల బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ ఉత్తర్వులు విద్యార్థుల ఆందోళనలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పాలన అందిస్తామని ఏడో గ్యారెంటీగా హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిన్నరలోనే ఆ హామీని తుంగలో తొక్కిందని మండిపడ్డారు. నిరసన తెలిపే హక్కును రద్దు చేయాలనే ఉద్దేశంతోనే ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థుల ఆందోళనలపై నిషేధం విధించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని విమర్శించారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు తమ సమస్యల పరిష్కారం కోసం రోడెక్కకూడదంటూ అల్టిమేటం జారీ చేయడం,ఇందిరాగాంధీ హయాంలో ఎమర్జెన్సీ రోజులను తలపిస్తోందని, ఇది ప్రజాస్వామిక హక్కులపై ఒత్తిడి తీసుకురావాలనే కుట్ర

వివరాలు 2లో



## తెలంగాణ వ్యాప్తంగా మండుతున్న ఎండలు..

**హైదరాబాద్,మార్చి 16:** తెలంగాణ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. మార్చి నెలలోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హైదరాబాద్‌తో పాటు జిల్లాల్లో 40 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతు న్నాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం

వివరాలు 2లో

## ప్రభుత్వ టెండర్లలో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం:కిషన్‌రెడ్డి



**హైదరాబాద్,మార్చి 16:** కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింలకు ప్రభుత్వ టెండర్ల ఖరారులో నాలుగు శాతం రిజర్వేషన్లు మంజూరు చేస్తూ తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి ట్విట్టర్ వేదికగా ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం కర్ణాటక క్యాబినెట్ కర్ణాటక పారదర్శకత ప్రజా సేకరణ చట్టానికి సవరణను ఆమోదించింది. ఈ కొత్త సవరణలో ముస్లిం కాంట్రాక్టర్లకు టెండర్లలో నాలుగు శాతం రిజర్వేషన్‌ను ప్రవేశపెట్టింది. ఈ విదానంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తన ట్వీట్‌లో ఆగ్రహం వ్యక్తం చేశారు. "కర్ణాటకలో ఓబీసీలు, ఎస్సీలు, ఎస్టీల పనులు, హక్కులు రాజ్యాంగ హామీలను కాంగ్రెస్ లాక్కుంటోంది. ప్రభుత్వ టెండర్లలో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పిస్తున్నట్లు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించడం రాజ్యాంగాన్ని స్పష్టంగా విస్మరించడమే. కాంగ్రెస్

వివరాలు 2లో



## బస్సులో సీటు కోసం.. బూట్లతో కొట్లాట!

**హైదరాబాద్,మార్చి 16:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన విషయం తెలిసిందే. ఆధార్ కార్డు చూపిస్తే.. చాలు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడి వరకు అయినా ప్రయాణం చేసే అవకాశం లభించింది. అయితే ఈ పథకం అమలైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా బస్సులు కిక్కిరిసిపోతున్నాయి. కొన్ని బస్సుల్లో అయితే.. సీట్లు దొరకక ప్రయాణికులు తెగ ఇబ్బంది పడుతున్నారు. తాజాగా హైదరాబాద్‌లో ఓ బస్సులో సీట్ల కోసం మహిళలు చెప్పులతో దాడి చేసుకున్న వీడియో సోషల్‌మీడియాలో వైరల్‌గా మారింది.హకీంపేటకు చెందిన బస్సులో ముగ్గురు మహిళలు ఎక్కగా.. బొల్లారం స్టాప్ వద్ద ఇద్దరు మహిళల మధ్య సీటు విషయంలో గొడవ మొదలైంది. అయితే మరో మహిళ ఒక మహిళకు మద్ధతు ఇవ్వడంతో వాగ్వాదం పెరిగిపోయింది. మాటలు కాస్త ఒకరిపై ఒకరు బూట్లతో దాడి చేసుకొనే వరకూ పెరిగిపోయింది.

## డికె అరుణ ఇంట్లోకి చొరబడిన దుండగుడు

**హైదరాబాద్,మార్చి 16:** బిజెపి ఎంపి డికె అరుణ ఇంట్లో కలకలం రేగింది. జూబ్లీహిల్స్‌లోని ఆమె నివాసంలోకి ఓ ఆగంతకుడు ప్రవేశించాడు. అర్థరాత్రి మాస్కు, గ్లౌజలు ధరించి వచ్చిన దుండగుడు ఇంట్లో హాలు, కిచెన్‌లో ఉన్న కెమెరాలను ఆఫ్ చేశాడు. ఆ తర్వాత ఇంట్లోనే గంటన్నర పాటు ఉన్నాడు. అయితే ఆ సమయంలో డికె అరుణ ఇంట్లో లేరు.. ఎలాంటి



దొంగతనమూ జరుగలేదు. దీంతో ఈ ఘటన వెనుక ఏదైనా కుట్ర దాగి ఉందా అని కుటుంబసభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. డికె అరుణ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేయగా.. దర్యాప్తు ప్రారంభించారు. ఇంట్లో ఏవైనా క్లూస్ దొరుతాయా అని క్లూస్ టీంతో విచారణ చేపట్టారు. ఎంపి డికె అరుణ తనపై కుట్ర చేస్తున్నారనే అనుమానంతో తన ఇంటకి భద్రత పెంచాలని కోరారు.

## అమెరికాలో ప్రకృతి విపత్తుల బీభత్సం



**అమెరికా,మార్చి 16:** మధ్య, దక్షిణ అమెరికా వ్యాప్తంగా టోర్నడోలు, పెను గాలులు సృష్టించిన బీభత్సంలో ఇళ్లు ధ్వంసమయ్యాయి, పాఠశాలలు తుడిచిపెట్టుకునోయాయి, సెమీట్రాక్టర్ ట్రెయిలర్లు పల్టీకొట్టా యి. పెను తుపానుకు కనీసం 32 మంది

వివరాలు 2లో

# 88 కోట్లు విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం



**హైదరాబాద్,మార్చి 16:**రూ. 88 కోట్లు విలువ చేసే మెథామ్‌ఫెటామైన్ టాబ్లెట్ల భారీ సరకును స్వాధీనం చేసుకున్నట్లు, ఇంఫాల్, గౌహతి మండలాల్లో అంతర్జాతీయ డ్రగ్ ముఠా సభ్యులు నలుగురిని అరెస్టు చేసినట్లు కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం వెల్లడించారు. భారీ స్థాయిలో మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకోవడం దర్యాప్తు దిశగా సంపూర్ణ దృక్పథానికి ప్రబల నిదర్శనం అని కూడా అమిత్ షా అన్నారు. డ్రగ్స్‌పై నరేంద్ర మోడీ ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతూనే ఉంటుందని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు. 'డ్రగ్స్ మాఫియాపై దయాదాక్షిణ్యాలు ఏమీ ఉండవు. డ్రగ్స్ రహిత భారత్ నిర్మాణం దిశగా మోడీ ప్రభుత్వ ప్రస్థానాన్ని వేగవంతం చేస్తూ రూ. 88 కోట్లు విలువ చేసే మెథామ్‌ఫెటామైన్ ట్యాబ్లెట్ల భారీ సరకును స్వాధీనం చేసుకున్నారు.

వివరాలు 2లో

## 9 నెలలుగా అంతరిక్షంలో సునితా విలియమ్స్



వివరాలు 2లో

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# తెలంగాణ వ్యాప్తంగా మండుతున్న ఎండలు..

(మొదటి పేజీ తరువాయి)

చేసుకోవచ్చు. సాధారణం కంటే 3.3 డిగ్రీలు అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెప్తున్నారు. ముఖ్యంగా ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఎండల ప్రభావం ఎక్కువగా ఉంటోంది. కాగా.. వచ్చే పది రోజుల్లో తెలంగాణలో కాస్త భిన్నమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడబోతున్నట్టు తెలంగాణ వాతావరణ నిపుణలు చెప్తున్నారు.

# ప్రభుత్వ టెండర్లలో ముస్లింలకు నాలుగు శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం:కిషన్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

బుజ్జగింపు రాజకీయాలు మత ఆధారిత ఉద్యోగ రిజర్వేషన్ల నుండి ఇప్పుడు ప్రభుత్వ టెండర్లలో రిజర్వేషన్ల వరకు ప్రమాద కరమైన ఉదాహరణను సృష్టిస్తు న్నాయి. ఈ మత ఆధారిత రిజర్వేషన్ అన్యాయ మే కాదు, రాజ్యాంగ విరుద్ధం. బాబా సాహెబ్ అంబేద్కర్‌ను అవమా నించడమే”నని కిషన్‌రెడ్డి తన ట్వీట్‌లో పేర్కొన్నారు. త్వరలో తెలంగాణలో కూడా ఇలానే చేస్తా రేమో అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అనుమానం వ్యక్తం చేశారు.

# సిఎం రేవంత్ క్షమాపణలు చెప్పాలి: హరీశ్‌రావు

**హైదరాబాద్,మార్చి 16:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి వ్యక్తిగత హననానికి పాల్పడుతున్నారని మండిపడ్డారు. కెసిఆర్ తన పాలనలో తెలంగాణను నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారని ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని హితవు పలికారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్షంలో ఉన్న జానారెడ్డిని ఎంతో గౌరవించారని గుర్తు చేశారు.కెసిఆర్‌పై చేసిన వ్యాఖ్యలకు రేవంత్ క్షమాపణలు చెప్పాలని హరీశ్ డిమాం డ్ చేశారు. ఏకపక్షంగా వ్యవహరించి బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డిని సస్పెండ్ చేశారని అన్నారు. గతంలో ఎల్ఆర్ఎస్ ఉచిత మని చెప్పి ఇప్పుడు డబ్బులు వసూలు చేస్తున్నారని పేర్కొన్నారు.

# 9 నెలలుగా అంతరిక్షంలో సునితా విలియమ్స్

**న్యూఢిల్లీ, మార్చి 16:** అంతరిక్షంలో 8 రోజు ల ఉండేందుకు బయలుదేరిన నాసా వ్యోమగాములు సునితా విలియమ్స్, బుచ్ విర్మోర్ అనూహ్యంగా కొన్ని సమస్యల కారణంగా ఏకంగా 9 నెలలపాటు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో చిక్కుకు పోయారు. మొత్తం మీదస్పేస్ ఎక్స్ డ్రాగాన్ అంతరిక్ష నౌక లో భూమికి రెండు మూడు రోజుల్లో తిరిగి రావడానికి సిద్ధమవుతున్నారు. అంతరిక్షంలో ఇంతకాలం ఉన్న సునితా విలియమ్స్ నాసా సంస్థ ఎంత మొత్తం చెల్లిస్తుందన్నది ప్రస్తుతం చర్చనీయాంశం అయింది.నాసా సంస్థలో సునితా విలియమ్స్ జిఎస్ -15 పే గ్రేడ్ ఉద్యోగి. జనరల్ షెడ్యూల్ వ్యవస్థ ప్రకారం సమాఖ్య ఉద్యోగులలో ఇదే అత్యున్నత స్థాయి. నాసా నిబంధనల ప్రకారం వ్యోమగాములకు ఓవర్ టైమ్ జీతాలు ఏమీ ఉండవు.వారు కూడా ఇతర ఉద్యోగులతో సమానులే. భూమిలో అధికార పర్యటనకు వెళ్లినట్లు గానే అంతరిక్షంలో వారు



గడిపిన సమయాన్ని పరిగణిస్తారని నాసా లో గతంలో వ్యోమగామిగా పనిచేసిన కాడీ కోల్ మాన్ తెలిపారు. ఇక్కడి మాదిరిగానే వారికి రోజువారీ జీతం చెల్లిస్తారు. అలాగే ఐఎస్ఎస్ లో వారి భోజనం, వసతి ఖర్చులను నాసా భరిస్తుంది. వారికి అదనంగా పరిహారంగా రోజువారీ స్టైఫండ్ – రోజుకు కేవలం 4 అమెరికా డాలర్లు,అంటే దాదాపు 347 రూపాయలు మాత్రమే ఇస్తారని కోల్ మాన్ వాషింగ్టన్ తెలిపారు. **సునితకు వచ్చే జీతం ఎంత?** సునితా విలియమ్స్, బుచ్ విల్మోర్ జిఎస్ -15 పేగ్రేడ్ ఉద్యోగులు. వారి వార్షిక బేసిక్ జీతం 125,133 డాలర్ల నుండి 162-672 డాలర్లు మాత్రమే అంటే..సుమారు రూ. కోటీ 9లక్షల నుంచి కోటీ 41 లక్షల రూపాయల మధ్య పొందుతారు. ఇక ఐఎస్ ఎస్ లో 9 నెల పాటు వారి యాత్ర పొడిగించినందువల్ల సునితకు, విల్మోర్ కు 93, 850 డాలర్ల నుంచి 122,004డాలర్ల మధ్య జీతం అందుకుంటారు.

# పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)


హామీలను నెరవేరుస్తున్నామన్నారు. తెలంగాణ సాధనలో తొలి, మలి దశలో ఎన్నో ఆటుపోట్లు, అవమానాలతో రాష్ట్ర సాధనకు అహర్నిశలు కృషి చేసిన మహనీయులు కొండా లక్ష్మణ్ బాపూజీ, ప్రొఫెసర్ జయశంకర్ సర్ తెలంగాణ జాతిపితలుగా నిలుస్తారని తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో వరంగల్ పాత్ర కీలకమని, అందుకే వరంగల్ అంటే నాకు ప్రత్యేక అభిమానమన్నారు. వరంగల్‌ను హైదరాబాద్ కు పోటీపడేలా అభివృద్ధి చేస్తామన్నారు. రాంపూర్ డంపింగ్ యార్డు సమస్య త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం (1289) మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల మాఫీ కింద 92 కోట్ల 74 లక్షల చెక్కును పంపిణీ చేశారు. అలాగే బ్యాంకు లింకేజ్ కింద రూ. వంద కోట్ల చెక్కును మహిళా సంఘాల సభ్యులకు అందజేశారు. **ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన మంత్రులు, ప్రజాప్రతినిధులు...** జిల్లాలోని ఘనపూర్



(స్టేషన్) నియోజకవర్గంలోని శివునిపల్లి సభా ప్రాంగణం నుంచి ప్రజాపాలన ప్రగతి బాట కార్యక్రమం వేదిక వద్దకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ని ఘనంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఒగ్గు కళాకారుల నృత్యంతో, బంజారా కళాకారుల ధింసాతో, డప్పు వాయిద్యాల నడుమ ఘనంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్లు, ఉన్నతాధికారులు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం రాష్ట్ర గీతాలాపనలో పాల్గొని, సభనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ %d% గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క), ఇన్చార్జి మంత్రి, రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్, ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి, పాలకుర్తి శాసనసభ్యులు మామిడాల యశస్విని రెడ్డి, వరంగల్ సీపీ సన్ ప్రీత్ సింగ్, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, వివిధ కార్పొరేషన్ ల చైర్మన్ లు, ప్రజాప్రతినిధులు, జిల్లా, పోలీసు అధికారులు, అధిక సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోంది: మంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,మార్చి 16** తెలంగాణ మరో శ్రీలంకలా మారబోతోందని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్‌లో బిజెపి జిల్లా నూతన అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అంతకుముందు గరుడ చౌరస్తా నుండి పాత బస్టాండ్, అంబేద్కర్ చౌక్, కొత్త బస్టాండ్ మీదుగా ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాన్ని బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, వేములవాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి చెన్నమనేని వికాస్ రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి మాట్లాడుతూ..రాష్ట్రంలో అవినీతి అరాచక పాలన కొనసాగుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే రూ. లక్షన్నర కోట్ల అప్పులు చేసి రాష్ట్ర ప్రజలపై అధిక భారం మోపుతోందని మండిపడ్డారు.బిఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు రాష్ట్రంపై రూ. 10 లక్షల కోట్ల అప్పు భారాన్ని మోపాయన్నారు. అప్పులు తీర్చడానికి కాంగ్రెస్ ప్రభుత్వం సెంట్రల్ వర్సిటీకి చెందిన 400 ఎకరాల భూములను అమ్మడానికి చూస్తోం దన్నారు. కులగణన పేరుతో రాష్ట్ర ప్రజల ఆస్తిపాస్తుల వివరాలను సేకరించి, ఆర్బన్ నక్సల్స్ చేతిలో పెట్టి రాష్ట్రంలో తుపాకీ రాజ్యం తేవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలో కాంగ్రెస్, బిఆర్ఎస్ చీకటి ఒప్పందం చేసుకున్నాయని వ్యాఖ్యానించారు. బిజెపి ఇమేజ్‌ను దెబ్బతీసే దుకు ఆ రెండు పార్టీలు కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో ఆ రెండు పార్టీలు కలిసి పోటీ చేసినా ఆశ్చర్యపోనవసరం లేదన్నారు. ఎన్ని కుట్రలు చేసినా రాష్ట్రంలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని జోస్యం చెప్పారు. బిఆర్ఎస్ చేసిన ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్, ఫార్ములా ఈ రేస్, భూముల కుంభకోణం, కాళేశ్వరంతో సహా అన్ని స్కాముల్లో కెసిఆర్ కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. ఏదిఏమైనా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను వదిలిపెట్టే ప్రసక్తి లేదని, తాము రాష్ట్రంలో



అధికారంలోకి రాగానే వాళ్ల లెక్కలు తేలుస్తామన్నారు.సిరిసిల్ల కార్యకర్తలు పోరాటయోధులని, కెటిఆర్ సిరిసిల్లకు వస్తుంటే ముందస్తు అరెస్టులు చేయించేవారని గుర్తు చేశారు. పార్టీకి, పార్టీ సిద్ధాంతాలకు ద్రోహం చేసే తల్లికి ద్రోహం చేసినట్లేనని, అలాంటి వారిని ఉపేక్షించే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఎంఎల్‌సి ఎన్నికల్లో బిజెపి సత్తా చూపించామని, ఇక ముందు రాబోయేవి కార్యకర్తల ఎన్నికలేనని అన్నారు. కష్టపడి పనిచేసిన కార్యకర్తలను గెలిపించుకోవాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక లక్షంతో పనిచేసి బిజెపి అభ్యర్థులను గెలిపించుకోవాలని నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రం మహేష్, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు వల్లం అన్నపూర్ణ, ఉపాధ్యక్షుడు శీలం రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రూప్ -1 అభ్యర్థుల అనుమానాలను నివృత్తి చేయాలి:ఎంఎల్‌సి కవిత



**హైదరాబాద్,మార్చి 16:** గ్రూప్ 1 పరీక్షలు, ఫలితాలపై అభ్యర్థులు లేవనెత్తుతున్న అనుమానాలను ప్రభుత్వంతో పాటు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివృత్తి చేయాలని బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 పరీక్షల్లో జరిగిన అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో 11 విశ్వవిద్యాలయాల విద్యార్థుల ప్రతినిధులు ఆదివారం నాడు ఎంఎల్‌సి కవితను కలిసి చర్చించారు. శాసనమండలిలో ఈ అంశాన్ని లేవనెత్తాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి కవిత మాట్లాడుతూ.. పేపర్ల మూల్యాంకనంలో తెలుగు మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని విద్యార్థులు తన దృష్టికి తీసుకు వచ్చారని తెలిపారు. ట్రాన్స్‌లేషన్ సమస్య వల్ల ప్రొఫెసర్లు, డిగ్రీ కాలేజ్ లెక్చరర్లు సరిగ్గా మూల్యాంకనం చేయలేకపోయారని,తద్వారా మార్కుల్లో వ్యత్యాసాలు ఏర్పడ్డాయని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. గ్రూప్ 1 పరీక్షల్లో ప్రిలిమ్స్‌కి ఒక హాల్ టికెట్ నంబరు, మెయిన్స్‌కి మరొక హాల్ టికెట్ నెంబరు కేటాయించడం వల్ల విద్యార్థులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ప్రస్తావించారు. టిజిపిఎస్‌సి విడుదల చేసిన గ్రూప్ 2 ఫలితాల్లో దాదాపు 13 వేల మంది అభ్యర్థుల ఫలితాలు వెల్లడించలేదని, ఏ కారణం చేత ఆ 13వేల మందిని ఇన్వాలిడ్‌గా ప్రకటించిందో చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్య, గౌతమ్, విద్యార్థి సంఘాల జెఎసి నాయకులు ఎల్లాల దత్తాత్రేయ, గ్రూప్ 1 అభ్యర్థులు సింధు రెడ్డి, అనూష, సత్యవతి, రవీందర్ రాథోడ్, క్రాంతి కిరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో ప్రకృతి విపత్తుల బీభత్సం

(మొదటి పేజీ తరువాయి)



బలి అయ్యారు. తుపాను వల్ల బాగా దెబ్బ తిన్న వేయిన్ కౌంటీలో తన బంధువు ఇంటి వద్ద శిథిలాల్లో శు క్రవారం రాత్రి చెల్లాచెదురుగా పడి ఉన్న ఐదు శవాలను తాను, ఇతర సహాయక సిబ్బంది కనుగొన్నామని మిస్సౌరి వాసి డకోటా హెండర్సన్ తెలిపారు. రాష్ట్రంలో శిథిల భవనాల్లో కనీసం డజను మంది మరణించారని అధికారులు తెలిపారు. కాగా, మూడు కౌంటీల్లో ఆరుగురు వ్యక్తులు మృతి చెందినట్లు, తుపానులు తూర్పు దిశగా అలబామా వైపు కదలగా మరి ముగ్గురు శనివారం రాత్రి పొద్దుపోయిన తరువాత గల్లంతయ్యారని మిస్సిసిపి గవర్నర్ టేట్ రీవ్స్ వెల్లడించారు. అలబామాలో ఇళ్లు, రోడ్లు ధ్వంసమయ్యాయని అధికారులు తెలిపారు. ఆర్కన్సాస్‌లో ముగ్గురు మరణించినట్లు అధికారులు ధ్రువీకరించారు.ఆర్కన్సాస్ గవర్నర్ సారాహ్ హుక్కబీ సాండర్స్, జార్జియా గవర్నర్ బ్రియాన్ కెంప్ తమ తమ ప్రాంతాల్లో ఎమర్జెన్సీ ప్రకటించారు. జార్జియాలో ఇసుక తుపాను ఉద్ధృతి శుక్రవారం కనీసం 12 మంది మరణించారు. కాన్సాస్ హైవేపై కనీసం 50 వాహనాలు ఒకదానినొకటి ఢీకొని కుప్పలుగా పేరుకుపోగా ఎనిమిది మంది వ్యక్తులు మృతి చెందారు. టెక్సస్‌లోని అమరిల్లోలో ఇసుక తుపాను ధాటికి కార్లు ప్రమాదానికి గురి కాగా ముగ్గురు వ్యక్తులు మరణించినట్లు అధికారులు

# ఒయులో నిరసనలకు నిషేధ విధించడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే:కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఇటీవలి కాలంలో విద్యార్థులకు సరఫరా అవుతున్న భోజనంలో పురుగులు, బ్లేడ్లు లభించడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి ప్రత్యక్ష నిదర్శనమని వ్యాఖ్యానించారు. అలాంటి దారుణాలు, ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన ప్రభుత్వం, నిరంకుశంగా విద్యార్థుల గొంతునొక్కే దారుణ చర్యలకు పాల్పడుతోందన్నారు. నిర్బంధ పాలనతో విద్యార్థులను అణచివేయాలనే ప్రభుత్వ యత్నాలను సహించబోమని హెచ్చరించారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉస్మానియా యూనివర్సిటీని సైతం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశంగా నడిపించేందుకు చూస్తే, ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని కెటిఆర్ హెచ్చరించారు. **సింగరేణికి ఇచ్చే రిటర్న్ గిఫ్ట్.. ప్రైవేటైజేషనేనా..? : కెటిఆర్...** కాంగ్రెస్,బిజెపి కలిసి తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణి సంస్థను ప్రైవేటుకు కట్టబెట్టే కుట్ర అక్షర సత్యమని తేలిపోయిందని కెటిఆర్ అన్నారు. బిఆర్ఎస్ చెప్పిందే నిజమవుతోందని వ్యాఖ్యానించారు. ఇప్పటికే రెండు బొగ్గు బ్లాక్కులను ప్రైవేటుపరం చేసి, ఇప్పుడు ఉన్నతస్థాయి ఉద్యోగాలను కూడా ప్రైవేటుకు కట్టబెట్టడం, మంచుకొస్తున్న ముప్పుకు మరో ప్రమాద హెచ్చరిక అని పేర్కొన్నారు. దేశంలోనే వందేళ్ల చరిత్ర కలిగిన తొలితరం ప్రభుత్వరంగ సంస్థను బలోపేతం చేయాల్సింది పోయి నిర్వీర్యం చేసి నీరుగార్చే కుతంత్రాలు కార్మికుల హక్కులకు మరణశాసనాలే అని ఆవేదన వ్యక్తం చేశారు. లాభాల పంట పండించే దేశ విద్యుత్ అవసరాలు తీర్చడంలో మూలస్తంభంలా నిలిచినందుకు సింగరేణి సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే రిటర్న్ గిఫ్ట్.. ప్రైవేటైజేషనేనా..? అని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన సింగరేణిని కాపాడుకునేందుకు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో జంగ్ సైరన్ మోగిస్తామని వెల్లడించారు. కార్మికుల సంఘటిత శక్తిలో ఉన్న బలాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చవిచూపిస్తామని హెచ్చరించారు.

# 88 కోట్లు విలువ చేసే డ్రగ్స్ స్వాధీనం

(మొదటి పేజీ తరువాయి)



ప్రకటన వెల్లడించింది. ట్రక్‌లో ఉన్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు చేసినట్లు ఆ ప్రకటన తెలియజేసింది. ఆ బృందం ఏమాత్రం ఆలస్యంచేయకుండా తదుపరి ఆపరేషన్ నిర్వహించి, లైలాంగ్ ప్రాంతంలో ఆ నిషిద్ధ డ్రగ్స్ అందుకున్నట్లుగా అనుమానిస్తున్న వ్యక్తిని పట్టుకున్నదని ఆ ప్రకటన తెలిపింది. డ్రగ్స్ అక్రమరవాణాకు ఉపయోగించిన ఒక నాలుగు చక్రాల వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నట్లు, ఆ తరువాత సదరు వ్యక్తిని అరెస్టు చేసినట్లు ప్రకటన తెలియజేసింది. ఆ నిషిద్ధ డ్రగ్స్‌కు అనుమానిత మూలస్థానం మణిపూర్‌లోని మోరెహ్ పట్టణం అని, ఈ కేసులో పాత్ర ఉన్న ఇతరుల పట్టివేతకు మరింత దర్యాప్తు సాగుతోందని ప్రకటన తెలియజేసింది.అదే రోజు మరొక ఆపరేషన్‌లో ఎన్‌సిబి గౌహతి జోన్ అధికారులు సిల్చార్ సమీపాన అస్సాం మిజోరమ్ సరిహద్దులో ఒక ఎస్‌యువిని అటకాయించి, వాహనం స్పెషల్లీ లోపల దాచిన 7.48 కిలోల మెథామ్‌ఫెటామైన్ ట్యాబ్లెట్లను స్వాధీనం చేసుకున్నట్లు, వాహనంలో ఉన్నవారిని అరెస్టు చేసినట్లు ప్రకటన తెలిపింది. ఆ నిషిద్ధ డ్రగ్స్‌కు మూల స్థానం

# తెలంగాణ రాష్ట్రంలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవం

**వినియోగదారుడి సంరక్షణ ప్రధమ కర్తవ్యం గా ప్రతి మెంబర్ తమ విధులు వ్యవహరించాలి - ఎం వి ఎల్ నాగేశ్వరరావు**
**ఎనిమిది రాష్ట్రాల స్టేట్ చైర్మన్లు కలయిక ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ నాయక్**



**విశాఖపట్నం మార్చి 16 :** లకిడికపూల్ ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ రెడ్ హిల్స్ సువర్ణ ఆడిటోరియం సమావేశ మందిరంలో ప్రపంచ వినియోగదారుల దినోత్సవం ఘనంగా జరిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్సీ నాయక్, ప్రముఖ పండిత్ శర్మ, లీగల్ మెట్రోలజీ డిపార్ట్మెంట్ అధికారులు, ప్రముఖ న్యాయమూర్తి, ప్రముఖ క్రియాశీలక వక్తులు పాల్గొన్నారు. ఎన్సిఆర్సి సభ్యులు తెలంగాణ రాష్ట్ర చైర్మన్ బాలరాజు పర్యవేక్షణలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు అతిథులు. వినియోగదారుల హక్కుల్ని సంరక్షిస్తూ ఇప్పటికే 13 రాష్ట్రాలలో ఎన్సిఆర్సి విస్తరింప జరిగింది. సుమారు ఎనిమిది రాష్ట్రాల చైర్మన్లు ఈ వేడుకలో పాల్గొనడం గమనార్హం. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య వ్యక్తులు తమ విలువైన అనుభవాలు మరియు వినియోగదారుల హక్కుల సంరక్షణకు తమ వంతు బాధ్యతలు తెలిపారు మరింత కట్టుదిట్టంగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు స్వచ్ఛంద సంస్థలకు ఎలాంటి హక్కులు జారీ చేయాలో తెలిపారు నానుడిగా కల్తీ సామ్రాజ్యం పెరిగిపోతుండటంతో ప్రజల ఆరోగ్యాలకు భద్రత లేకుండా పోయిందని లీగల్ మెట్రోలజీ వాపోయింది. తనిఖీలు పేరుతో వ్యవస్థ ముందుకు వెళ్లిన తతనంతరం జరగవలసిన ల్యాబ్ టెస్టులు అలసత్వం అవుతుందని రెండు తెలుగు రాష్ట్రాలకి ఒకే ల్యాబ్ ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వంకి 5 ల్యాబ్లు కావాలని అడిగితే మూడు ల్యాబ్లకి అనుమతులు ఇచ్చిందని కానీ అందులో పని చేసే సిబ్బంది కొరత విపరీతంగా ఉందని తెలిపారు. ఉండాల్సింది 150 మందిని కానీ అంత సిబ్బంది అక్కడ అందుబాటులో లేరని తెలిపారు. కల్తీ అయిన ఆహార పదార్థాలు భుజించడం వల్ల ప్రజల ఆరోగ్యాలు పాడైపోతున్నాయని వాపోయారు. దానికి మరో ఉదాహరణ తెలుపుతూ తెలంగాణలో ప్రముఖ హోటల్స్ లో ఆహార భద్రత అధికారులు తనిఖీలు అని పత్రికల్లో టీవీల్లో ప్రచురించిన తమకు సంబంధం లేదు అన్న ధోరణిలో వినియోగదారుడు ఉన్నాడని ఆయన అన్నారు. తనిఖీలు చేస్తున్నారు అంటే అక్కడ ఏదన్నా కల్తీ జరిగిందా అనే విధంగా వినియోగదారుల్లో చైతన్యం కల్పించాల్సిన బాధ్యత ఎన్సీఆర్సీ కి ఉందని ఆయన వాక్యానించారు. రెండు తెలుగు రాష్ట్రాల చైర్మన్లు మాట్లాడుతూ ఫౌండర్ ఎంవిఎల్ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు పల్లెల్లో కూడా మరింత చైతన్య పరుస్తున్నామని సేవతో కూడిన చైతన్యం చేయడం వల్ల మరింత వినియోగదారులకు దగ్గరయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఫౌండర్ కం చైర్మన్ నాగేశ్వర రావు మాట్లాడుతూ 13 రాష్ట్రాల్లో ఇప్పటికే సేవలు అందిస్తున్నా మని గ్రామాల వరకు కూడా తమ సేవలో విస్తరింపజేసి కార్యచరణలో ఉన్నామని ఆయన అన్నారు. వినియోగదారుడు ఏ విధంగా మోసపోకూడదని ప్రతి మెంబర్ తమ విధులు కర్తవ్యం గా నిర్వహించాలని ఆయన అన్నారు. కార్యక్రమా అనంతరం ఎమ్మెల్సీ నాయక్ చేతుల మీదుగా వివిధ రాష్ట్రాలలో వినియోగదారుల్ని చైతన్య పరుస్తున్న ఎన్సీఆర్సి మెంబర్స్ కి ప్రోత్సాహక బహుమతులతో సత్కరించారు.

# కార్మికులకు నష్టం చేసే లేబర్ కోడ్స్ రద్దు చేయాలి సీఐటీయూ



**విశాఖపట్నం మార్చి 16 :** కార్మికులకు నష్టం చేసేటటువంటి నాలుగు లేబర్ కోర్సును తక్షణమే రద్దు చేయాలని ఈరోజు జరిగిన సిఐటియు విశాఖ జిల్లా కౌన్సిల్ సమావేశం డిమాండ్ చేసింది. ఎంవిపి కాలనీ సెక్టర్ 5 లో గల ఐక్యత భవన్ లో ఈరోజు సిఐటియు విశాఖ జిల్లా కౌన్సిల్ సమావేశం జిల్లా అధ్యక్షులు కేఎం శ్రీనివాస అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసేందుకు తీవ్రంగా ప్రయత్నం చేస్తుందన్నారు ఇప్పటికే దేశంలో గల విమానాశ్రయాలనునౌకాశ్రయాలను చమురు సంస్థలను వివిధ ప్రభుత్వ పరిశ్రమలను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా కట్టబెట్టేం దుకు నిర్ణయించిందన్నారు. అందులో భాగంగానే స్టీల్ ప్లాంట్ను ప్రైవేటుపరం చేయాలని శతవిధాలా ప్రయత్నిస్తుందన్నారు. స్టీల్ ప్లాంట్ రక్షణ కొరకు 11,445 కోట్ల రూపాయలు ఆర్థిక ప్యాకేజీ ఇచ్చామని పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నారు కానీ ఈ ప్యాకేజీ డబ్బులను స్టీల్ ప్లాంట్ అభివృద్ధి కోసం ఉత్పత్తి కోసం కార్మికుల జీతాల కోసం కాకుండా పాత బ్యాంక్ అప్పులను తీర్చడం కోసం ఉపయోగించడం దుర్మార్గం. మరి మోడీ ప్రభుత్వం కార్మికుల కొన్నటువంటి హక్కులను కాలరాసేందుకు తీవ్రంగా ప్రయత్ని స్తుందన్నారు అందులో భాగంగానే 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ గా మార్పు చేసిందన్నారు ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈ లేబర్ కోడ్స్ ను అమలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సీరియస్ గా ప్రయత్నం చేస్తుందన్నారు. ఈ లేబర్ కోడ్స్ అమలయితే కార్మికులు తాము అనుభవిస్తున్నటువంటి ప్రస్తుత హక్కులన్నీ కోల్పోయే ప్రమాదం ఉందన్నారు అందుకనే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ మే నెలలో దేశవ్యాప్తంగా అఖిలభారత సమ్మెనిర్వహించాలని కేంద్ర కార్మిక సంఘాలన్నీ ఇప్పటికే నిర్ణయించాయన్నారు. ఈ జాతీయ సమ్మెను జయప్రదం చేయడం ద్వారా మోడీ విధానాలకు అడ్డుకోవడం సాధ్యపడు తుందన్నారు.లేబర్ కోడ్స్ వల్ల కార్మికులకు జరిగే నష్టాలను అన్ని స్థాయిలోని కార్మికుల్లోకి కింద వరకు తీసుకువెళ్లాలని దీనిమీద విస్తృతంగా కరపత్రాలు, బుక్లెట్స్ పంపిణీ, గ్రూప్ మీటింగ్స్ జరపాలని సిఐటియూ విశాఖ జిల్లా కౌన్సిల్ సమావేశం తీర్మానిం చింది అన్నారు. ఈ సమావేశంలో స్టీల్ ప్లాంట్ కు "వూతమివ్వనివ్వని ప్యాకేజీ" అనే బుక్ లేట్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పి. మణి, ఎస్. జ్యోతీశ్వ రావు,యూ.రాజులు ప్రసంగించారు.ఈ సమావేశంలో స్టీల్ ప్లాంట్ పర్మినెంట్ యూనియన్, కాంట్రాక్ట్ వర్కర్ యూనియన్, విశాఖపోర్ట్ యూనియన్,ఆశ, అంగనవాడి, మధ్యాహ్నం భోజనం పథకం, మున్సిపల్,ఆటో, భవన నిర్మాణ, ఇంటిపని వారుల సంఘాలకు చెందిన నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు.

# వేసవి ఉపశమన చర్యలు చేపట్టాలి

**కార్మికుల పని వేళలు మార్చాలి**



**మంచిర్యాల :-** సింగరేణి యాజమాన్యం ఎండాకాలం ఎండ తీవ్రతను దృష్టిలో పెట్టుకొని కార్మికుల సంక్షేమం కోసం తక్షణమే వేసవి ఉపశమన చర్యలు చేపట్టాలని, కార్మికులు ఎండ వేడిమికి వడ దెబ్బ బారిన పడి అనారోగ్య బారిన పడకుండా ఉండేందుకు కార్మికుల పని వేళలు మార్చాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) మందమర్రి బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో యూనియన్ కార్యాలయం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియాలోని వివిధ గనుల కార్మికుల నుండి వస్తున్న ఆదరాభిమానాలపై చర్చించడంతోపాటు కార్మిక సమస్యలపై చర్చించారు. అనంతరం వెంకటస్వామి, రాజేందర్ లు మాట్లాడుతూ, వేసవి ఉపశమన చర్యలలో భాగంగా అన్ని గనులు, విభాగాలలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్లను, వాటర్ రిఫ్రిజిరేటర్ లకు మరమ్మతులు నిర్వహించి, కార్మికులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. గుర్తింపు కార్మిక సంఘమైన ఏఐటీయూసీ వేసవి ఉపశమన చర్యల కింద కార్మికుల పని వేళలను మార్చాలని డిమాండ్ చేశారు. ఓసిపి లలో పనిచేసే కార్మికులతో పాటు సిహెచ్పీ లో పని చేసే కార్మికులకు, వర్క్ షాప్, సివిల్ అవుట్ డోర్లో పనిచేసే కార్మికులకు, గనులపై ఎండలో పనిచేసే ప్రతి ఒక్క కార్మికునికి మజ్జిగ ప్యాకెట్లు ఇవ్వాలన్నారు. ఎండవేడికి కార్యాలయాలలో కంప్యూటర్లు మొరాయించే పరిస్థితి ఉన్నందున, యాజమాన్యం కార్యాలయాల్లో ఏసీ ల ఏర్పాటుపై దృష్టి సారించాలని సూచించారు. గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ ఏరియాలో గత మూడు నెలలుగా పాల్గొన్న స్ట్రక్చరల్ సమావేశాలలో ఏ మేరకు సమస్యలు పరిష్కరించారో కార్మికులకు తెలపాలని డిమాండ్ చేశారు. సిఎండి స్థాయిలో జరిగిన స్ట్రక్చరల్ సమావేశంలో కోలిండియాలో అమలవుతూ, సింగరేణిలో సైతం అమలవుతున్న అలవెన్సులపై ఐటీ మాఫీ ఒప్పందాన్ని అమలు చేయించలేకపోయారని, ఏఐటియుసి నాయకులు ఎన్నికల హామీగా ఇచ్చిన 20 లక్షల ఇంటి రుణాన్ని అమలు చేయించలేకపోయారని ఆరోపించారు. వీటిపై కమిటీలు ఏర్పాటుకు చేయడానికి ఒప్పుకున్నారని చెబుతున్న నాయకులు ఎన్ని నెలల్లో పూర్తి చేస్తారో చెప్పలేకపోతున్నారని విమర్శించారు. కష్టపడి పని చేసే వారిని కాకుండా నిరంతరం ఉచిత మాస్టర్లు పడిపోయే వారిని గనులలోకి దించాలనే సిఎండి మాటలను అమలు చేయాలని, యాజమాన్యం ఈ విషయంలో ఎవరికీ మినాహాయింపు ఇవ్వకూడదన్నారు. అదేవిధంగా జూనియర్ అసిస్టెంట్ పరీక్ష తేదీని తెలియజేసి, వెంటనే పరీక్ష నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షుడు రామగిరి రామస్వామి, వడ్లకొండ ఐలయ్య, ఆర్గనైజర్లు ఆదర్శ్, శ్రీకాంత్, శ్రీధర్, లింగాల రమేష్, సీనియర్ నాయకులు అలవాల సంజీవ్ లు పాల్గొన్నారు.

# అక్రమంగా రవాణా చేస్తున్న పత్తి విత్తనాలు పట్టివేత



**మంచిర్యాల :-** జిల్లాకు చెందిన కొందరు వ్యక్తులు ప్రభుత్వ అనుమతి లేని హెచ్డి పత్తి విత్తనాలను అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకోవడం జరిగిందని మంచిర్యాల సిఐ ఎస్ ప్రమోద్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొందరు వ్యక్తులు ప్రభుత్వ అనుమతి లేని హెచ్డి పత్తి విత్తనాలు రవాణా చేస్తున్నారనే సమాచారం మేరకు మంచిర్యాల మండల వ్యవసాయ శాఖ అధికారి తాడూరి మహేందర్, పోలీస్ సిబ్బంది జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో అనుమానిత ఆటోను ఆపి, తనిఖీలు నిర్వహించగా, అందులో నాలుగు బ్యాగులలో 100 కిలోల ప్రభుత్వం నిషేధించిన జిటీ 3, హెచ్డి పత్తి విత్తనాలు కలవని తెలిపారు. ఈ పత్తి విత్తనాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లాకు చెందిన పెట్యాల జగదీశ్వర్ రావు అనే వ్యక్తి వద్ద కిలో 1700 చొప్పున 100 కిలోల గాను 1,70,000 రూపాయలకు కొనుగోలు చేసి, ఇక్కడి రైతులకు అధిక ధరలతో అమ్ముకోవచ్చుననే దురాశతో చిర్రకుంట గ్రామానికి చెందిన కడియాల ఉదయ్ కుమార్, అకెనపల్లి గ్రామానికి చెందిన సిద్ధం శేఖర్, చిర్రకుంటకు చెందిన మరిశెట్టి నరేం దర్,తిర్యాణికి చెందిన కాటనేని సాయి, బెల్లం పల్లికి చెందిన నాగెల్లి మోహన్ గాంధీ, చిర్ర కుంటకు చెందిన పొట్టాల మధుసూదన్ లను అదుపులోకి తీసుకోవడం జరిగింద న్నారు. ఈ ఐదుగురు జగదీశ్వర్ రావు వద్దకు వెళ్లి, పత్తి విత్తనాలు కొనుక్కొని, ఇక్కడ అధిక ధరలకు అమ్మవచ్చుననే ఉద్దేశ్యంతో తీసుకొని రాగా, వాటిని పట్టుకొని, పోలీస్ స్టేషన్ కు ఏఈఓ తాడూరి మహేందర్ తీసుకొని రాగా, కేసు నమోదుచేయడం జరిగిందని తెలిపారు.

# శివలీల కార్యక్రమాలు భేష్.....



**కనగల్ 16 మార్చి,( న్యూస్ : 9 )** నల్లగొండ జిల్లాలోని కనగల్లు మండలంలోని కనగల్లు గ్రామానికి చెందిన రిజిస్టర్డ్ మెడికల్ ప్రాక్టీషియనర్ (ఆర్ఎంపీ),న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కంబాల శివలీల కార్యక్రమాలు భేష్ అని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్,హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ అభివర్ణించారు.ఆమె నిర్వర్తిస్తున్న అనేక సేవా కార్యక్రమాలు ప్రముఖుల మన్ననలను పొందుతున్నాయని అన్నారు. న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ ద్వారా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో సేవలు విస్తరించేందుకు ప్రత్యేక కార్యాచరణకు రూపకల్పన చేయనున్నట్టు తెలిపారు. సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఈసీ మెంబర్ గా వ్యహరిస్తున్న కంబాల శివలీల...కోవిడ్ లాంటి విపత్కర పరిస్థితుల్లో అనేక కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.రక్తదానం శిబిరాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.నల్లగొండ జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకుంటున్న పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు,పెన్నులు పంపిణీ చేశారు.ఎముకలు కొరికే చలి కాలంలో దుప్పట్లు పంపిణీ,బాటసారుల దాహార్తిని తీర్చేందుకు మండుటెండల్లో మజ్జిగ పంపిణీ వంటి కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నారు.ఆమె సేవా కార్యక్రమాలను గుర్తించిన పలు సంస్థలు ఆమెను గద్దర్ అవార్డు,సుభాష్ చంద్రబోస్, అనంత వైద్య రత్న, విశ్వశాంతి పురస్కారం (స్వర్ణ పతకం),అబ్దుల్ కలాం, సర్దార్ వల్లభభాయ్ పటేల్, పుడమి రత్న,డాక్టర్ బీఆర్ అంబేద్కర్, సామాజిక సేవా రత్న,మదర్ థెరిస్సా అవార్డు గ్రహీత, ఉత్తమ మహిళ,ఆదర్శ మహిళా,స్త్రీ శక్తి,సరోజినీ నాయుడు,సావిత్రి బాయ్ పూలే వంటి 100కు పైగా పురస్కారాలతో సత్కరించాయని అన్నారు. కంబాల శివలీలను మహిళామణులు ఆదర్శంగా తీసుకోవాలని ఈ సందర్భంగా హమీద్ షేక్ ఆకాంక్షించారు.

# విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలి

- పబ్లిక్ పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాలి
- న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ సేవలు అభినందనీయం
- లిటిల్ ఫ్లవర్ స్కూల్ లో పరీక్షా ప్యాడ్లు,పెన్నులు పంపిణీ : హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్



**మిర్యాలగూడ 16 మార్చి,( న్యూస్ : 9 )** విద్యార్థులు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని,ఎట్టి పరిస్థితుల్లో తమ ఆత్మ స్థైర్యాన్ని కోల్పోవద్దని ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ కోరారు. ఆదివారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ లో న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంబాల శివలీల,ఫౌం డేషన్ సభ్యులు ఏర్పుల మహేశ్వర రావు,గజల స్వరూపా రాణి, ఆర్ఎంపీ దాసోజు కృష్ణమా చారి,బాల మాధవి ఆర్థిక సాయంతో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ జయరాజ్ తో కలిసి నిర్వహించారు.అనంతరం హమీద్ షేక్ మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలకు అసన్నమవుతున్న నేపథ్యంలో విద్యార్థులంతా ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు హాజరయ్యేందుకు సన్నద్ధం కావాలని కోరారు. విద్యార్థులంతా మానసిక ఒత్తిడి నుంచి దూరంగా ఉండాలని,ప్రణాళికాబద్ధంగా పాఠ్యాంశాలను చదువుకోవాలని సూచించారు. నిరంతర ప్రక్రియగా తరగతిలో నేర్చుకున్న అంశాలపై పునశ్చరణ చేపట్టాలని కోరారు.సంబంధిత విషయానికి సంబంధించిన ఉపాధ్యాయుల మార్గదర్శనం తీసుకొని పబ్లిక్ పరీక్షల్లో అద్భుత ఫలితాలను సాధించాలని ఆకాంక్షించారు. శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుందని మహాత్మాగాంధీ చెప్పిన సూక్తిని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని హమీద్ షేక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ సభ్యురాలు సీహెచ్ లక్ష్మీబాయి, టిల్ ఫ్లవర్ హై స్కూల్ పాఠశాల అధ్యాపక బృందం,సిబ్బంది తో పాటుగా తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యం లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

**అనకాపల్లి, దేవరపల్లి :** అనకాపల్లి జిల్లా,దేవరాపల్లి మండలం, వేచలం గ్రామం లో తేది: 16/03/2025 అనగా ఆదివారం ఉచిత మెగా కంటి వైద్య శిబిరం అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే నిర్వహించడమైనది.
ఈ కంటి వైద్య శిబిరాన్ని ట్రస్ట్ సభ్యులు మరియు రెడ్డి శేషు మాస్టార్ మరియు యూత్ కలిసి ప్రారంభించారు. అలాగే ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ గొంప వెంకట రావు, రెడ్డి శేషు మాస్టార్, వేచలపు నాని,రెడ్డి దస్వంత్,చప్పా శివ శంకర్,రెడ్డిభానుప్రకాష్ పాల్గొన్నారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరం లో 70 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు&ఐ డ్రాప్స్ అందించడమైనది.అలాగే 38మంది రోగులను కంటి ఆపరేషన్స్కు ఎంపిక చేసి శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి బస్లో ఆపరేషన్ నిమిత్తం తీసుకువెళ్లడం జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో కంటి వైద్య శిబిరాలు నిర్వహించి,పేదలకు వైద్య సేవలు అందిస్తున్న అమ్మ చారిటబుల్ ట్రస్ట్ బృందాన్ని స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.ఈ వైద్య శిబిరం లో శంకర్ ఫౌండేషన్ వైద్య నిపుణలు డా. దివ్య గారు,కాంప్ మేనేజర్ అరుణ్కుమార్,ట్రస్ట్ సభ్యులు, వైద్య సిబ్బంది మరియు యూత్ మొ..వారు పాల్గొన్నారు.

# పెందుర్తి పోలీస్ స్టేషన్‌లో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్

**విశాఖపట్నం :** పెందుర్తి పోలీస్ స్టేషన్లో ఈరోజు ఇన్స్పెక్టర్ కె.వి. సతీష్ కుమార్ గారి ఆదేశాల మేరకు ఎస్సై తాత గారు ఆధ్వర్యంలో రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా, రౌడీ షీటర్లకు సభ్యసమాజంలో మంచితనంతో జీవించాల్సిన అవసరం, తిరిగి నేరాల పాలకావద్దని తగు సూచనలు ఇచ్చారు.

# దువ్వాడ పరిధిలో నిర్మించిన టిడ్ కో గృహాలను లబ్దిదారులకు తక్షణమే కేటాయించాలని సిపిఐ డిమాండ్

**విశాఖపట్నం** దువ్వాడ పరిధిలో నిర్మించిన టిడ్ కో గృహాలను లబ్దిదారులకు తక్షణమే కేటాయించాలని సిపిఐ డిమాండ్ చేసింది. ఆదివారం దువ్వాడ పరిధి టిడ్ కో ఫేజ్ టూ వద్ద టిడ్ కో గృహ లబ్ధి దారుల సమావేశం జరిగింది. ఈ సమావేశం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం టిడ్ కో గృహాలను నిర్మించి సంవత్సరాలు గడుస్తున్నా అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లను కేటాయించలేదని ఆరోపించారు .లబ్దిదారుల టిడ్ కో గృహాల కోసం సొమ్ము చెల్లించి నప్పటికీ ఇళ్ల ను కేటాయించలేదని అన్నారు .

# ఫుల్ గా తాగేసి.. ఆర్టీసీ బస్సు స్టెప్నీ టైరు మీద పడుకొని జర్నీ



**అనంతపురం :**విన్నంతనే ఓర్నీ అనిపించే ఈ ఉదంతం ఉమ్మడి అనంతపురం జిల్లాలో చోటు చేసుకుంది. ఫుల్ గా తాగేసిన ఒకడు బస్సు వెనుకున్న స్టెప్నీ టైరు మీద పడుకొని ఇరవై కిలోమీటర్లు ప్రయాణించిన వైనం వెలుగు చూసింది. అంత దూరం ప్రయాణించిన తర్వాత కూడా ఏమీ కాకపోవటం చూస్తే.. లక్కీ ఫెలో అనుకోకుండా ఉండలేం.శనివారం మధ్యాహ్నం పన్నెండున్నర గంల సమయంలో కొత్త చెరువు నుంచి హిందూపురానికి ఆర్టీసీ బస్సు బయలుదేరింది. పెనుకొండ సమీపంలోని రాంపురం వద్ద బస్సు వెళుతున్న వేళలో.. టూవీలర్ మీద వెళుతున్న వారు.. బస్సును అర్జెంట్ గా ఆపాలంటూ సైగలు చేయటంతో బస్సు డ్రైవర్ బస్సు ఆపాడు. బస్సు కింద భాగంలో కాళ్లు వేలాడుతున్నట్లుగా చెప్పటంతో డ్రైవర్ షాక్ తిన్నాడు.వెంటనే.. వెనక్కి వెళ్లి బస్సు వెనకు భాగంలో కింద ఉంచే స్టెప్నీ టైరులో ఎవరో ఉన్నట్లుగా గుర్తించారు. చివరకు మద్యంమత్తులో ఉన్న వ్యక్తి స్టెప్నీ టైరునుంచి కిందకు దిగట ంతో అవాక్కు అయ్యారు. అతడి వివరాలు అడిగితే చెప్పకపోవటంతో.. అతడ్ని మందలించి పంపేశారు. 20 కిలోమీటర్లు ప్రయాణించినా... ఎలాంటి ప్రమాదం కాకపోవటంతో తమకు పెద్ద గండం తప్పిందంటూ బస్సు డ్రైవర్.. కండెక్టర్ విజయలక్ష్మితో పాటు ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్న పరిస్థితి. ఈ ఉదంతం ఆర్టీసీ వర్గాల్లో సంచలనంగా మారింది.

# అవును.. ఈ బస్సుకు డ్రైవర్ లేడు ఎక్కడంటే?

**యూరోప్ :**ఒక బస్సు యూరోప్ లో సందడి చేస్తోంది. యూరోపియన్లు ఆ బస్సు గురించి ఆసక్తిగా మాట్లాడుకుంటున్నారు. బస్సు గురించి యూరోపియన్లు అంతలా మాట్లాడుకోవటమా? అన్న సందేహం అక్కర్లేదు. దీనికి కారణం..సదరు బస్సుకు డ్రైవర్ లేకపోవటమే. ఈ డ్రైవర్ లెస్ బస్సులో జర్నీ చేసేందుకు ఆసక్తి చూపే వారి సంఖ్య ఎక్కువ అవుతోంది. డ్రైవర్ లేకున్నా.. బస్సులో ఎక్కి జర్నీ చేసేందుకు ధైర్యం చేస్తున్న వారికి నజరానాగా.. ఉచితంగా బస్సులో ప్రయాణించే అవకాశాన్ని కల్పిస్తోంది స్పెయిన్ ప్రభుత్వం.స్పెయిన్ రాజధాని బార్సిలోనా నగర వీధుల్లో సందడి చేస్తున్న ఈ బస్సు అతి తక్కువ దూరంలోనే నడుపుతున్నారు. అందులో బస్సు ఎక్కే ప్రయాణికులకు వారం పాటు ఎలాంటి ఛార్జ్ వసూలు చేయట్లేదు. డ్రైవర్ లెస్ విద్యుత్ వాహనం బార్సిలోనా సిటీకి ప్రత్యేక ఆకర్షణగా మారింది. మొదట్లో ఆసక్తిగా చూ శారే కానీ ప్రయాణించేందుకు ఇష్టపడని పలువురు.. ఇప్పుడు మాత్రం అందుకు భిన్నంగా ఈ బస్సులో జర్నీ చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు.గంటకు 40కిలోమీటర్ల వేగంగా ప్రయాణించే ఈ బస్సును ఒకసారి ఛార్జ్ చేస్తే 120కిలోమీటర్ల వరకు ప్రయాణించే వీలుంది. ఈ బస్సు చుట్టూ 10 అత్యాధునిక కెమెరాలు.. సెన్సార్ లతో పని చేసేలా ఏర్పాటు చేశారు. ఈ బస్సును కేవలం 2.2 కిలోమీటర్ల రౌండ్ పరిధిలోనే నడుపుతున్నారు. ఈ దూరానికి నాలుగు స్టాపులు ఏర్పాటు చేశారు. డ్రైవర్ లెస్ వాహనాల తయారీలో పేరున్న వీరైడ్ సంస్థతో ఫ్రెంచ్ దిగ్గజ కార్ల సంస్థ రెనాల్ట్ తో చేతులు కలిపి ఈ అత్యాధునిక బస్సును తయారు చేశారు. అయితే.. ఈ తరహా బస్సు ఇప్పటివరకు లేదా అంటే.. జపాన్.. అమెరికా దేశాల్లో ఉన్నప్పటికి యూరోప్ కు మాత్రం ఇదే తొలి బస్సు.సాధారణ ఇంజిన్ తో నడిచే బస్సుల్లో ప్రయాణించి బోర్ కొట్టిందని.. అందుకే ఈ డ్రైవర్ లెస్ బస్సును ఎక్కినట్లుగా యూత్ చెబుతున్నారు. ఈ బస్సు పని తీరు బాగుందన్న ఫీడ్ బ్యాక్ వస్తోంది. సిగ్నళ్ల వద్ద పక్కాగా ఆగటంతో పాటు.. ఎవరైనా పాదచారులు రోడ్డుదాటే వేళలో ట్రాఫిక్ నిబంధనల్ని తూచా తప్పకుండా పాటిస్తున్నట్లుగా చెబుతున్నారు. ఇప్పటివరకు ఎలాంటి రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకోలేదని చెబుతున్నారు. ఈ బస్సులో ఎక్కినోళ్లు మాత్రమే కాదు.. ఎక్కని వారు మాత్రం చేస్తున్న ఒక పనేమంటే.. బస్సుతో సెల్ఫీ దిగటం. ఈ డిజిటల్ ప్రపంచంలో ఏమున్నా.. లేకున్నా ఫోటోలు ముఖ్యం కదా.




# టీడీపీ కార్యకర్తలను నరికేసిన మాజీ మంత్రి పెద్దిరెడ్డి అనుచరుడు

**చిత్తూరు :**ఉమ్మడి చిత్తూరులో చోటు చేసుకున్న దారుణహత్య షాకింగ్ గా మారింది. తెలుగుదేశం కార్యకర్తను వెంటాడి కత్తితో మెడ నరికేసిన వైనం సంచలనమైంది. పెద్ద వయస్కుడైన రామక్రిష్ణనాయుడ్నికత్తితో నరికేసి.. ఆయన కొడుకును హతమార్చే ప్రయత్నం చేయగా తప్పించుకున్నాడు. హత్య చేసిన వ్యక్తి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి అనుచరుడిగా చెబుతున్నారు. టీడీపీలో యాక్టివ్ గా ఉండే రామక్రిష్ణనాయుడ్ని దారుణంగా హత్య చేసిన వైనంపై నిరసన వ్యక్తమవుతోంది. అధికారంలో కూటమి ప్రభుత్వం ఉన్నా.. పుంగనూరు నియోజకవర్గంలో మాత్రం పెద్దిరెడ్డి హవానే నడుస్తుందన్న ప్రధాన ఆరోపణ ఇప్పుడు అధికార పార్టీకి సవాలుగా మారింది.తనకు వైసీపీ కార్యకర్తల నుంచి ప్రాణహాని ఉందని రెండు వారాల క్రితం రామక్రిష్ణ పోలీసులకు వీడియో ద్వారా విన్నవించుకున్నా.. పట్టించుకోలేదని.. ఉన్నతాధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించటమే తాజా హత్యకు కారణంగా ఆరోపిస్తున్నారు. ఈ ఉదంతం అనంతరం సీఐ.. హెడ్ కానిస్టేబుల్ ను సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నా.. పోయిన ప్రాణం తిరిగి రాని పరిస్థితి.పుంగనూరు మండలం చంద్రమాకులపల్లి పంచాయితీ క్రిష్ణాపురానికి చెందిన 55 ఏళ్ల రామక్రిష్ణ నాయుడు టీడీపీలో చురుకైనా కార్యకర్త. వైసీపీ ఐదేళ్ల పాలనను ఆయన ఎండగట్టేవారు. 20 ఏళ్ల క్రితం టీడీపీ హయాంలోఇంటి పట్టాలు ఇవ్వగా..ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేసుకుంటూ ఉంటే వైసీపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ తరఫు పోలింగ ఏజెంట్ గా వ్యవహరించారు. ఫలితాలు వెలువడిన రోజున కేక్ కట్ చేసి.. టపాసులు కాల్చి తన ఆనందాన్ని ప్రదర్శించాడు.దీన్ని జీర్ణించుకోలేని వైసీపీ కార్యకర్తలు వెంకటరమణ.. గణపతి.. మహేశ్.. త్రిలోక్ లు ఎన్నికల ఫలితాలు వెల్లడైన రోజునే రామక్రిష్ణపై దాడికి దిగారు. వీరి దాడిని అడ్డుకునే ప్రయత్నం చేసిన రామక్రిష్ణ భార్య దేవమ్మను బైక్ తో ఢీ కొట్టారు. దీంతో ఆమె రెండు కాళ్లు దెబ్బ తిన్నాయి. తమపై జరిగిన దాడికి సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేస్తే.. ఇరువురిపైనా కేసులు పెట్టటం గమనార్హం.ఊళ్లో వైసీపీ అధిక్యతే ఉండాలని వార్నింగ్ ఇస్తూ ఇప్పటికి నాలుగుసార్లు రామక్రిష్ణపై హత్యాయత్నానికి పాల్పడితే.. తప్పించుకున్నాడు. ఐదోసారి మాత్రం ప్రాణాలు పోగొట్టుకున్నాడు. రెండు వారాల క్రితం తన పొలంలో ట్రాక్టర్ తో మట్టి తరలిస్తుండగా వైసీపీ కార్యకర్తలు డ్రైవర్ తో గొడవకు దిగి కొట్టారు. అడ్డు వచ్చిన రామక్రిష్ణను చితకబాదారు. అక్కడితో ఆగకుండా అతని కొడుకు.. కోడలిపైనా దాడి చేశారు. దీనిపై సీఐ శ్రీనివాసులకు కంప్లైంట్ చేసినా స్పందించలేదు. దీంతో తమపై దాడి చేసినా చర్యలు తీసుకోరా? అంటూ గట్టిగా ప్రశ్నించగా ఐదు నిమిషాలు సెల్ లో కూర్చోబెట్టి వదిలేశారు.శుక్రవారం రాత్రి నరసింహస్వామి రథం ఊరేగింపులోనూ వైసీపీ కార్యకర్తలు దౌర్జన్యానికి దిగారు. శనివారం ఉదయం రామక్రిష్ణ కొడుకు సురేశ్ ఒక షాప్ ముందు కూర్చొని ఉంటే.. వేటకొడవళ్లతో వచ్చి చంపే ప్రయత్నం చేయగా.. గాయాలతో తప్పించుకున్నాడు. అదే సమయంలో ట్రాక్టర్ మీద వస్తున్న రామక్రిష్ణపై దాడికి తెగబడిన వెంకటరమణ కత్తితో మెడపై నరికాడు. దీంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించి.. మెరుగైన వైద్యం కోసం తిరుపతికి తీసుకెళుతుండగా మార్గమధ్యంలోనే మరణించాడు.కొద్దికాలంగా తమపై వైసీపీ కార్యకర్తలు దాడులకు పాల్పడుతున్నా.. పోలీసులు స్పందించలేదని రామక్రిష్ణ కుటుంబీకులు వాపోతున్నారు. సీఐ పక్షపాత వైఖరితో వైసీపీ కార్యకర్తలకే వత్తాసు పలుకుతున్నారని.. ఇప్పటికి మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హవానే నడుస్తుందని చెబుతున్నారు.



# దుస్తులే దొరికాయి.. సుదీక్ష జాడలేదు.. బీచ్ లో అసలేమైంది?



**డొమినికన్ రిపబ్లిక్ :**డొమినికన్ రిపబ్లిక్‌లో అదృశ్యమైన భారత సంతతి విద్యార్థిని సుదీక్ష కోణంకి కేసు రోజుకో మలుపు తిరుగుతోంది. మార్చి 6వ తేదీ నుంచి కనిపించకుండా పోయిన సుదీక్ష ఆచూకీ ఇప్పటికీ మిస్టరీగానే ఉండగా తాజాగా బీచ్ వద్ద ఆమె దుస్తులు లభ్యం కావడం కలకలం రేపుతోంది. పోలీసులు ఆమె కోసం విస్తృతంగా గాలిస్తుండగా, బీచ్‌లోని లాంజ్ కుర్చీలో సుదీక్ష దుస్తులు ఉన్నట్లు కొన్ని దృశ్యాలు తాజాగా వెలుగులోకి వచ్చాయి.స్థానిక మీడియా కథనాల ప్రకారం.. సుదీక్ష దుస్తులు కొంతమేర మట్టిలో కూరుకుపోయి ఉన్నాయి. ఆమె నీటిలోకి వెళ్లే ముందు వాటిని అక్కడ వదిలి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. చివరిసారిగా సుదీక్ష ధరించిన దుస్తులు ఇవేనని భావిస్తున్నారు. వర్జీనియాకు చెందిన 20 ఏళ్ల సుదీక్ష కోణంకి, మరో ఐదుగురు స్నేహితురాళ్లతో కలిసి డొమినికన్ రిపబ్లిక్‌లోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన ప్యూంటా కానాకు విహారయాత్రకు వెళ్లింది. మార్చి 6న స్థానిక రియూ రిపబ్లికా రిసార్ట్ బీచ్ వద్ద ఆమె చివరిసారిగా కనిపించింది. ఆ తర్వాత తన గదికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన స్నేహితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటి నుంచి పోలీసులు ఆమె కోసం తీవ్రంగా గాలిస్తున్నారు.పోలీసులు సీసీటీవీ దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించారు. మార్చి 6వ తేదీ తెల్లవారుజామున 3 గంటల వరకు సుదీక్ష తన స్నేహితులతో కలిసి రిసార్ట్‌లో జరిగిన పార్టీలో పాల్గొన్నట్లు గుర్తించారు. ఆ తర్వాత ఆమె ఐయోవాకు చెందిన 24 ఏళ్ల టూరిస్ట్ జాషువా స్టీవెన్ రిబెతో కలిసి బీచ్‌కు వెళ్లినట్లు పోలీసులు కనుగొన్నారు. దీంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా అతను పొంతన లేని సమాధానాలు చెబుతున్నట్లు సమాచారం.ఈ కేసులో కొత్త కోణాన్ని వెలుగులోకి తెస్తూ, సుదీక్ష తల్లిదండ్రులు తమ కుమార్తెను ఎవరైనా కిడ్నాప్ చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఈ దిశగా కూడా దర్యాప్తు చేపట్టాలని వారు పోలీసులను అభ్యర్థించారు. ఈ నేపథ్యంలోనే బీచ్ వద్ద సుదీక్ష దుస్తులు కనిపించడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఆమె ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయిందా? లేక కిడ్నాప్ నకు గురైందా? అనే ప్రశ్నలు ఇప్పుడు అందరినీ వెంటాడుతున్నాయి.సుదీక్ష దుస్తులు లభ్యం కావడంతో పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఆ దుస్తులను ఫోరెన్సిక్ పరీక్షల కోసం పంపే అవకాశం ఉంది. జాషువా స్టీవెన్ రిబెను మరింత లోతుగా విచారించే అవకాశం కూడా ఉంది.

# ఇటు పాక్ లో.. అటు యెమెన్ లో భీకర దాడులు మరణాలు

**పాకిస్తాన్ :**పాకిస్తాన్ లో వేర్పాటు వాదం.. యెమెన్ లో ఉగ్రవాదం.. ఈ రెండింటి ఫలితంగా ఒకేరోజు భీకర దాడులు జరిగాయి.. పాకిస్తాన్ సైని కులపై బలూచీస్తాన్ లో బలూచీలు మెరుపు దాడి చేసి 90 మందిని హతమార్చగా.. మధ్య ఆసియాలో హూతీలపై అమెరికా భీకర దాడు ల్లో 31 మంది ఉగ్రవాదులు మృతి చెందారు.. రెండూ సమీప దేశాల్లోనే ఒకేరోజు ఈ దాడుల్లో దాదాపు 121 మంది మరణి ంచడంతో నెత్తురోడింది. యెమెన్‌లో హూతీ తిరుగుబాటుదారులపై అమెరికా సైనిక చర్యను ప్రారంభించింది, ఇది ప్రాంతీయ ఉద్రిక్తతలను మరింత పెంచింది. యెమెన్ రాజధాని సనా, సదా, అల్ బైదా మరియు రాడా ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దా డులు జరిగాయి. హూతీ ఆరోగ్య మంత్రిత్వ శాఖ ప్రకారం ఈ దాడులలో 31 మంది మరణించగా, 101 మంది గాయపడ్డారు, మృ తులలో మహిళలు మరియు పిల్లలు ఎక్కువగా ఉన్నారు. అమెరికా సెంట్రల్ కమాండ్, తమ నౌకలు, విమానాలపై హూతీ దాడులను సహించబోమని స్పష్టం చేసింది. హూతీ పొలిటికల్ బ్యూరో ఈ దాడులను యుద్ధ నేరాలుగా ఖండించింది. ప్రతిస్పందించడానికి తమ దళాలు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరి ంచింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హూతీ తిరుగుబాటుదారులపై తీవ్రంగా స్పందించారు. “హూతీలు, మీ సమయం ఆసన్నమైంది. మీ దాడులను వెంటనే ఆపండి. ఊహించని పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉం టుంది” అని ఆయన ట్రూత్ సోషల్‌లో రా శారు. ప్రపంచ జలమార్గాల్లో అమెరికా వాణి జ్య , యుద్ధ నౌకల స్వేచ్ఛా ప్రయాణానికి ఏ ఉగ్రశక్తీ అడ్డుకోలేదని ఆయన స్పష్టం చేశారు. హూతీలకు మద్దతు నిలిపివేయాలని ఇరాన్‌ను హెచ్చరించారు మరియు వారి చర్యలకు ఇరాన్ పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

మరోవైపు, పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్ మరోసారి రక్తంతో తడిసిపోయింది. ఆదివారం నాడు నోష్కి ప్రాంతంలో సైనికులు ప్రయా ణిస్తున్న మిలిటరీ కాన్వాయ్ లక్ష్యంగా చేసుకొని దుండగులు బాంబు దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనలో ఐదుగురు సైనికులు ప్రాణాలు కోల్పోగా, మరో 12 మంది తీవ్రంగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. అయితే, బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్ఏ) మాత్రం ఈ దాడిలో 90 మంది సైనికులను హతమార్చినట్లు ప్రకటించడంతో కలకలం రేగింది.నోష్కి స్టేషన్ హౌస్ ఆఫీసర్ వెల్లడించిన వివరాల ప్రకారం, ప్రాథమిక దర్యాప్తులో ఇది ఆత్మాహుతి దాడిగా తేలింది. సైనికుల కాన్వాయ్ వెళుతుండగా ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించడంతో ఆ ప్రాంతం ఒక్కసారిగా దద్దరిల్లింది. క్షతగాత్రులను వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మరోవైపు, ఈ దాడికి బాధ్యత వహిస్తూ బలోచ్ లిబరేషన్ ఆర్మీ ఓ ప్రముఖ మీడియా సంస్థకు మెయిల్ పంపింది. తమ ఫిదాయీ యూనిట్ ‘మజీద్ బ్రిగేడ్’ ఈ దాడిని నిర్వహించిందని బీఎల్ఏ ప్రకటి ంచింది. ఎనిమిది బస్సులు కలిగిన పాక్ మిలిటరీ కాన్వాయ్‌ను లక్ష్యంగా చేసుకున్నామని, పేలుడు ధాటికి ఒక వాహనం పూర్తిగా ధ్వంసమైందని వారు పేర్కొన్నారు. అంతేకాకుండా, పేలుడు జరిగిన వెంటనే బీఎల్ఏకు చెందిన ఫతే స్క్వాడ్ మరో బస్సును చుట్టుముట్టి అందులో ఉన్న సైనికులను కూడా హతమార్చిందని ఆ మెయిల్‌లో తెలిపారు. ఈ ఘటనలో తమ విరోధుల మరణాల సంఖ్య 90కి చేరుకుందని బీఎల్ఏ ధీమా వ్యక్తం చేసింది.అయితే, పాకిస్థాన్ సైన్యం మాత్రం ఈ దాడిలో ఐదుగురు సైనికులు మాత్రమే మృతి చెందినట్లు ధృవీకరించింది. లెఫ్టినెంట్ జనరల్ అహ్మద్ షరీఫ్ చౌదరి ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. బీఎల్ఏ ప్రకటనకు, సైన్యం వెల్లడించిన లెక్కలకు మధ్య భారీ వ్యత్యాసం ఉండటంతో అసలు ఎంతమంది సైనికులు మరణించారనే విషయంపై స్పష్టత కొరవడింది.ఈ ఘటన బలూచిస్థాన్‌లో నెలకొన్న అస్థిర పరిస్థితులకు అద్దం పడుతోంది. ఇటీవల ఇదే ప్రాంతంలో వేర్పాటువాద మిలిటెంట్లు ప్రయాణికుల రైలును హైజాక్ చేసిన ఘటన ఇంకా మర్చిపోకముందే మరోసారి ఇంతటి దారుణానికి ఒడిగట్టడం ఆందోళన కలిగిస్తోంది. దాదాపు 400 మంది ప్రయాణికులతో వెళ్తున్న రైలుపై దాడి చేసి వారిని బందీలుగా మారుచ్చుకుని పలువురిని హతమార్చడం అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. కేవలం కొద్ది రోజుల వ్యవధిలోనే వరుసగా జరుగుతున్న ఇలాంటి దాడులు పాకిస్థాన్ భద్రతా బలగాలకు పెద్ద సవాలుగా మారుతున్నాయి. బలూచిస్థాన్‌లో వేర్పాటువాదుల కార్యకలాపాలు పెరుగుతుండటంతో శాంతిభద్రతల పరిరక్షణ కష్టతరంగా మారుతోంది. ఈ ప్రాంతంలో శాంతిని నెలకొల్పడానికి పాకిస్తాన్ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి. మొత్తానికి ఆదివారం నాటి బాంబు దాడి బలూచిస్థాన్‌లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను మరోసారి ప్రపంచానికి చాటి చెప్పింది. ప్రాణాలు కోల్పోయిన సైనికుల కుటుంబాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని అందరూ ఆశిస్తున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని ప్రజలు కోరుతున్నారు.ఈ రెండు సంఘటనలు తెలియజేస్తున్నాయి.



# వివేకా హత్య కేసు.. గవర్నర్ రంగంలోకి దిగాల్సిందేనా ?

**కడప :**మాజీ మంత్రి వైఎస్ జగన్ సొంత చిన్నాన్న అయిన వైఎస్ వివేకానందరెడ్డి దారుణ హత్యకు గురి అయి మార్చి 15 నాటికి ఏకంగా ఆరేళ్ళు అయింది. వివేకానందరెడ్డి సరిగ్గా 2019 ఎన్నికల షెడ్యూల్ కి కొద్ది రోజుల ముందు మరణించారు. అప్పట్లో ఆయన హత్య రాష్ట్రవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. అయితే ఈ కేసు విషయంలో మొదట వైసీపీ నేతలు గుండె పోటు అన్నారు. తరువాత గొడ్డలి పోటు అని పోస్టు మార్టం లో తేలింది.నాడు అధికారంలో ఉన్న టీడీపీ మీదనే విమర్శలు చేశారు వైసీపీ అగ్ర నేతలు. మొత్తానికి 2019 ఎన్నికల ముందు సీబీఐ విచారణను డిమాండ్ చేసిన వైసీపీ నేతలు ఆ తరువాత మాత్రం ఏపీ పోలీసులతోనే విచారణ జరిపించారు. ఇక వివేకా కుమార్తె సునీత దీని మీద చేసిన న్యాయ పోరాటం తరువాత సీబీఐ విచారణకు ఆదేశించారు. జగన్ సీఎం గా ఉన్న మూడేళ్ళ కాలంలో ఈ కేసు ఒక కొలిక్కి రాలేదని నాటి వైసీపీ ప్రభుత్వం తెర వెనక నుంచి తనకు ఉన్న బలంతో అడ్డుకుంటోందని ఆరోపణలు చేసిన వైఎస్ వివేకా కుటుంబానికి కానీ నాటి వైసీపీ ప్రత్యర్ధి పార్టీలకు కానీ ఇపుడు ఈ కేసు ఇంకా అలాగే ఉండడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏకంగా పది నెలలకు దగ్గర అవుతోంది. మరి ఈ కీలక సమయంలో అయినా వివేకా హత్య కేసుని ఎందుకు ఒక కొలిక్కి తేలేకపోతున్నారు అన్నదే చర్చగా ఉంది. వివేకా కుమార్తె సునీత అయితే ఆరేళ్ళు అయింది తన తండ్రి చనిపోయి. అయినా దోషులకు శిక్ష పడడం లేదు అని వాపోయారు.అంతటితో ఆగని ఆమె ఏకంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ వద్దకు వెళ్ళి ఈ కేసు మీద జోక్యం చేసుకోవాలని కోరడం సంచలనం రేపుతోంది. ఈ కేసు పూర్వాపరాలు అన్నీ ఆమె గవర్నర్ కి స్వయంగా వివరించారు. ఈ కేసులో నిందితులలో ఒకరు మినహా అందరూ బెయిల్ మీద బయటే ఉన్నారన్నది ఆమె తెలిపారు. ఇంత సుదీర్ఘమైన కాలం గడచినా ఈ కేసులో ఇంతవరకూ ఎవరికీ శిక్ష అయితే పడలేదు.ఇక వివేకా హత్య కేసులో దర్యాప్తు వేగవంతంగా జరిగేలా గవర్నర్ జోక్యం చేసుకుని సంబంధిత శాఖలను ఆదేశించాలని ఆమె కోరారు. తన తండ్రిని అతి కిరాతకంగా ఎలా హత్య చేశారు అన్నది ఆమె పూర్తి వివరాలతో గవర్నర్ కి తెలిపారు. గత ఆరేళ్ళుగా ఈ కేసు విషయంలో చోటు చేసుకున్న పరిణామాలు అన్నీ కూడా ఆమె గవర్నర్ కి వివరించారు.ఇదిలా ఉంటే ఈ కేసు ఇంకా ఎందుకు నత్తనడకగా సాగుతోంది అన్నది చర్చకు వస్తోంది. రాజకీయంగా ఒత్తిడి పెట్టే స్థితిలో అయితే వైసీపీ లేదు. ఆ పార్టీ అన్ని విధాలుగా ఇబ్బందులు పడుతోంది. ఏపీలో కేంద్రంలో కూడా ఎన్డీయే ప్రభుత్వాలు ఉన్నాయి. వివేకా కుమార్తె సునీత టీడీపీ కూటమికి మద్దతుగానే ఉన్నారు. ఆమెకు అధికార పార్టీలో మంచి సంబంధాలే ఉన్నాయని చెబుతారు.

మరి ఇన్ని రకాలుగా సానుకూలత ఉన్నా వివేకా హత్య కేసు మిస్టరీ వీడకపోవడం అంటే ఆశ్చర్యంగానే ఉంది అని అంటున్నారు. ఈ కేసు విషయంలో ఏమి జరుగుతోంది అన్నది అయితే అందరికీ ఉత్కంఠంగానే ఉంది. మరి గవర్నర్ రంగ ప్రవేశం చేయాలా ఆయన జోక్యంతో ఈ కేసు ముందుకు కదులుతుందా అన్నది అంతా చర్చించుకుంటున్నారు ఇక వివేకా హత్య కేసు మీద గత ఎన్నికల్లో సునీత షర్మిల చేసిన ప్రచారం వల్ల వైసీపీకి కడప జిల్లాలో దారుణమైన ఓటమి లభించింది.వైసీపీ అయితే రాజకీయంగా ఈ కేసు వల్ల భారీగానే నష్టపోతోంది. నిందితులు ఎవరో తెలిస్తే వైసీపీకి లాభమా నష్టమా అన్నది పక్కన పెడితే ఒక మాజీ మంత్రికి కుటుంబానికి న్యాయం దక్కినట్లు అవుతుందని అంటున్నారు. కూటమి ప్రభుత్వం పట్టుదల పడితే ఈ కేసుని చేదించవచ్చు అని ఒక వైపు వినిపిస్తూంటే మరో వైపు ఇది రాజకీయ అస్త్రంగానే ఈ రోజుకీ ఉండడం విశేషంగా చెప్పుకుంటున్నారు. మరి వివేకా హత్య చేసిన వారు ఇంతకీ ఎవరు అన్నది మాత్రం అతి పెద్ద ప్రశ్నగానే ఉంది.



# మహారాణా ప్రతాప్ వారసుడు ఇక లేరు వీరి చరిత్ర చూస్తే..

**ఉదయపూర** :మేవార్ రాజకుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. రాజ్పుత్ రాజు మహారాణా ప్రతాప్ సింగ్ వారసుడు, హెచ్ఆర్.హెచ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ చైర్మన్ అరవింద్ సింగ్ మేవార్ (81) ఆదివారం కన్నుమూశారు. గత కొం తకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఉదయపూర్లోని సిటీ ప్యాలెస్లో తన నివాసంలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడి చారు. ఆయన మరణ వార్తతో మేవార్ ప్రాం తంలో శోకసంద్రం అలుముకుంది. అరవింద్ సింగ్ మేవార్ చాలా కాలంగా వృద్ధాప్య సంబ ంధిత అనారోగ్యాలతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఆయన ఆరోగ్యం క్షీణించడంతో ఆదివారం మధ్యాహ్నం తుదిశ్వాస విడిచారు. ఈ విషాద వార్తను మేవార్ రాజకుటుంబం అధి కారికంగా ధృవీకరించింది. సోమవారం ఉద యపూర్లో అరవింద్ సింగ్ మేవార్ అం త్యక్రియలు జరగనున్నాయి. ఈ అంత్య క్రియలకు రాజకుటుంబ సభ్యులు, ప్రము ఖులు, ఆయన అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉంది.-హెచ్ఆర్.హెచ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ చైర్మన్ గా..అరవింద్ సింగ్ మేవార్ హెచ్ఆర్.హెచ్ గ్రూప్ ఆఫ్ హోటల్స్ చైర్మన్ గా ఎన్నో సంవత్సరాలు పనిచేశారు. ఆయన నాయకత్వంలో ఈ హోటల్స్ గ్రూప్ దేశంలోనే కాకుండా అంతర్జాతీయంగా కూడా గుర్తింపు పొందింది. రాజస్థాన్ యొక్క సాంస్కృతిక వారసత్వాన్ని ప్రతిబింబించేలా ఆయన హోటళ్లను అభివృద్ధి చేశారు. పర్యాటక రంగంలో ఆయన చేసిన కృషి ఎంతో ప్రశంసనీయం. అరవింద్ సింగ్ మేవార్ మరణం మేవార్ ప్రాంతానికి తీరని లోటు. ఆయన కేవలం ఒక రాజు వారసుడు మాత్రమే కాదు, ఆయన ప్రజలందరికీ ఆత్మీయుడు. ఆయన మరణ వార్తతో ఉదయపూర్ పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ప్రజలు స్వచ్ఛందంగా తమ దుఃఖాన్ని వ్యక్తం చేస్తున్నారు.అరవింద్ సింగ్ మేవార్ జీవితం ఎందరికో ఆదర్శ్ర పాయమైనది. ఆయన తన వారసత్వాన్ని గౌరవిస్తూనే ఆధునిక ప్రపంచంలో తనదైన ముద్ర వేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూ రాలని కోరుకుందాం. ఆయన కుటుంబ సభ్య లకు, అభిమానులకు మా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాము.-మహారాణా ప్రతాప్ వారసత్వం:మహారాణా ప్రతాప్ సింగ్ (మే 9, 1540 - జనవరి 19, 1597) మేవార్ రాజ్యాన్ని పాలించిన గొప్ప రాజపుత్ర రాజు. ఆయన తన ధైర్యసాహసాలు, మొఘల్ చక్ర వర్తి అక్బర్ యొక్క విస్తరణవాదానికి వ్యతిరే కంగా చేసిన పోరాటం కారణంగా భారతీయ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారు. ఆయన హిందూ ధర్మం మరియు తన స్వత ంత్ర రాజ్యాన్ని కాపాడుకోవడానికి చేసిన అలు పెరగని ప్రయత్నాలు ఆయనను ఒక స్ఫూర్తి దాయకమైన వ్యక్తిగా నిలిపాయి. మహారాణా ప్రతాప్ 1540 మే 9న రాజస్థాన్లోని కుంభ ల్గఢ్లో జన్మించారు. ఆయన తండ్రి మహారాణా ఉదయ్ సింగ్ మేవార్ రాజ్యాన్ని పాలించిన సిసోడియా రాజవంశానికి చెందినవారు. ఆయన తల్లి రాణి జీవత్ కన్వర్. ప్రతాప్ చిన్న ప్పటి నుండి ధైర్యవంతుడుగా, బలవంతుడుగా పేరుగాంచాడు. ఆయన యుద్ధ విద్యలు, ఆయుధాల వినియోగంలో మంచి నైపుణ్యం సంపాదించాడు.1572లో మహారాణా ఉదయ్ సింగ్ మరణించిన తరువాత ప్రతాప్ మేవార్ సింహాసనాన్ని అధిష్టించారు. ఆ సమయంలో మొఘల్ చక్రవర్తి అక్బర్ భారతదేశంలోని అనేక రాజ్యాలను తన ఆధీనంలోకి తెచ్చుకుం టున్నాడు. అనేక రాజపుత్ర రాజులు అక్బర్ ఆధిపత్యాన్ని అంగీకరించారు. కానీ ప్రతాప్ మాత్రం తన రాజ్యాన్ని స్వతంత్రంగా ఉంచాలని నిశ్చయించుకున్నారు. మహారాణా ప్రతాప్ మొఘలుల ఆధిపత్యాన్ని ఎప్పటికీ అంగీకరించలేదు. అక్బర్ అనేకసార్లు రాయబారులను పంపి ప్రతాప్ ను ఒప్పించడానికి ప్రయత్నించాడు, కానీ ప్రతాప్ తన నిర్ణయానికి కట్టుబడి ఉన్నాడు. ఇది చివరికి మొఘలులకు , మేవార్కు మధ్య తీవ్రమైన సంఘర్షణకు దారితీసింది. మహారాణా ప్రతాప్ , మొఘల్ సైన్యానికి



మధ్య జరిగిన అత్యంత ముఖ్యమైన యుద్ధం హల్దీఘాటి యుద్ధం. ఇది 1576 జూన్ 18న రాజస్థాన్లోని హల్దీఘాటి వద్ద జరిగింది. ఈ యుద్ధంలో మహారాణా ప్రతాప్ స్వయంగా తన సైన్యానికి నాయకత్వం వహించారు. ఆయన యొక్క నమ్మకమైన గుర్రం చేతక్ ఈ యుద్ధంలో కీలక పాత్ర పోషించింది. ఈ యుద్ధంలో మొఘల్ సైన్యం చాలా పెద్దదిగా ఉన్నప్పటికీ, మహారాణా ప్రతాప్ , ఆయన సైనికులు అద్భుతమైన ధైర్యంతో పోరాడారు. అయితే, మొఘలుల సంఖ్యాబలం ఎక్కువగా ఉండటంతో ఈ యుద్ధంలో మేవార్ ఓడిపో యింది. అయినప్పటికీ మహారాణా ప్రతాప్ మొఘ లులకు లొంగిపోకుండా అక్కడి నుండి సురక్షితంగా తప్పించు కున్నారు. హల్దీఘాటి యుద్ధం తరువాత కూడా మహారాణా ప్రతాప్ మొఘలులతో తన పోరాటాన్ని కొనసా గించారు. ఆయన అడవులు , కొండ ప్రాంత ాలలో తలదాచుకుంటూ మొఘల్ సైన్యంపై మెరుపు దాడులు చేస్తూ వారిని ఇబ్బంది పెట్టారు. ఈ కష్ట సమయంలో ఆయనకు భిల్లులు , ఇతర గిరిజన తెగల ప్రజలు అండగా నిలిచారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, మహారాణా ప్రతాప్ తన సైన్యాన్ని తిరిగి నిర్మించుకున్నారు. ఆయన చిత్తూరు , ఇతర కోల్పోయిన ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించారు. తన జీవిత చరమాంకంలో ఆయన కొంతవరకు విజయం సాధించారు. తన రాజ్యంలో కొంత భాగాన్ని తిరిగి పొందగలిగారు. మహారాణా ప్రతాప్ 1597 జనవరి 19న 56 సంవత్సరాల వయస్సులో మరణించారు. వేటాడుతున్న సమయంలో జరిగిన ఒక ప్రమాదంలో ఆయన గాయప డ్డారు, దాని కారణంగా ఆయన మరణిం చారు.మహారాణా ప్రతాప్ తన ధైర్యం, పట్టుదల , దేశభక్తికి ప్రసిద్ధి చెందారు. ఆయన మొఘలుల ఆధిపత్యాన్ని ఎప్పటికీ అంగీకరి ంచకుండా తన రాజ్యాన్ని స్వతంత్రంగా ఉంచడానికి చేసిన పోరాటం తరతరాలకు స్ఫూర్తినిస్తుంది. ఆయన భారతీయ చరిత్రలో ఒక గొప్ప వీరుడిగా స్వాతంత్ర్య పోరాటానికి చిహ్నంగా నిలిచిపోయారు. రాజస్థాన్లో ఆయ నను ఒక దేవుడిగా భావిస్తారు. ఆయన గౌర వార్థం అనేక స్మారక చిహ్నాలు.. విగ్రహాలు నిర్మించబడ్డాయి.

# చదువు 'కొన'లేక చంపేశాడా? పిల్లలను చంపి తండ్రి ఆత్మహత్య కేసులో ఎన్నో సందేహాలు



**కాకినాడ** :కాకినాడలో ఇద్దరు పిల్లలను చంపి తండ్రి ఆత్మహత్య చేసుకున్న కేసు మిస్టరీగా మారింది. ఉన్నత విద్యావంతుడైన తండ్రి చంద్రకిశోర్ పిల్లలను చంపేసే అంటి కర్కశ మనస్తత్వం ఉన్నవాడు కాదని బంధువులు చెబుతున్నారు. కానీ, చంద్రకిశోర్ రాసిన సూసైడ్ నోట్ లో తానే పిల్లలను చంపి, ఆత్మహత్య చేసుకున్నట్లు క్లియర్ గా రాశాడని చెబుతున్నారు. దీంతో పోలీసులు ఈ మరణాల మిస్టరీని ఛేదించే పనిలో పడ్డారు. శుక్రవారం చోటుచేసుకున్న ఈ ఘటనలో మరణించిన వారి దేహాలకు శనివారం పోస్టుమార్టం పూర్తయింది. శవాలను పోలీసులు కుటుంబ సభ్యులకు అప్పగించారు.ఎంకామ్, ఎంబీఏ చదువుకున్న మృతుడు వానపల్లి చంద్రశేఖర్ కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి. ఓఎన్జీసీలో అసిస్టెంట్ అకౌంటెంట్ గా పనిచేస్తున్న ఆయనకు కాకినాడలో సొంత ప్లాట్ కూడా ఉంది. భార్య తనూజా, ఇద్దరు పిల్లలతో హాయిగా ఉన్న చంద్రశేఖర్ ఆత్మహత్య చేసుకోవడంతోపాటు పిల్లలు ఇద్దరినీ హతమార్చడం చర్చనీయాంశంగా మారింది. పోటీ ప్రపంచంలో తన పిల్లలు బాగా చదవలేకపోతున్నారనే కారణంతో వారిని చంపి, తాను ఆత్మహత్య చేసుకున్నట్లు చంద్రశేఖర్ సూసైడ్ నోట్ రాశారు. అయితే ఆయన మరణానికి అది ఒక్కటే కారణం కాకపోవచ్చని బంధువులు అనుమానిస్తున్నారు.మృతుడు చంద్రశేఖర్ పెద్ద కుమారుడు జోషిల్ (6)ను కాకినాడలో ప్రముఖ కార్పొరేట్ విద్యాసంస్థలో ఎల్కేజీలో చేర్పించాడని చెబుతున్నారు. ఆ స్కూల్ లో ఫీజులు రూ.లక్షల్లో ఉండటంతో యూకేజీకి వచ్చాక మాన్పించేశాడని, రూ.50 వేలు ఉండే మరో స్కూల్లో పిల్లలను చేర్పించడాని చెబుతున్నారు. చిన్నకుమారుడు నిఖిల్ కూడా ఎల్కేజీలో చేరడంతో ఖర్చులు బాగా పెరిగాయని అంటున్నారు. అయితే పెద్ద స్కూల్ నుంచి పిల్లలను చిన్న స్కూలుకి మార్చడం, చిన్న క్లాసుల్లోనే వేల రూపాయలు ఫీజులు ఉంటే, భవిష్యత్తులో రూ.లక్షలు పెట్టి చదివించగలనా? అనే ఆత్మనూన్యత భావనతోనే చంద్రశేఖర్ ఆత్మహత్య చేసుకున్నారా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.ఫీజులు కట్టలేకపోవడం, సరిగా చదవకపోవడం, స్థాయి తగ్గించడం వంటి చిన్న కారణానికే ముక్కుపచ్చలారని పిల్లలను పొట్టనపెట్టుకునే కర్కశ మనస్తత్వం తండ్రికి లేదని బంధువులు చెబుతున్నారు. పిల్లలు ఇద్దరు కళ్లకు గంతలు కట్టి కాళ్లు, చేతులు తాళ్లతో కట్టేసి బాత్ రూమ్ వరకు తీసుకువెళ్లి బకెట్ లో ముంచి చంపడం చూస్తే గుండె తరుక్కుపోతోంది. నీళ్లలో ముంచుతున్నప్పుడు పిల్లలు అరవలేదా? ఆ అరుపులు అపార్ట్ మెంట్ లో ఎవరికీ వినిపి ంచలేదా? అనేది మిస్టరీగా మారింది. ఏ విషయాన్ని అయినా భార్యతో పంచుకునే చంద్రకిశోర్ ఇలా ఎలా చేశాడో అర్థం కావడం లేదని బంధువులు కన్నీరుమున్నీరు అవుతున్నారు.

# వైసీపీకి మరో షాక్.. 'గుంటూరు' మిస్

**గుంటూరు** :ఏపీలో ప్రతిపక్ష వైసీపీకి వరుస షాకులు తగులుతున్నాయి. ప్రధానంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ నేతల పరిస్థితి పెనం మీద నుంచి పొయ్యిలో పడినట్లు అవుతోంది. స్థానిక సంస్థల్లో అధికారంలో కొనసాగుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో పదువులు ఉన్నా వైసీపీ నేతలు ఉత్సవ విగ్రహాల్లా మిగిలిపోతున్నారు. దీంతో పవర్ లేని పోస్టులు ఎందుకంటూ స్వయంగా తప్పుకుంటున్నారు. కూటమి పార్టీల పక్కా స్కెచ్ తో పొమ్మనలేక పొగబెడుతున్నాయని కూడా అంటున్నారు. దీంతో మున్సిపల్ కార్పొరేషన్లలో ఇంకో ఏడాది పదవీకాలం ఉన్నా, మేయర్లు తప్పుకోవాల్సివస్తోందని అంటున్నారు. దీనికి తాజా ఉదాహరణ గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడు అని చెబుతున్నారు.నాలుగేళ్ల క్రితం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీతో మేయర్ గా బాధ్యతలు స్వీకరించిన కావటి మనోహర్ నాయుడు తాజాగా తన పదవికి రాజీనామా చేశారు. అంతేకాకుండా వైసీపీని త్వరలో వీడుతానని ప్రకటించారు. ప్రస్తుతానికి తన రాజీనామాను కలెక్టరుకు పంపినా, పార్టీకి మాత్రం ఇంకా రాజీనామా చేయలేదు. మేయర్ రాజీనామాను కలెక్టర్ ఆమోదించిన తర్వాత పార్టీకి రాజీనామా చేస్తారని ఆయన కార్యాలయ వర్గాలు చెబుతున్నాయి.గత ఏడాది కూటమి అధికారంలోకి వచ్చాక గుంటూరు రాజకీయాలు పూర్తిగా మారిపోయాయి. టెక్నికల్ గా వైసీపీకి బలం ఉన్నప్పటికీ ఎక్కువ మంది



కార్పొరేటర్లు టీడీపీకి మద్దతు ప్రకటించారు. దీంతో ఇటీవల నిర్వహించిన స్టాండింగ్ కౌన్సిల్ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థులే గెలిచారు. అదేవిధంగా మేయర్ మనోహర్ నాయుడి మాటకు ఏ మాత్రం విలువ లేకుండా చేస్తున్నారని అంటున్నారు. మేయర్ ఆదేశాలను కమిషనర్ ఎంతమాత్రం పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. మరోవైపు మేయర్ డ్రైవర్ ను తప్పించడంతోపాటు ఆయనకు తెలియకుండా స్టాండింగ్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి అవమానిస్తున్నారని ఆవేదనతో మనోహర్ నాయుడు రాజీనామా చేసేశారు. ఇంకోఏడాది పదవీకాలం ఉన్నా, మేయర్ పీఠంపై కూర్చొని అవమానాలు భరించేకన్నా తప్పుకుని హాయిగా ఉండటమే మేలన్న ఆలోచనతో కావటి తన పదవికి రాజీనామా చేశారంటున్నారు. వాస్తవానికి ప్రస్తుతం టీడీపీలోకి జంప్ చేసిన కార్పొరేటర్ల బలంతో మేయర్ పై అవిశ్వాసం పెట్టి ఆయనను పదవి నుంచి దించే అవకాశం టీడీపీకి ఉందని చెబుతున్నారు. కానీ, ఆ పార్టీ మేయర్ పై అవిశ్వాసం పెట్టకుండా, ఆయనే తప్పుకునేలా స్కెచ్ వేసిందని అంటున్నారు. పొమ్మనలేక పొగబెట్టే విధంగా మేయర్ మాటకు విలువ లేకుండా చేయడం, ఆయనకు సమాచారం ఇవ్వకుండా కార్పొరేషన్ వ్యవహారాలు సాగిపోవడంతో మేయర్ ను అవమానించినట్లైందని అంటున్నారు. దీంతో అవమానాలు భరించలేక మేయర్ స్వచ్ఛందంగా తప్పుకున్నారని ప్రచారం జరుగుతోంది.కాగా, కమ్మ సామాజికవర్గానికి చెందిన మేయర్ కావటి మనోహర్ నాయుడు వైసీపీపైనా అసంతృప్తిగా ఉన్నారని చెబుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనను చిలకలూరిపేట నుంచి పోటీ చేయించారు. ఆ ఎన్నికల్లో సుమారు 77 వేల ఓట్లు తెచ్చుకున్న కావటి, ఎన్నికల అనంతరం ఇన్చార్జిగా కొనసాగాలని భావించారు. అయితే ఎన్నికల అనంతరం మాజీ మంత్రి విడదల రజినికి తిరిగి చిలకలూరిపేట సమన్వయకర్త బాధ్యతలు అప్పగించడం కూడా కావటి జీర్ణించుకోలేకపోతున్నారని అంటున్నారు. తనకు ఆశ పెట్టడమే కాకుండా, గత ఎన్నికల్లో పోటీకి దించి ఆర్థికంగా నష్టపోయేలా చేశారని పార్టీపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు చెబుతున్నారు. దీంతోనే మేయర్ పదవికి రాజీనామా చేయడంతోపాటు పార్టీ నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నారని మనోహర్ చెబుతున్నారు.

## తెలంగాణలోని నిలువురాళ్లకు అరుదైన గౌరవం.. యునెస్కోలో చోటు !



**ముడుమాల్** :తెలంగాణ రాష్ట్ర ప్రఖ్యాతిలో ముడుమాల్ నిలువురాళ్లు మరో కలికితురాయిగా నిలిచాయి. నారాయణపేట జిల్లా కృష్ణా మండలంలో ఉన్న ఈ నిలువు రాళ్లకు యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా తాత్కాలిక జాబితాలో చోటు దక్కింది. ఈ విషయాన్ని పారిస్ లోని భారత బృందానికి యునెస్కో సమాచారం అందించింది. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా అందుకు సంబంధించిన ప్రెస్ నోట్ ని సైతం పంచుకున్నారు.అంతేకాకుండా ఛత్తీస్గఢ్లోని కంగేర్ వ్యాలీ నేషనల్ పార్క్, పలు రాష్ట్రాల్లో నిర్మించిన అశోక శాసన ప్రదేశాలు, చౌసత్ యోగిని దేవాలయాలు, ఉత్తర భారతదేశంలోని గుప్త దేవాలయాలు, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్లోని బుందేలాస్ రాజభవనాలు, కోటలు కూడా యునెస్కో ప్రపంచ వారసత్వ హోదా తాత్కాలిక జాబితాలో చోటు దక్కించుకున్నాయి.నిలువు రాళ్ల చరిత్ర..ఈ నిలువురాళ్లను శిలాయుగానికి సంబంధించిన వాటిగా చారిత్రక పరిశోధకులు అభిప్రా యపడుతున్నారు. ఈ నిలువురాళ్లు ఆదిమ మానవుల ఖగోళ పరిజ్ఞానానికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తున్నాయి. శిలాయుగంలో వాతావరణ మార్పులు, రుతువులు, కాలాలను గుర్తించడానికి ఆదిమ మానవులు ఏర్పాటు చేసుకున్నట్లుగా చారిత్రక పరిశోధకులు పేర్కొంటున్నారు. ఆకాశంలో నక్షత్రాలను చూసి దిక్కులను, సమయాన్ని కచ్చితంగా గుర్తించేందుకు వీటిని ఏర్పాటు చేసుకున్నట్లు వివరించారు.ముడుమాల్ లో దాదాపు 80 ఎకరాల విస్తీర్ణంలో ఈ నిలువు రాళ్లు ఉన్నాయి. 100 వరకు గండ శిలలు ఉండగా.. ఒక్కొక్కటి 12 నుంచి 14 అడుగుల ఎత్తు వరకు ఉంటాయి. అలానే చిన్న, చిన్న రాళ్లు మరో రెండువేల వరకు ఉంటాయి.ఇక నిలువురాళ్లకు ప్రపంచ వారసత్వ హోదా తాత్కాలిక జాబితాలో స్థానం కల్పించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తాత్కాలిక జాబితా నుంచి శాశ్వత జాబితాలోకి కూడా వీటికి చోటు దక్కడం గ్యారంటీ అని చెబుతున్నారు. తెలంగాణలో మరెన్నో గొప్ప ఆవిష్కరణలు ఉన్నాయని అంటున్నారు. రానున్న రోజుల్లో ప్రపంచ పటంలో తెలంగాణకు ఒక ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. ప్రభుత్వం కూడా గుర్తింపు కోరుతున్నారు.

## ఓయూలో ఆందోళనలు నిషేధం కింకర్తవ్యం




**హైదరాబాద్:**తెలంగాణలో తలమానికంగా ఉంటూ వస్తోన్న ఉస్మానియా విశ్వవిద్యాలయం క్యాం పస్ పరిధిలో ధర్నాలు, ఆందోళనలు, నిరస నలు చేయడం ఇక నిషేధం. ఈ మేరకు సర్క్యు లర్ జారీ అయింది. యూనివర్శిటీ పరిదిలోని వివిధ శాఖలు, విభాగాలు, కళాశాలలు, స్టడీ సెంటర్లు, పరిపాలనా భవనాల్లో ఈ నిషేధం వర్తిస్తుంది. విద్యా ర్థులు తరచూ ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు, ధర్నాల్లో పాల్గొంటోండటం, ఇలాంటి కార్యక్రమాలకు పిలుపునివ్వడం వల్ల యూనివర్శిటీ కార్యకలాపాలు సజావుగా సాగట్లేదని, ఆటంకం కలుగుతోందని అధికారులు భావిస్తోన్నారు. పరిపాలన, విద్యాపరమైన చర్యల్లో అడుగు ముందుకు పడట్లేదని చెబుతున్నారు.కొన్ని, కొన్ని సందర్భాల్లో భద్రతాపరమైన ఆందోళనలు సైతం తలెత్తుతోన్నాయని యూనివర్శిటీ ఉన్నతాధికారులు నిర్ణయానికొచ్చారు. ఇలాంటి ఘటనలను నివారించడానికి యూనివర్శిటీ క్యాంపస్ ప్రాంగణంలో కఠిన నియమ నిబంధనలను అమలు చేయాల్సిన అవసరం ఉందని వెల్లడించారు.విశ్వవిద్యాలయ భవనాల్లోకి అనధికారికంగా ప్రవేశించడం, ధర్నాలు, ఆందోళనలు, నిరసన ప్రదర్శనలను నిర్వహించడం, పరిపాలనా లేదా విద్యాపరమైన కార్యకలాపాలకు ఆటంకం కలిగించే నినాదాలు చేయడం వంటి కార్యకలాపాలను నిషేధించినట్లు వెల్లడించింది. ఈ మేరకు రిజిస్ట్రార్ ఓ సర్క్యులర్ను జారీ చేశారు.యూనివర్శిటీ అధికారులు, సిబ్బందిని తమ విధులను నిర్వహించకుండా అడ్డుకోవడాన్ని ఇందులో చేర్చారు. అధికారులపై దుర్భాషలాడటం, అసభ్యకరమైన లేదా అవమానకరమైన భాషను ప్రయోగించడాన్ని నిషేధం జాబితాలో తీసుకొచ్చారు.విద్యార్థులు ఎదుర్కొనే నిర్దుష్టమైన సమస్యలను పరిష్కరించడానికి యూనివర్శిటీ అధికార యంత్రాంగం కట్టుబడి ఉందని తేల్చి చెప్పింది. విద్యార్థుల నిజమైన సమస్యలను పరిష్కరించే విషయంలో రాజీపడబోమని పేర్కొంది. అలాంటి ఇబ్బందులను ఎదుర్కొంటోన్న విద్యార్థులు సంబంధిత అధికారులను సంప్రదించడం ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపింది.

## తెలంగాణలో కొత్త పథకం: ఎదురు చూపులకు తెర



**హైదరాబాద్:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టి ంది. బడుగు, బలహీన, అట్టడుగు వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఆర్థిక సహ యాన్ని అందించడానికి ఉద్దేశించిన పథకం ఇది.దీని పేరు- రాజీవ్ యువ వికాసం. వెనుకబడిన తరగతులకు చెందిన నిరుద్యోగులకు స్వయం ఉపాధిని కల్పించడానికి ఈ పథకానికి రూపకల్పన చేసింది రేవంత్ సర్కార్. దీనికింద నిరుద్యోగ యువతకు మూడు లక్షల రూపాయల వరకు ఆర్థిక సహాయాన్ని పొందే అవకాశం ఉంది. ఈ పథకం ద్వారా అయిదు లక్షలమందికి లబ్ది కలుగుతుంది.రాజీవ్ యువ వికాసం పథకం దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ సోమవారం అంటే 17వ తేదీన ప్రారంభం కానుంది. ఆన్లైన్ బెనిఫిషియరీ మేనేజ్మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ పోర్టల్లో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు.ఈ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు మైనార్టీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం 3 లక్షల రూపాయల వరకు రుణాలు మంజూరు చేయనుంది. ఇందులో 60 శాతం నుంచి 80 శాతం వరకు రాయితీ లభిస్తుంది. దాదాపు 5 లక్షల మందికి 6,000 కోట్ల మేర ఈ రుణాలను అందించనుంది.పూర్తి వివరాల కోసం దర్శించవచ్చు. దరఖాస్తుల స్వీకరణ ఏప్రిల్ 5వ తేదీన ముగిసిన వెంటనే అంటే ఏప్రిల్ 6 నుంచి మే 31వ తేదీ వరకు వాటిని సంబంధిత అధికారులు పరిశీలిస్తారు. వాటిని వడపోస్తారు. అనంతరం లబ్ధిదారుల జాబితాను విడుదల చేస్తారు.ఈ స్కీమ్కు ఎంపికైన లబ్దిదారులకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజైన జూన్ 2వ తేదీన రుణ మంజూరు పత్రాలు ప్రభుత్వం అందజేస్తుంది. దీనికోసం మండల స్థాయిలో అధికారుల కమిటీని ఏర్పాటు చేయనుంది. ఏ జిల్లాకు సంబంధించిన లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ ఆ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణ కొనసాగుతుంది. లబ్ధిదారుల తుది జాబితానుప్రకటిస్తుంది.రాష్ట్రవ్యాప్తంగా అయిదు లక్షల మందికి రాజీవ్?యువ వికాసం పథకాన్ని అమలు చేస్తే- ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి సగటున 4,200 మందికి లబ్ధి చేకూరుతుందని అధికార వర్గాలు అంచనా వేస్తోన్నాయి. ఈ పథకానికి సంబంధించి మరిన్ని వివరాల కోసం సంక్షేమ శాఖల జిల్లా అధికారులు, కార్పొరేషన్ల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లను సంప్రదించాలని ప్రభుత్వం సూచించింది. ఏజెన్సీ ప్రాంతాలవాళ్లు ఐటీడీఏ అధికారులను సంప్రదించాలని కోరింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## నీకు దమ్ముంటే..: బాలినేనికి సవాల్




**పిఠాపురం** :పిఠాపురంలో జనసేన నిర్వహించిన పార్టీ ఆవిర్భావ సభలో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి చేసిన విమర్శలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు, ప్రకాశం జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఘాటుగా స్పందించారు. సవాల్ విసిరారు. బూచేపల్లి సీటును లాగేస్తానని, జెడ్పీటీసీని పడగొడతానని, తనను ఛైర్‌పర్సన్ స్థానం నుంచి పదవీచ్యుతురాలిని చేస్తానంటూ బాలినేని శ్రీనివాసరెడ్డి చెబుతున్నాడని, తన సీటును టచ్ కూడా చేయలేడని వెంకాయమ్మ సవాల్ విసిరారు. బాలినేని ఆశచూపే డబ్బులుకు గానీ, బెదిరింపులకు గానీ భయపడేవాళ్లిక్కడ ఎవరూ లేరని అన్నారు.దమ్ముంటే జెడ్పీటీసీ సభ్యులతో రాజీనామా చేయించి ఆయన పార్టీలోకి తీసుకోవాలని చెప్పారు. తమ కుటుంబం మీద ఉన్న అభిమానంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తనను జడ్పీటీసీ ఛైర్‌పర్సన్ చేశారని, పార్టీ మీద అభిమానంతో ఇక్కడ అందరం పని చేస్తోన్నామని అన్నారు. ఏ కారణంతో తన సీటును లాగేయాలనుకుంటున్నావో వెల్లడించాలని వెంకాయమ్మ నిలదీశారు.ఏ అర్హత ఉందని బాలినేని శ్రీనివాసరెడ్డి తన కుర్చీని లాగేస్తాడని ప్రశ్నించారు. అసలా అర్హతే లేదని తేల్చి చెప్పారు. తనతో పాటు ప్రెస్ మీట్‌లో జడ్పీటీసీలు అందరూ ఉన్నారని, ఎవ్వరూ పార్టీని వీడి బయటికి వెళ్లే వాళ్లు కాదంటూ ధీమా వ్యక్తం చేశారు. పార్టీని వీడిపోయినా బాలినేని అంటే ఒంగోలులో కొంతమందికి అభిమానం ఉండేదని, పిఠాపురం సభలో ఆయన ప్రసంగం విన్న తరువాత ఆయనను అసహ్యించుకుంటోన్నారని చెప్పారు.ఇక జగన్మోహన్ రెడ్డి గెలవలేదని బాలినేని చెబుతున్నాడని, 2029 ఎన్నికల్లో ఖచ్చితంగా గెలిచేది జగనేనని స్పష్టం చేశారు బూచేపల్లి వెంకాయమ్మ. 2004 నుంచి తాము రాజకీయాల్లో ఉంటోన్నామని, బూచేపల్లి కుటుంబానికి ఎలాంటి పేరు ఉందో బాలినేనికి బాగా తెలుసునని పేర్కొన్నారు.బూచేపల్లి సుబ్బారెడ్డి ఆశయాలకు అనుగుణంగా తాము పని చేస్తోన్నామని, ప్రజలకు అందుబాటులో ఉంటూ వాళ్ల కష్ట సుఖాల్లో పాల ఎపం చుకుంటోన్నామని చెప్పారు. బాలినేని లాగా అవినీతికి, లంచాలు తీసుకునే అలవాటు తమ కు లేదని పేర్కొన్నారు. వైఎస్ఆర్సీపీని వీడే ప్రసక్తి తమకు గానీ, తమ జెడ్పీటీసీలకు అన్నారు.

## పింఛన్ దారులకు ఏపీ సర్కార్ గుడ్ న్యూస్..! ఆ కష్టాలకు చెక్..!



**అమరావతి** :ఏపీలో పింఛన్ దారులకు ప్రభుత్వం ఓ గుడ్ న్యూస్ చెప్పింది. గత కొన్నేళ్లుగా వాళ్లు ఎదుర్కొ ంటున్న కష్టాలకు చెక్ పెట్టేలా ఓ కీలక నిర్ణ యం తీసుకుంది. ఈ మేరకు గ్రామ, వార్డు సచివా లయాల శాఖ ఆద ేశాలు ఇచ్చింది. ఆధార్ ప్రాధికార సంస్థ ఉడా య్ తాజాగా సాఫ్ట్ వేర్ మార్చడంతో అందుకు అనుగుణంగా లబ్ధిదా రులకు ఎలా ంటి ఇబ్బందులు తలెత్తకుండా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ నిర్ణయంతో పెన్షన్ లబ్ధిదారులకు దీర్ఘకాలంగా ఉన్న ఓ సమస్య తీరబోతోంది.రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్టీఆర్ భరోసా కింద ఇస్తున్న లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేస్తున్నారు. అయితే ఇలా పెన్షన్లు తీసుకునే సమయంలో వృద్ధులైన లబ్ధిదారులు తమ వేలి ముద్రల్ని స్కాన్ చేయించుకోవాల్సి ఉంటుంది. ఇలా స్కానర్లపై వీరి వేలి ముద్రలు తీసుకుని పెన్షన్లు ఇస్తున్నారు. అయితే వృద్ధాప్యం కారణంగా అరిగిపోయిన వేలి ముద్రలు స్కానర్లపై పడటం లేదు. దీంతో వారికి పెన్షన్ల పంపిణీలో ఇబ్బందులు తప్పడం లేదు.దీనికి చెక్ పెట్టేలా ప్రభుత్వం ఇప్పుడు గ్రామ, వార్డు సచివాలయాల్లో కొత్త ఫింగర్ ప్రింట్ స్కానర్లు పంపుతోంది. పింఛన్ల పంపిణీ చేసే సమయంలో వాడేందుకు వీలుగా ఈ నూతన ఫింగర్ ప్రింట్ స్కానర్లను ప్రభుత్వం సిద్ధం చేసింది. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది పింఛన్లు ఇచ్చేటప్పుడు లబ్ధిదారుల వేలిముద్రలను ఈ పరికరం సహాయంతో తీసుకుంటారు. అయితే ఆధార్ సాఫ్ట్ వేర్ ను ఉడాయ్ సంస్థ అప్ డేట్ చేయంతో గతంలో ఉన్న పాత పరికరాలు పనికి రాకుండా పోయాయి. దీంతో ప్రభుత్వం ఉడాయ్ అప్ డేట్ చేసిన సాఫ్ట్ వేర్ పనిచేసే విధంగా కొత్త స్కానర్లను అందుబాటులోకి తెస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ, వార్డు సచివాలయాలకు మొత్తం 1,34,450 స్కానర్లను ప్రభుత్వం సరఫరా చేస్తోంది. సచివాలయాల వారీగా ఆ పరికరాలను సిబ్బందికి అందజేయాలని గ్రామ, వార్డు సచివాలయ శాఖ ఉత్తర్వులిచ్చింది. ఐదేళ్ల క్రితం కొనుగోలు చేసిన స్కానర్లు కావడంతో ఫింగర్ ప్రింట్ సరిగా పడక సిబ్బంది, లబ్ధిదారులు ఇన్నాళ్లూ పెట్టబోతున్నారు.

## రాజాసింగ్ ఎపిపోడ్.. కిషన్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్



**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీ సమావేశాలపై కేంద్ర మంత్రి , తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఇవాళ(ఆదివారం) ఏబీఎన్‌తో కిషన్‌రెడ్డి మాట్లాడారు. శాసన సభ సమావేశాలు అత్యంత హుందాగా జరగాలని అన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పుణ్యమా అంటూ భాషా మారిందని విమర్శించారు. దాన్ని రేవంత్ రెడ్డి కొనసాగిస్తూ డొక్కా చిరుస్తా , తొక్కి పడేస్తా , అంతు చూస్తా అంటూ కొత్త బాషాకు తెర లేపారని కిషన్‌రెడ్డి సెటైర్లు గుప్పించారు.గతంలో అసెంబ్లీ సమావేశాలు 60 రోజులు జరిగేవని...ఇప్పుడు 20 రోజులు జరిగే పరిస్థితి లేదని కిషన్‌రెడ్డి చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలపై రేవంత్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని అన్నారు. బీజేపీ గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలపై పార్టీలో చర్చిస్తామని అన్నారు. గత కొద్దీ రోజులుగా తాను కూడా రాజాసింగ్ వ్యాఖ్యలను గమనిస్తున్నానని.. త్వరలో దీనిపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. డీ లిమిటేషన్ విషయంలో కేంద్ర ప్రభుత్వంపై కొన్ని పార్టీలు పనికి మాలిన ప్రచారం చేయడం తప్ప ఏం లేదని కిషన్‌రెడ్డి మండిపడ్డారు.


## అకౌంటెంట్‌పై యాసిడ్ దాడి కేసు.. పోలీసుల అదుపులో నిందితులు..



**హైదరాబాద్:** హెూలీ పండగ రోజున హైదరా బాద్ నగరంలో దారుణ ఘటన చోటుచే సుకు ంది. సైదాబాద్ భూలక్ష్మీ మాతా ఆలయం అకౌంటెంట్ నర్సింగ్ రావు పై యాసిడ్ దాడి జరిగింది. గుర్తు తెలియని వ్యక్తి ఆలయంలోపలికి వచ్చి 'హ్యాపీ హెూలీ' అంటూ అకౌంటెంట్ తలపై యాసిడ్ దాడికి పాల్పడ్డాడు. ఈ ఘటనలో అకౌంటెంట్ నర్సింగ్ రావుకు తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటనపై బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి.. నిందితులను అదుపులోకి తీసుకున్నారు.డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ మీడియా సమావేశం..ఈ కేసుకు సంబంధించి సౌత్ ఈస్ట్ డీసీపీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 14 వ తేదీన భూ లక్ష్మీ ఆలయంలో అకౌంటెంట్ నర్సింగ్ రావుపై యాసిడ్ దాడి జరిగిందని, ఆయన గుడిలో కూర్చుని ఉండగా గుర్తు తెలియని వ్యక్తి యాసిడ్ దాడి చేశాడన్నారు. ముసుగు ధరించిన వ్యక్తి నర్సింగ్ రావు వద్దకు వచ్చి తాను నరేష్‌గా పరిచయం చేసుకున్నాడని.. అన్నదానం గురించి నర్సింగ్ రావు వద్ద నిందితుడు సమాచారం అడిగాడని.. అదే సమయంలో అకస్మాత్తుగా నర్సింగరావు తలపై 'హెూలీ శుభాకాంక్షలు' అంటూ యాసిడ్ తెలిపారు.

# బీజేపీలోకి వైసీపీ కీలక నేతలు?

**అమరావతి** :అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత వైసీపీ పరిస్థితి నానాటికీ తీసికట్టుగా మారుతోంది. పార్టీ భవిష్యత్తుపై ఆందోళనతో ఉన్న నేతలు కూటమి పార్టీలతో టచ్ లోకి వెళు తున్నట్లు ప్రచారం ఎక్కువవుతోంది. ముఖ్యంగా జనసేన, బీజేపీల్లో చేరేందుకు చాలా మంది వైసీపీ నేతలు ఆసక్తి కనబరుస్తున్నారు. టీడీపీ అంటే గిట్టని నేతలు వైసీపీకి ప్రత్యామ్నాయంగా జనసేన, బీజేపీలను ఎంచుకుంటున్నట్లు చెబుతున్నారు. ఇప్పటికే కొందరు నేతలు జనసేనలో చేరగా, బీజేపీ కూడా రంగంలోకి దిగిందని అంటున్నారు. ఏపీలో బీజేపీ ఓటు బ్యాంకు పెంచుకోవడంతో పాటు తమ ఉనికి చాటుకోవాలని తాపత్రయపడుతున్న కమలం పెద్దలు వైసీపీని వీడే నేతలు ఇకపై బీజేపీలో చేరేలా చూడాలని రాష్ట్ర పార్టీకి ఆదేశించినట్లు చెబుతున్నారు.ముఖ్యంగా ఉత్తరాంధ్ర నుంచి బీజేపీ బలం పెంచుకోవాలని వ్యూహం రచిస్తోంది. ఇప్పటికే విశాఖ డెయిరీ చైర్మన్ అడారి ఆనంద్ కుమార్ ను పార్టీలోకి చేర్చుకుంది బీజేపీ. విశాఖ డెయిరీకి ఉత్తరాంధ్రలోని మూడు ఉమ్మడి జిల్లాల్లో బ్రాంచిలు ఉన్నాయి. లక్షల మంది రైతులు



సభ్యులుగా ఉన్నారు. ఇక విశాఖ డెయిరీలో అడారి కుటుంబం ఆధిపత్యం నాలుగు దశాబ్దాలుగా సాగుతోంది. ఈ పరిస్థితుల్లో అడారి ద్వారా ఉత్తరాంధ్ర రైతాంగానికి చేరువకావాలని ప్లాన్ చేసింది. మరోవైపు శ్రీకాకుళం జిల్లాకు చెందిన సీనియర్ నేతలు ధర్మాన ప్రసాదరావు, తమ్మినేని సీతారాం తదితరులను పార్టీలోకి ఆహ్వానించినట్లు సమాచారం.ఈ ఇద్దరు కాకుండా విశాఖ నగరంలోని ఓ మాజీ ఎమ్మెల్యే సైతం బీజేపీతో టచ్ లోకి వెళ్లినట్లు చెబుతున్నారు. విద్యాసంస్థలు ఉన్న ఆ మాజీ ఎమ్మెల్యే తొలుత టీడీపీలో ఉండేవారు. గత ప్రభుత్వంలో తన విద్యాసంస్థలను కాపాడుకోవాలనే ఉద్దేశంతో వైసీపీలోకి వెళ్లినట్లు చెబుతున్నారు. అలా వెళ్లిన సదరు నేత ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ పై తీవ్ర విమర్శలు చేయడంతో టీడీపీలో తలుపులు మూసుకుపోయినట్లు చెబుతున్నారు. దీంతో ఆయన బీజేపీలో చేరేందుకు ఆసక్తి ప్రదర్శిస్తున్నారని టాక్ నడుస్తోంది.ఈ క్రమంలోనే ఉత్తరాంధ్ర వ్యవహారాలతో బాగా సంబంధాలు ఉన్న మరో వైసీపీ మాజీ నేత కూడా బీజేపీలో చేరేందుకు ప్రయత్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. తనకు రాజ్యసభ అవకాశమిస్తే పార్టీని రాష్ట్రంలో ఆర్థికంగా కూడా నిలబెడతానని ఆ నేత హామీ ఇచ్చారం టున్నారు. ప్రస్తుతం వైసీపీకి రాజీనామా చేసిన ఆయన ఇతర రాష్ట్రాల కోటా నుంచి రాజ్యసభకు వెళ్లాలని తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారని అంటున్నారు. తనను చేర్చుకున్న తర్వాత వైసీపీ నుంచి కీలకమైన నేతలను పార్టీలోకి తీసుకువస్తానని, 2029 నాటికి ఆ పార్టీని ఖాళీ చేస్తానని కూడా ఇస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# అగ్రరాజ్యాన్ని హడలెత్తిస్తున్న టోర్నడోలు.. ఇప్పటికి 29 మంది దుర్మరణం



**అగ్ర** :అగ్రరాజ్యాన్ని హడలెత్తిస్తున్నాయి టోర్నడోలు. ప్రపంచం మొత్తాన్ని తనకున్న అధికృతతో కంట్రోల్ చేసే అమెరికాను ప్రకృతి అప్పుడప్పుడు పరీక్షలు పెట్టటం తెలిసిందే. తాజాగా చోటు చేసుకున్న వినాశకరమైన టోర్నడోలకు దాదాపు 29 మంది బలైనట్లుగా అమెరికా మీడియా వెల్లడిస్తోంది. పలు ప్రాంతాలకు తీవ్రమైన ఆస్తి నష్టం వాటిల్లినట్లుగా చెబుతున్నారు. ఈ తీవ్రత మరికొంత ఉంటుందని చెబుతున్నారు.భారీ తుపాను కారణంగా దేశంలోని పలు రాష్ట్రాల్లో ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. విపరీత ప్రతికూల వాతావరణం కారణంగా 100 మిలియన్లకు పైగా ప్రజలు నివసించే ప్రాంతాలు ప్రభావితం అవుతున్నట్లుగా అంచనా వేస్తున్నారు. బలమైన టోర్నడోల కారణంగా పెద్ద ఎత్తున ఇళ్లు ధ్వంసమయ్యాయని.. పెద్ద ఎత్తున ప్రాణ.. ఆస్తి నష్టం వాటిల్లినట్లుగా చెబుతున్నారు. అమెరికా మిడ్ వెస్ట్.. సౌత్ ప్రాంతాల్లో వస్తున్న తుపానులు అనేక రాష్ట్రాల్ని ప్రభావితం చేస్తున్నాయి. ఈ టోర్నడోలు.. దుమ్ము తుపానులు.. కార్చిచ్చులతో మిస్సోరి.. అర్కాన్సాస్.. టెక్సాస్.. ఒక్లహెూమా.. కాన్సాస్.. మిస్సిసిప్పి రాష్ట్రాలు అతలాకుతలం చేస్తున్నాయి. తుఫానుల ధాటికి ఒక్క మిస్సోరిలోనే 12 మంది మరణించటం గమనార్హం. మరణాల సంఖ్య ఎక్కువ అవుతుందని.. రాత్రివేళలో విరుచుకుపడిన టోర్నడోలకు పలు ఇళ్లను నేలమట్టం చేశాయని చెబుతున్నారు. వేన్ కౌంటీ.. బట్లర్ కౌంటీలో పరిస్థితి తీవ్రంగా ఉందంటున్నారు. అక్కడ ఇళ్లు కనిపించటం లేదని.. శిథిలాల క్షేత్రంగా కనినపిస్తోందని చెబుతున్నారు. పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ఒకవైపు తుఫాను విరుచుకుపడుతుంటే.. మరోవైపు ఒక్లహెూమా అడవిలో మంటలు భీకరరూపం దాల్చటం గమనార్హం. మొత్తం 130 చోట్ల మంటలు నమోదైనట్లుగా చెబుతున్నారు. ఈ తీవ్ర వాతావరణ పరిస్థితులు పలు ప్రాంతాల్ని ప్రభావితం చేస్తాయన్న అంచనా వ్యక్తమ వుతోంది.మిన్నెసోటా.. దక్షిణ డకోటాల్లో మంచు తుపాను హెచ్చ రికలు జారీ అయ్యాయి. టెక్సాస్.. ఒక్లహెూమా రాష్ట్రాల్లో అడవి మంటలు తీవ్రరూపం దాలుస్తున్నాయి. వందలాది చదరపు మైళ్ల విస్తీర్ణంలో కార్చిచ్చులు తీవ్ర రూపం దాలుస్తున్నాయి. తాజా తుఫాను తీవ్రత లూసియానా నుంచి ఫ్లోరిడా పాన్ హ్యాండిల్ వరకు ఉంటాయని అంచనా వేస్తున్నారు.

# సైబర్ మోసగాళ్లకు చెక్ పెట్టేందుకు అంత జరుగుతోందట




**హైదరాబాద్** :ఎదుటివారి ఆశను సొమ్ము చేసుకోవటం.. బలహీనతలతో దోచుకోవటం సైబర్ నేరగాళ్లకు ఎంత అలవాటన్న విషయాన్ని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎప్పటికప్పుడు తమ రూటు మార్చుకుంటూ.. అమాయకుల్ని నిలువునా ముంచేస్తున్న ఈ నేరగాళ్లకు చెక్ పెట్టేందుకు కేంద్ర హెూం శాఖ తీవ్రంగా ప్రయత్నిస్తోంది. దీనికి సంబంధించిన చర్యలు పెద్ద ఎత్తున తీసుకుంటున్నా.. మోసగాళ్లకు చిక్కుకుం టున్న బాధితుల సంఖ్య ఎక్కువగానే ఉంటోంది. దీనికి కారణం.. ఎప్పటికప్పుడు కొత్త ఎత్తుగడల్ని ఫాలో కావటమే.డిజిటల్ అరెస్టుల పేరుతో అమాయకుల్ని దారుణంగా మోసం చేసే వారి సిమ్ కార్డుల్ని.. స్కైప్ ఐడీలను .. వాట్సప్ నంబర్లను బ్లాక్ చేస్తున్నా.. నేరాలు మాత్రం తగ్గట్లేదు. తాజాగా సైబర్ మోసగాళ్లకు చెక్ పెట్టేందుకుతీసుకున్న చర్యల గురించి రాజ్యసభలో సభ్యుడు ఒకరు అడిగిన ప్రశ్నకు కేంద్ హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆసక్తికర అంశాల్ని వెల్లడించారు.సైబర్ నేరాల కోసం వినియోగిస్తున్న 2.08 లక్షల ఐఎంఈఐ నంబర్లను బ్లాక్ చేశామని.. డిజిటల్ స్కామ్ లకు ఉపయోగించిన 7.81 లక్షల సిమ్ కార్డుల్ని బ్లాక్ చేసినట్లు చెప్పారు. దేశంలోని అన్ని రకాల సైబర్ నేరాలను సమన్వయంతో పరిష్కరించేందుకు హెూంశాఖ ఆధ్వర్యంలో ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ పెద్ద ఎత్తున పని చేస్తున్నట్లు చెప్పారు. టెలికం సర్వీస్ ప్రొవైడర్లు రోజుకు ఏడెనిమిది సార్లు విధిగా ప్రతి వినియోగదారుడికి సైబర్ నేరాల మీద అవగాహన కలుగజేసేలా కాలర్ ట్యూర్ ప్రచారాన్ని చేపట్టినట్లుగా చెప్పారు.ఏదైనా సైబర్ నేరం జరిగినంతనే 1930 టోల్ ఫ్రీ నంబరుకు ఫిర్యాదు చేస్తే తక్షణమే స్పందిస్తున్నట్లు వెల్లడించారు. డిజిటల్ స్కామ్ ల కోసం ఉపయోగించే 3963 స్కైప్ ఐడీలు.. 83,668 వాట్సాప్ ఖాతాల్ని గుర్తించి బ్లాక్ లిస్టులో పెట్టినట్లుగా వెల్లడించారు. వివిధ సైబర్ నేరాలపై వచ్చిన 13.36 లక్షల కంప్లైంట్ల ఆధారంగా రూ.4386 కోట్ల మొత్తాన్ని నేరగాళ్లబారిన పడకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ఇంతగా పని చేస్తున్నా.. సైబర్ నేరగాళ్లు అంతే ఎక్కువగా మోసాలు చేస్తున్న వైనం చూస్తే.. ఉంది.

# ఏపీకే 'టెస్లా'.. చంద్రబాబు పెద్ద ప్లాన్లు!




**హైదరాబాద్** :పెట్టుబడులను ఆకర్షించడంలో మన బాబు గారిది అందవేసిన చేయి..నాడు ఉమ్మడి ఏపీ సీఎంగా ఐటీని హైదరాబాద్ తీసుకొచ్చిన ఘనతను సొంతం చేసుకున్నారు. ఇప్పుడు విభాజిత ఏపీ కోసం మరో పెద్ద ప్లాన్ వేశారు. టెస్లాను ఆంధ్రాకు రప్పించడానికి అవసరమైన అన్ని పనులు తెరవెనుక చేస్తున్నట్టు సమాచారం.ప్రపంచంలోని అగ్రగామి ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ టెస్లా చివరకు భారతీయ మార్కెట్లోకి అడుగు పెట్టడానికి సిద్ధమవుతోంది. కేవలం కార్ల అమ్మకాలే కాకుండా, భారతదేశంలో భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టడానికి కంపెనీ సన్నాహాలు చేస్తోంది. దేశీయంగా కార్లను ఉత్పత్తి చేయడంతో పాటు, ఇక్కడ ఒక బలమైన వ్యాపార సామ్రాజ్యాన్ని స్థాపించాలని టెస్లా లక్ష్యంగా పెట్టుకుంది.దేశంలోని ప్రధాన నగరాలైన ఢిల్లీ , ముంబైలలో షోరూమ్‌లను ఏర్పాటు చేయడానికి టెస్లా కంపెనీ ఇప్పటికే సన్నాహాలు చేస్తోంది. దీనితో పాటు టెస్లా భారతదేశంలో తన కార్లను స్థానికంగా ఉత్పత్తి చేసే దిశగా కూడా అడుగులు వేస్తోంది. భారతదేశంలో తన ప్లాంట్ కోసం సంభావ్య స్థలాలను కంపెనీ పరిశీలించడం ప్రారంభించింది, అనేక రాష్ట్రాలు టెస్లాను తమ ప్రాంతాలకు ఆకర్షించడానికి పోటీ పడుతున్నాయి. ఈ పోటీలో ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంది. ఇటీవలి పరిణామాలు రాష్ట్రం పోటీలో ముందున్నట్లు సూచిస్తున్నాయి.గతంలో దక్షిణ కొరియా కార్ల తయారీ సంస్థ కియా ఏపీలోని అనంతపురం జిల్లాలో తన ప్లాంట్‌ను ఏర్పాటు చేసింది . కియా ప్లాంట్ కోసం జరిగిన పోటీ సమయంలో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బలమైన బ్రాండ్ ఇమేజ్ కంపెనీని రాష్ట్రానికి తీసుకురావడానికి సహాయపడింది. ఇప్పుడు అదే వ్యూహం టెస్లా విషయంలో కూడా పని చేస్తుందనే నమ్మకం పెరుగుతోంది.చంద్రబాబు నాయుడు చాలా కాలంగా టెస్లాను ఏపీకి రప్పించడం పై దృష్టి సారించారు. ఇటీవల రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన తరువాత, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి ,ఏపీ మంత్రి నారా లోకేష్ అమెరికా పర్యటనకు వెళ్లారు. తన పర్యటనలో భాగంగా, ఆయన టెస్లా కార్యాలయాన్ని సందర్శించి, కంపెనీ ప్రతినిధులతో సమావేశమై, %ఝూ%లో పెట్టుబడులు పెట్టమని ఆహ్వానించారు. రాష్ట్రంలోని సానుకూల పెట్టుబడి వాతావరణం మరియు వ్యాపార అనుకూల పరిస్థితులను కూడా ఆయన వారికి వివరించారు.లోకేష్ ప్రతిపాదనలకు టెస్లా ప్రతినిధులు సానుకూలంగా స్పందించినట్లు సమాచారం. నిర్దిష్ట వివరాలు ఏమి పంచుకున్నారో తెలియకపోయినా, కొద్ది రోజుల క్రితం ఏపీ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఛైర్మన్ రామారావు తిరుపతి జిల్లాలోని మేనకూరు పారిశ్రామిక జోన్‌ను సందర్శించారు. తన పర్యటనలో ఆ ప్రాంతంలో ఖాళీ స్థలం లభ్యత గురించి .. అది టెస్లా సౌకర్యానికి అనుకూలంగా ఉంటుందా అని ఆయన విచారించారు. శ్రీ సిటీ , కృష్ణపట్నం వంటి సమీప ప్రాంతాలలో కూడా ఇలాంటి అంచనాలు నిర్వహించినట్లు సమాచారం.భారతదేశంలో టెస్లా పెట్టుబడులు దేశ ఆర్థిక వ్యవస్థకు ఒక పెద్ద ఊపునిస్తాయి. ప్రత్యక్షంగా , పరోక్షంగా వేలాది ఉద్యోగాలు సృష్టించబడతాయి. అంతేకాకుండా, ఎలక్ట్రిక్ వాహనాల తయారీ రంగంలో భారతదేశం ఒక ముఖ్యమైన కేంద్రంగా మారడానికి ఇది దోహదపడుతుంది. ఏ రాష్ట్రం టెస్లా యొక్క భారీ ప్లాంట్‌ను దక్కించుకుంటుందో చూడటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. అయితే, ప్రస్తుత పరిస్థితులను బట్టి చూస్తే, ఆంధ్రప్రదేశ్ ఈ విషయంలో ముందంజలో ఉన్నట్లు కనిపిస్తోంది. టెస్లా యొక్క రాకతో, భారతదేశంలోని ఆటోమొబైల్ రంగంలో ఒక కొత్త శకం ప్రారంభం కానుంది అనడంలో సందేహం లేదు.

## గుండెపోటుతో రాజన్న ఆలయ అర్చకుడు మృతి





**వేములవాడ:**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానము నందు ఉప ప్రధాన అర్చక హెూదా లో పని చేస్తున్న దుమాల నాగరాజు గుండె పోటుతో ఆదివారంశి మరణించారు ఆలయ కార్యనిర్వహణాధికారి మరియు ఆలయ ఉద్యోగులు కీ.శే.నాగరాజు పార్థివ దేహానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## రాజన్న ఆలయ పరిసర ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ





**వేములవాడ:** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శివ కళ్యాణం సందర్భంగా రాజన్న సిరిసిల్లజిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే ఆదివారం పోలీస్ ఆలయ అధికారులతో కలసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సామాన్య భక్తులకు శీఘ్రంగా దర్శనమయ్యే విధంగా ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ స్థలాలు ఏర్పాట్లు, కళ్యాణ మండపం, గోశాల, ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలలో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వీరి వెంట ఆలయ ఈఓ వినోద్ రెడ్డి,టౌన్ సీఐ వీరప్రసాద్, ఆలయ ఈఈ రాజేష్, ఏఈ రామ్ కిషన్ రావు, ప్రోటోకాల్ ఏఈఓ జి అశోక్ పోలీస్ ఇన్స్పెక్టర్ సిహెచ్ మహేందర్ తదితరులుఉన్నారు.

## ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

**ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ముఖ్యమంత్రి సహాయనిది చెక్కుల పంపిణీ**



**వేములవాడ:**ప్రజా ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల పరిధిలో పలువురుకి మంజూరైన 9 లక్షల 61 వేల విలువ గల 24 ముఖ్యమంత్రి సహాయనిది చెక్కులను ఆదివారం స్థానిక నాయకులతో కలసి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు అందజేశారు.. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యానికి పెద్దపీట వేస్తుందని వేస్తుందని ఇందులో భాగంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల పెంచడం జరిగిందని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల వారికి సమన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.ఆరోగ్యపరంగా అత్యవసర చికిత్స నిమిత్తం పలువురి కి ఎల్ ఓ సి లను అనారోగ్యంతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చందుర్తి మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, నాయకులు నాగం కుమార్, గొట్టె ప్రభాకర్, సంటి యేసుదాసు, బోనాల రవీందర్ రెడ్డి, పులి సత్యం గౌడ్, కృష్ణ, శంకర్, సంటి ప్రసాద్, ఈసరి శ్రీనివాస్, బాల్ రెడ్డి, శ్రీనివాస్, ఇందూరి మధు, రఘుపతి, లక్ష్మీరాజం, తదితరులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## డబ్ల్యూజేఐ ( వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా)కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు



**రాజన్న సిరిసిల్ల :**రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల డబ్ల్యూజేఐ ( వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఇండియా)కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షునిగా అబ్రహం దేవేందర్, అధ్యక్షులుగా మేకర్తి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా కారెడ్ల రాజ్ కిరణ్ రెడ్డి, కోశాధికారిగా ఏర్పుల రాజు ఎన్నికయ్యారు. డబ్ల్యూజేఐరాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరు కరుణాకర్, రాష్ట్ర కార్యదర్శి శివనాద్రి ప్రమోద్ వారిని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు.

# మార్చి 19, 2025న ఉత్కంఠకు తెర పడనుందా !

కేవలం ఎనిమిది రోజుల పాటు అంతరిక్ష పరిశోధనలు చేయడానికి 05 జూన్ 2024న నాసా నుంచి 'బోయింగ్ స్టార్‌లైనర్ స్పేస్‌క్రాఫ్ట్'లో బయలుదేరి 400 కిమీ దూరంలో ఉన్న "అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్, ఐఎస్ఎస్)" చేరిన "సునితా విలియమ్స్", "బుచ్ విల్‌మోర్" ద్వయం ఆ అంతరిక్ష నౌక సాంకేతిక లోపాలతో తిరిగి భువికి చేరకుండా నిరవధికంగా తిరుగు ప్రయాణం పొడిగించబడుతూ గత తొమ్మిది మాసాలకు పైగా అదే ఐఎస్ఎస్‌లో పరిశోధనలు కొనసాగిస్తూ భూమ్యాకర్షణ లేని శూన్యంలో గడపడం కొనసాగుతున్నది. అంతరిక్షంలో చిక్కుకుపోయిన ఆ ఇద్దరు వ్యోమగాములను తిరిగి భూమిపైకి తీసుకురావడానికి అమెరికన్ నాసా తీవ్రమైన ప్రయత్నాలు చేస్తున్నది.

**మార్చి 19, 2025న ఉత్కంఠకు తెర పడనుందా !**

సునితా విలియమ్స్, బుచ్ విల్‌మోర్‌లను సురక్షితంగా తీసుకురావడానికి గత ఆగష్టులో నాసా పంపించిన ఎలన్ మస్క్ వ్యోమనౌక "స్పేస్‌ఎక్స్ ఫాల్కన్-9" 14 మార్చి 2025న నలుగురు వ్యోమగాములతో బయలు దేరి ఐఎస్ఎస్‌కు చేరుకుంటుంది. గతంలో తిరుగు ప్రయాణ ప్రయత్నాలు పలు జరిగినప్పటికీ ఫలితం లభించలేదు. పలు మార్లు పొడిగించ బడిన ఈ తిరుగు ప్రయాణం మార్చి 19,2025న భూమిపైన ల్యాండింగ్ చేస్తుందని నాసా అధికారికంగా ప్రకటించడం సంతోషదాయకం.

**అంతరిక్ష అద్భుత అనుభవాలను కోల్పోతాం - సునితా విలియమ్స్:**

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో గత 9 నెలలకు పైగా చిక్కుకుపోయిన సునితా విలియమ్స్, బుచ్ మోర్ క్షేమంగా తిరిగి రావాలని,ఈ 9 నెలల తీవ్ర ఉత్కంఠకు సురక్షిత ముగింపు పలకాలని అమెరికన్ నాసాతో పాటు ప్రపంచ పౌర సమాజం కూడా వేయి కళ్లతో ఎదురు చూస్తున్నది. "మీరు ఎలా ఉన్నారు, తిరిగి రావడంతో ఏమి కోల్పోనున్నారు!"అంటూ అడిగిన ప్రశ్నకు సునిత సమాధానమిస్తూ, 'నేను అంతరిక్ష అద్భుతాల న్నింటిని కోల్పోనున్నాను' అని తెలుపడం ఆమె వృత్తి నిబద్ధతకు నిదర్శనంగా నిలుస్తున్నది. మూడవ సారి బుచ్ విల్‌మోర్‌తో కలిసి ఐఎస్-ఎస్ ప్రయాణం చేసిన సునితా విలియమ్స్ ధైర్యసాహసాలు, అంతరిక్ష పరిశోధనల పట్ల అంకితభావాలను ఎన్ని రెట్లు పొగిడినా తక్కువే అవుతుంది."ఐఎస్ఎస్‌లో ప్రతి క్షణం పరిశోధనలు చేస్తున్నామని, మారాక కోసం ఎదురుచూస్తున్న అభిమానులకు మాత్రం కొంత కలవరం కలుగుతున్నదని, మేం ఖచ్చితంగా ఎన్నడు తిరిగి వస్తామో తెలియకపోవడం కూడా కొంత అసహనానికి కారణం అవుతున్నట్లు"ఆఇద్దరు తెలుపుతున్నారు.ప్రపంచమంతటా అంతర్జాతీయ మహిళా దినోత్సవాలు జోరుగా జరుగుతున్న వేళ భారత సంతతికి చెందిన అమెరికన్ మహిళ సునితా విలియమ్స్ అంతరిక్ష కేంద్రంలో గత 9 నెలలుగా అనివార్య కారణాలతో చిక్కుకుపోవడం, ఈ అంతరిక్ష ఉత్కంఠకు మార్చి 19, 2025న తెర దించడం జరుగుతుందనే వార్తల నడుమ ధీర వనిత సునితా విలియమ్స్ ఇప్పటికైనా సురక్షితంగా భూమాత ఒడికి చేరాలని ప్రార్థనలు చేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# క్రిస్టియన్ సమాజ ఆరాధ్యుడు సెయింట్ పాట్రిక్

**(17 మార్చి "సెయింట్ పాట్రిక్ డే" సందర్భంగా)**

ప్రతి ఏట 17 మార్చిన క్రిస్టియన్ మత సమాజం నిర్వహించుకునే మతపరమైన, సాంస్కృతిక వేడుకగా "సెయింట్ పాట్రిక్ డే"ను 1601 నుంచి ఘనంగా నిర్వహించడం జరుగుతున్నది. ఐర్లాండ్‌కు చెందిన సెయింట్ పాట్కిక్ వర్ధంతి సందర్భంగా నిర్వహించే ఈ వేడుకల్లో షెమ్రాక్ ఆకులు, ఆకుపచ్చ బీర్లు/పానీయాలు, ఆకుపచ్చ దుస్తువులు, పరెడ్లు, బ్యాండ్ మోతలు, మిలిటరీ యూనిట్ల సందడులు, ప్రత్యేక వంటల విందులు, నాట్యాలు లాంటివి విధిగా కలిపిస్తాయి.

**మత ప్రచారకుడిగా సెయింట్ పాట్రిక్:**

సెయింట్ పాట్రిక్ జననం బ్రిటన్‌లోని ధనవంతుల కుటుంబంలో జరిగింది. తన టీన్ ఏజ్‌లోనే శ్రామికులు కిడ్నాప్ చేసినతీసుకెళ్లి వెట్టిచాకిరీ చేయించడంతో పాటు గొర్రెల పెంపకం పనులు చేయించడం జరిగింది. అక్కడే పాట్రిక్‌ను దేవుడిపై విశ్వాసం పెరగడం, దేవుడు ప్రత్యక్షమై క్రిస్టియన్ మత ప్రచారం చేయమని ఆదేశించడం జరిగిందని చరిత్ర చెబుతున్నది. అక్కడి నుంచి తప్పించుకొని బ్రిటన్‌కు చేరిన తర్వాత ఐర్లాండ్‌కు వెళ్లి తన మత ప్రచారం పెద్ద ఎత్తున ప్రారంభమైంది. దాదాపు రెండు దశాబ్దాల పాటు క్రిస్టియన్ మత ప్రచారంతో పాటు చర్చిలు, మాన్‌స్టరీస్ స్థాపనలు వేగంగా జరిపారు. బిషప్‌గా అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలను మతం గొడుగు కిందికి తీసుకురావడంలో సఫలమైన సెయింట్ పాట్రిక్ వర్ధంతి రోజు ప్రపంచ క్రిస్టియన్ సమాజం పండుగ చేసుకోవడం ఆనవాయితీగా మారింది. సెయింట్ పాట్రిక్ డే వేదికగా చర్చిల్లా ప్రత్యేక ప్రార్థనలు, ప్రత్యేకమైన విందులు, సంబరాలు చేసుకుంటున్న పౌర సమాజం కూడా శాంతి స్థాపన దిశగా తమ మత బోధనలను మానవత్వం పండించే విధంగా వినియోగించుకోవాలని కోరుకుందాం. సెయింట్ పాట్రిక్ డే శుభాకాంక్షలు తెలియజేద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# అసెంబ్లీ స్పీకర్ కు బహిరంగంగా క్షమాపణలు చెప్పాలి





**వేములవాడలో ఎమ్మెల్యేలు జగదీశ్ రెడ్డి, కేటీఆర్ దిష్టిబొమ్మలు దగ్ధం**

**వేములవాడ :**దళిత వ్యతిరేక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని, రాష్ట్ర అసెంబ్లీలో అత్యున్నత పదవిలో ఉన్నటువంటి దళిత బిడ్డ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ను ఉద్దేశించి అహం కారపూరితంగా మాట్లాడిన వ్యాఖ్యలను యావత్ దళిత జాతి తీవ్రంగా ఖండిస్తుందని, అసెంబ్లీ సాక్షిగా ముక్కు నేలకు రాసి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో స్పీకర్ పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా వేములవాడ తిప్పాపూర్ తెలంగాణ తల్లి విగ్రహం ముందు ఆదివారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు చందుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతపంటి రామస్వామి, నాగం కుమార్, గొట్టె ప్రభాకర్, ఈసారి శ్రీనివాస్, బానాల రవీందర్ రెడ్డి, ఇందూరి మధు, కృష్ణ, శంకర్, దేవుడు మల్లేశం, రఘుపతి, లక్ష్మీరాజం, సంటి ఏసుదాసు, ప్రసాద్, శ్రీనివాస్, మల్లేశం, తదితరులు పాల్గొన్నారు

# నేడు అంగరంగ వైభవంగా వేములవాడ రాజన్న కళ్యాణ మహోత్సవం





**వేములవాడ శ్రీ రాజన్న స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా...ప్రత్యేక కథనం**

ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసంలో వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి ఆలయంలో శ్రీపార్వతీ రాజరాజేశ్వర స్వామి వార్ల కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరుగుతుంది. కమనీయమైన ఈ కళ్యాణం తిలకించడానికి దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాలనుండి భక్తులు తరలివస్తారు. ఉదయం స్వామివారికి మహాన్యాస పూర్వక ఏకదాశ రుద్రాభిషేకంతో కళ్యాణ ఘట్టం ప్రారంభమవుతుంది.కళ్యాణానికి ముందు ఎదుర్కోలు కార్యక్రమం కన్నుల పండువగా జరుగుతుంది.వేదమంత్రాలు, మేళతాళాల మధ్య ఘనంగా ఎదుర్కోలు కార్యక్రమం నిర్వహిస్తారు.ఇక్కడి ఆలయంలో కోడె మొక్కులకు విశిష్ట ప్రాధాన్యం ఉంది. సంతానం కోసం, తమ పిల్లలు బాగా చదువుకోవాలని, ప్రయోజకులు కావాలని కోరుకుంటూ శివుడికి భక్తిశ్రద్ధలతో కోడె మొక్కులు చెల్లించుకుంటారు. అంతేకాదు చాలామంది తమ పిల్లలకు ఇక్కడ పుట్టు వెంట్రుకలు తీయించడం ఆనవాయితీ. ఇలా అనేక రకాలుగా వేములవాడ రాజన్న ఆలయానికి విశేష ప్రాధాన్యముంది.తెలంగాణ రాష్ట్రంలో శ్రీరాజ రాజేశ్వరస్వామి కొలువై ఉన్న వేములవాడ పుణ్యక్షేత్రం రాజధా ని హైదరాబాదు 160 కిలోమీట ర్లు, కరీంనగర్ కు 36 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ క్షేత్రం పౌరాణికంగా, చారిత్రాత్మకంగా పలు విశిష్ట తల కలిగివుంది. భాస్కర క్షేత్రంగా, హరిహర క్షేత్రంగా పిలుచుకునే ఈ క్షేత్రం గురించిన ప్రస్తావన భవిష్యోత్తర పురాణంలోని రాజేశ్వరఖండంలో ఉంది.అర్జునుడి మునిమన వడైన నరేంద్రుడు ఒక ఋషిని చంపడం వల్ల కలిగిన బ్రహ్మహత్యా పాతకాన్ని వదిలించుకోవడా నికి వివిధ ప్రాంతాలు తిరుగుతూ ఇక్కడికి చేరుకున్నాడు. ఇక్కడి ధర్మగుండంలో స్నానం చేస్తున్న నరేంద్రుడికి కొలనులో శివలింగం కనిపించిందట.దానిని అక్కడ ప్రతిష్ఠించి పూజించిన నరేం ద్రుడికి శివుడు ప్రత్యక్షమై బ్రహ్మహత్యా పాతకం నుండి విముక్తి కలిగించాడు.ఆ శివలింగమే ఇప్పుడున్న మూలవిరాట్టని స్థలపురాణం ద్వారా తెలుస్తోంది. వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాల యాన్ని పశ్చిమ చాళుక్యులు నిర్మించారు.దేవాలయానికి ఉత్తరాన ధర్మగుండం అనే కోనేరు ఉంది. గ్రామాన్ని ఆనుకుని ప్రవహించే వాగు ఈ కోనేటకి నీటి వనరు.ఇక్కడ శివపార్వతుల కళ్యాణం సందర్భంగా దేవాలయాన్ని సుందరంగా అలంకరిస్తారు. విద్యుత్ దీపకాంతులతో దేవాలయం దేదీప్యమానంగా వెలుగుతూ ఉం టుంది.ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో వచ్చే భక్తులకు ప్రత్యేక సౌకర్యాలు ఏర్పాటు చేస్తారు. అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రత్యేక బస్సు సౌకర్యం కల్పిస్తారు.ఇక్కడ కొలువై ఉన్న శ్రీ రాజ రాజేశ్వర స్వామిని రాజన్న అనీ భక్తులు ప్రేమగా పిలుచుకుంటారు. మూలవిరాట్టుకు కుడి పక్కన శ్రీ రాజ రాజేశ్వరీ దేవి, ఎడమ పక్కన శ్రీలక్ష్మీ సహిత సిద్ధి వినాయక విగ్రహాలు ఉంటాయి.ధర్మగుండం కోనేటిపై మూడు మండపాలు నిర్మితమయ్యాయి. మధ్య దానిపై ఈశ్వరుని విగ్రహం ప్రతిష్ఠితమయి ఉంటుం ది.ధ్యాన ముద్రలో ఉన్న శివుని విగ్రహం చుట్టూ ఐదు శివలింగా లు ఉంటాయి.ఇక్కడ భక్తులు పవిత్రమైన గండ దీపాన్ని వెలిగించడం మరో ప్రత్యేకతగా చెప్పుకుంటారు. సూర్యుడు ఇక్కడ రాజరాజేశ్వర స్వామిని ఆరాధించాడట. అందుకే ఈ క్షేత్రానికి భాస్కర క్షేత్రమని పేరు వచ్చినట్లు చెబుతారు. అరణ్యవాసంలో ఉన్నప్పుడు శ్రీసీతారామ లక్ష్మణులు ఈ క్షేత్రాన్ని దర్శించి పూజలు చేశారట. అలాగే పంచపాండవులు కూడా ఇక్కడికి వచ్చి స్వామిని సేవించి వారి కృపకు పాత్రులైనట్లు స్థలపురాణం చెబుతోంది. అనారోగ్యా లు, ఇతర కష్టాల్లో ఉన్న మహిళలు అవి తీరాలని స్వామి వారికి మొక్కుకొని, అవి తీరాక జీవితాంతం బిక్షాటనే వృత్తిగా చేసుకొని, పార్వతిగా మహాశివునికే అంకితమై పోతారు. అలాంటి వారు ఈ ప్రాంతంలో వేల సంఖ్యలో ఉండడం ఇక్కడి ఇంకొక విశేషం.

న్యూస్-9 సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# వేములవాడలోదాతల సహకారంతో పేదలకు అన్నదానం

### 1423వ రోజుగా అన్నదానం



**వేములవాడ:**తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంతో పాటు పట్టణంలోని ప్రముఖ ఆలయాల ముందు యాచకులకు, అన్నార్తులకు, అభాగ్యులకు, పేదలకు దాతల సహకారంతో మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్యాన్నదానం కార్యక్రమం నిర్విరామంగా కొనసాగుతుంది.దాతల సహకారంతో 1423 వ రోజుగా ఆదివారం వేములవాడ పట్టణంలోని లక్ష్మీ గణపతి కాంప్లెక్స్, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.అన్నదాతలు పట్నం శారద,పట్నంశివ,పూదరి వైష్ణవి- ప్రశాంత్దంపతులు, శాశ్వత అన్నదాతలు జువ్వాడి స్నేహాలత- వెంక టేశ్వరరావు దంపతులు, ప్రతాప స్వప్న- సంపత్ దంపతులు, నగుబోతు రవీందర్ -జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ -సాంబశివు దంపతులు, దేవరాజు -ఉమ బాల చందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లుప్రజ్ఞ -శరత్ చంద్ర దంపతులు, శిరీష -సాయిచంద్ర దంపతులు, శర్వాణి- రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణల సహాయ సహకారాలతో అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ట్రస్ట్ ప్రతినిధులు వెల్లడించారు. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న.పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలనుకునే దాతలు ట్రస్ట్ సభ్యులను సంప్రదించాలని ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ మధు మహేష్ కోరారు.ఈ అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ మహమ్మద్ అబ్దుల్ రఫీక్ పసుల శ్రీనివాస్ చల్లా సత్తయ్య, పూదరి వైష్ణవి- ప్రశాంత్ దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ సీట్లకు ఎసరుపెడుతున్న బిజెపి విధానాలను తిప్పి కొట్టండి

### కార్మికుల పెండింగ్ వేతనాలు తక్షణమే విడుదల చేయాలి
### వర్కర్ ఓనర్ పథకానికి టెక్స్ టైల్ పార్క్ తెరిపించడానికి నిధులు విడుదల చేయాలి
### బిసిరిసిల్ల ఈఎస్ఐ హాస్పిటల్ కు ఐ మోక్షం ఎప్పుడు?
### కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ బదులివ్వాలి
### ఎండిన పంటలకు నష్టపరిహారం ఎకరాకు50వేల రూ. లు చెల్లించాలి
### సిరిసిల్లలో సిపిఎం భారీ బైక్ ర్యాలీ ,సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ





**వేములవాడ :**దక్షిణాది పార్లమెంటు సీట్లు తగ్గించడానికి బిజెపి ఉద్దేశపూర్వకంగానే ప్రయత్నిస్తుందని, ఆ చర్యలను సిపిఎం ఉపేక్షించబోమని, సీఎం రేవంత్ రెడ్డి అన్ని పార్టీలతో తక్షణమే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి బిజెపి విధానాలపై రాష్ట్రం తరపున ఒత్తిడి తేవాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కోరారు.సిపిఎం ఆధ్వర్యంలో లోయర్ మానేరు డ్యామ్ నుండి ప్రధాన వీధుల గుండా వందలాది బైకులతో ఆదివారం భారీ ర్యాలీ నిర్వహించారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లీ ఎన్నికైన తర్వాత మొట్టమొదటిసారిగా సిరిసిల్లకు విచ్చేసిన సందర్భంగా ఆ పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. అనంతరం నెహ్రూ నగర్ అంబా భవాని ఫంక్షన్ హాల్ లో సిపిఎం జిల్లా స్థాయి విస్తృత సమావేశంఆ పార్టీ జిల్లా కార్యదర్శి మూషం రమేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ..సిరిసిల్లలో లక్షలాది మంది కార్మికులు నివసిస్తున్నారని వారికి వైద్యం నిమిత్తం ఏర్పాటు చేస్తామన్న ఈఎస్ఐ హాస్పిటల్ కు మోక్షం ఎప్పుడో ఈరోజే సిరిసిల్లకు వచ్చిన కేంద్రమంత్రి బండి సంజయ్ బదులీవ్వాలని డిమాండ్ చేశారు మత విద్వేషాలు రెచ్చగొట్టడం తప్ప ప్రజల కష్టాలు ఆయనకు పట్టవన్నారు. ఎంపీగా గెలిచినప్పటినుండి సిరిసిల్ల జిల్లా అభివృద్ధికి నయా పైసా ఖర్చు పెట్టలేదన్నారు ప్రజలు బండి సంజయ్ ని నిలదీయలన్నారు కాంగ్రెస్ ఏడాదిన్నర పాలనలో ప్రజలకు అమలు చేస్తానన్న హామీలు అమలు జరిగేలా ఈ బడ్జెట్ లో కేటాయింపులు ఉండాలన్నారు రైతు రుణమాఫీ ఇంకా 10వేల కోట్లు ఇవ్వలేదన్నారు రైతుభరోసా ఎక్కడ అమలు కావడం లేదన్నారు. వ్యవసాయ కూలీలకు 12 వేలు ఇవ్వలేదన్నారు మహిళలకు 2500 లు దళితులకు 12లక్షల రూ.ల అభయహస్తం అమలు కాలేదన్నారు .2లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న మాట నిలబెట్టుకోవలన్నారు పెన్షన్ల పెంపు ఊసే లేదన్నారు.రాష్ట్రంలో 30లక్షల కుటుంబాలకు ఇల్లు లేవన్నారు ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఈ బడ్జెట్ లో పరిష్కారం చూపేలా ఉండాలన్నారు ఎస్సీ ,ఎస్టీలకు జనాభా ప్రతిపాదికన కేటాయింపులు చేస్తున్నారు కేటాయింపులు కాగితాలకే పరిమితమవుతు ఖర్చు పెట్టడం లేదన్నారు బీసీ.మైనారిటీ లకు ఏ ఒక్క హామీ అమలు చేయడం లేదన్నారు ప్రజల్లో ఇప్పటికే వ్యతిరేకత పెరుగుతుందన్నారు. హామీలు అమలు చేయకుంటే కాంగ్రెస్ కు గత టి ఆర్ ఎస్ కు పట్టిన గతి పడుతుందన్నారు. కేంద్రం బడ్జెట్ లో తెలంగాణకు బీజేపీ అన్యాయం చేసిందన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ప్యాక్టరీ రాలేదన్నారు.బయ్యారం ఉక్కు ఊసే లేదన్నారు. తెలంగాణా వాటా రాష్ట్రానికి వచ్చేలా ప్రభుత్వంపై డిమాండ్ చేస్తున్నామన్నారు.ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా రాష్ట్రానికి ఒక్క రూపాయి అభివృద్ధికి.కేటాయించలేదన్నారు .ఇద్దరు మంత్రులు, 8ఎంపీలు ఉండి ఎందుని ప్రశ్నించారు దక్షనాది రాష్ట్రాలకు ఎంపీ సీట్లు తగ్గించే కుట్రలను తిప్పికొట్టాలన్నారు. ఉత్తరాది రాష్ట్రాలకు బీజేపీ కేంద్ర ప్రభుత్వం సీట్లు పెంచే విధంగా వ్యవహరిస్తోందన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేయాలని చూస్తోందన్నారు ప్రభుత్వ రంగం లేకుంటే రిజర్వేషన్లు ఉండవన్నారు. అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగానికి వ్యతిరేకంగా కేంద్రం వ్యవహరిస్తోందన్నారు.మనువాదాన్ని పెంచి పోషించేలా బీజేపీ వ్యవహారశైలి ఉంది.కులగణకు బీజేపీ వ్యతిరేకంగా ఉందన్నారు.బీసీ కులగణకు బీజేపీ ఎందుకు అడ్డుపడుతొందన్నారు .మార్చి నెలలో ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించి ఉద్యమాలు చేపడుతామని చెప్పారు. గ్రామపంచా యతీ కార్మికులు ఆరు నెలలుగ పెండింగ్ వేతనాల కూడా అందకపోవటంతో నానా ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయా లని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పవర్ లూమ్ కార్మికుల కోసం వర్కర్ టు ఓనర్ పథకానికి తక్షణమే నిధులు మంజూరు చేయాలని టెక్స్ టైల్ పార్కులో మూతబడిన పవర్ లూమ్ లను తక్షణమే తెరిపించి కార్మికులను ఆదుకోవా లని డిమాండ్ చేశారు సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ.. సెంట్రల్ యూనివర్సిటీ 400ల ఎకరాల భూము లు అమ్మాలని రాష్ట్ర సర్కారు చూస్తోందన్నారు ప్రభుత్వయూనివర్సిటీలో పోస్టులు భర్తీ చేయాలన్నారు విద్యాప్రమానాలు పెంచాలన్నారు ప్రభుత్వ పాఠశాలల్లో 99 శాతం పేద విద్యార్థులు చదువుతున్నారన్నారు.వాటికి సరైన కేటాయింపులు లేవన్నారు రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలి 15 శాతం నిధులు కేటాయించాలన్నారు రాష్ట్రంలో విద్య,వైద్యం పూర్తిగా ఉచితంగా ఇవ్వాలన్నారు కేంద్ర,రాష్ట్ర బడ్జెట్ లలో ఈ రెండు రంగాలకు బడ్జెట్ కేటాయింపులు చేయాలన్నారు.తెలంగాణలో 30వేల కోట్లు విద్యా,వైద్య రంగంలో దోపిడీ జరుగుతుందన్నారు దళిత,గిరిజన, బలహీన వర్గాలకు వ్యతిరేకంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నాయన్నారు ఈనెలాఖరు వరకు ప్రజా సమస్యలు తెలుసుకుని ప్రభుత్వ దృష్టికి తీసుకె ళ్తాం...సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు చేపడతామని వెల్లడించారు నీళ్లు లేక పంటలు ఎండుతున్నాయని ఎమ్మెల్యే ఎంపీలు గడ్డి పీకుతున్నారా?అని ప్రశ్నించారు రైతుల ప్రయోజనాలను కాపాడుతామని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు.రైతు సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామ న్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి జవ్వాజి విమల, కోడం రమణ, మల్లారపు అరుణ్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య ,ఎర్రవల్లి నాగరాజు,ముక్తి కాంత అశోక్,అన్నల్ దాస్ గణేష్, మల్లారపు ప్రశాంత్, ఎలిగేటి రాజశేఖర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు గాంతుల మహేష్, రామంచ అశోక్ ,గుండె కళ్యాణ్, పార్టీ సీనియర్ నాయకులు రాజమల్లు రాపెల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.సభానంతరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ కి గజమాలతోశాలువాలతో ఘనంగా సన్మానించారు నేతన్న రాట్నం మెమోంటో లతో సత్కరించారు.

# కార్మికుల సంక్షేమం కోసం శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ నిరంతర పోరాటం

### శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ 40వ వార్షికోత్సవంను పురస్కరించుకొని క్రికెట్ పోటీల ప్రారంభోత్సవంలో
### సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు,శాండ్విక్ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు
### - ఆటలతో శ్రమజీవులకు మానసిక ఉల్లాసం
### - ఒకే నాయకత్వంలో కార్మికులను ఐక్యంగా నిలబెట్టి ఇతరులకు సాధ్యంకాని అనేక అద్భుత విజయాలు సాధించడం చారిత్రాత్మకం
### వచ్చేనెల 13న కర్దనూర్ లో ముగింపు ఉత్సవాలు






**పటాన్ చెరు :**గత 40 సంవత్సరాలుగా కార్మికుల సంక్షేమ మే ధ్యేయంగా శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ నిరంతర పోరాటం చేస్తుందని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు,శాండ్విక్ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు పేర్కొన్నారు.సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు పారిశ్రామిక ప్రాంతంలో గల శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ అనుబంధంగా ఐక్యంగా ఒకే నాయకత్వంలో 40 సంవత్సరాలు(1985-2025) పూర్తి చేసుకుంటున్న సందర్భంగా 40 వ వార్షికోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించుకుంటున్నారు. శాండ్విక్ కార్మికులు శ్రమజీవులే కాదని ఆట పాటలతోపాటు సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం మండలంలోని పోచారం గ్రామ పరిధిలో గల క్రీడా మైదానం లో కార్మికులకు నిర్వహిస్తున్న క్రికెట్ పోటీలను సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు, శాండ్విక్ యూనియన్ అధ్యక్షులు చుక్క రాములు ముఖ్య అతిథిగా హాజరై క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా చుక్కా రాములు బ్యాటింగ్ చేసి కార్మికులను ఉత్సాహపరిచారు. అనంతరం రాములు మాట్లాడుతు ఒక పరిశ్రమలో 40 సంవత్సరాలపాటు ఒకే నాయకత్వంలో కార్మికులను ఐక్యంగా నిలబెట్టి ఇతరులకు సాధ్యంకాని అనేక అద్భుత విజయాలు సాధించడం అనేది చారిత్రాత్మకమని అన్నారు. కార్మిక సంక్షేమంపై రాజీలేని పోరాటం, పరిశ్రమలో నూతన కార్మికులు రావడానికి యూనియన్ నాయకత్వం ఎప్పటికప్పుడు తీసుకున్న ఎత్తుగడల ద్వారా మరియు పటిష్ఠమైన కారకర్తలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా ఇది సాధ్యమైందన్నారు. మధ్య మధ్యలో వస్తున్న అవాంతరాలను చైతన్యం గల శాండ్విక్ కార్మికులు వాటిని అధిగమిస్తారని ధీమా వ్యక్తం చేశారు.కుల, మతాలకు అతీతంగా శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ఈ ప్రాంతంలో ఒక ఆదర్శవంతమైన ట్రేడ్ యూనియన్ గా సేవలు అందిస్తుం దని, జీత భత్యాలు, సౌకర్యాలే కాకుండా సామాజిక కార్యక్రమా ల్లో కూడా కార్మిక సోదరులు చురుకుగా పాల్గొంటున్నార న్నారు. కార్మికుల సంక్షేమం కొరకు నాలుగు కాలనీలు నిర్మించిన ఘనత కూడా శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ కే దక్కుతుందని జిల్లాలో ఒక ఆదర్శవంతమైన ట్రేడ్ యూనియన్ గా సాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ ముందుంటుం దని చుక్క రాములు పేర్కొన్నారు.40 వ వార్షికోత్సవ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించుకొని స్వర్ణోత్సవాల వైపుకి మన ప్రయాణం సాగాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. గత కొన్ని రోజులుగా కార్యక్రమా లు నిర్వహించుకుంటు వచ్చేనెల 13న శాండ్విక్ ఎంప్లాయిస్ యూనియన్ 40 వసంతాల ముగింపు ఉత్సవాలు మండలంలోని కార్దనూర్ లో గల జేపీ ఫంక్షన్ హాల్ లో ఉంటాయని ప్రతి ఒక్క కార్మికుడు పాల్గొని ఉత్సవాలను విజయ వంతం చేయాలని ఈ సందర్భంగా కార్మికులకు పిలుపునిచ్చారు .క్రికెట్ పోటీలలో పాల్గొంటున్న వారికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో శాండ్విక్ యూనియన్ నాయకులు పాండురంగారెడ్డి, మనోహర్, వీరారావు, సదాశివరెడ్డి, హెచ్ వెంకట్ రావు, బి మల్లేశం,కే నర్సింలు తదితర కార్మికులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలి

### - అమీన్ పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు జి.శశిధర్ రెడ్డి
### - బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



**అమీన్ పూర్ :**తెలంగాణ పిసిసి అధ్యక్షులు పిలుపు మేరకు, పటాన్ చెరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ ఆదేశం మేరకు అమీన్ పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.శశిధర్ రెడ్డి నేతృత్వంలో అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని బీరంగూడ శివాలయం చౌరస్తాలో అసెంబ్లీ స్పీకర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి దిష్టిబొమ్మను మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు దగ్ధం చేసి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అమీన్ పూర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. దళిత స్పీకర్ మీద అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అగ్రకుల అహంకారంతో చేసిన వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకుని, బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపాలిటీ ఉపాధ్యక్షుడు మన్నె రవీందర్, బీరంగూడ భ్రమరాంబికా దేవస్థానం చైర్మన్ బైసా సుధాకర్ యాదవ్, మాజీ ఎంపీటీసీ దేవదానం, మాజీ కౌన్సిలర్ మున్నా, రమేష్ యాదవ్, సతీష్, మల్లేష్, సతీష్, ఈశ్వర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ రాజు, ప్రవీణ్, లక్ష్మణ్, చుక్కారెడ్డి, రామచంద్రారెడ్డి, భిక్షపతి, శ్రీను, అప్పారావు, మల్లారావు, మహిపాల్ రెడ్డి, కెఎస్ఆర్ కృష్ణ, కృష్ణయాదవ్, మస్తాన్ నాయుడు, గిరి, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు మార్చకుండా తగిన చర్యలు తీసుకోండి....

### కేంద్రమంత్రి బండి సంజయ్ కి కరీంనగర్ ఆర్యవైశ్య నేతల విజ్ఞప్తి...





**కరీంనగర్ :**కరీంనగర్ పట్టణంలో ఆదివారం రోజున పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కు ఆర్యవైశ్య నేతలు పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు మార్చకుండా తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అల్పాహార కార్యక్రమాన్ని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కన్న కృష్ణ, మాజీ అధ్యక్షులు బుస్స శ్రీనివాస్, పట్టణ సంఘం అధ్యక్షుడు నగునూరిరాజేందర్, ఉపాధ్యక్షులు కొడిత్యాల సురేష్ ,సంతోష్, జనరల్ సెక్రటరీ పెద్ది వేణుగోపాల్ , కోశాధికారి సుద్దాల వెంకటేష్ యువజన సంఘం అధ్యక్షుడు జీడిగే సాయికృష్ణ , కరీంనగర్ ఆర్యవైశ్య ప్రముఖులు ,సేవ కేంద్రం డైరెక్టర్లు, అభ్యుదయ సంఘం, వాసవి క్లబ్ ప్రతినిధులు ఏ వి మల్లికార్జున్, పొట్టి శ్రీరాములు ఫౌండేషన్ అధ్యక్షుడు ఉప్పల రామేశం,కొంజర్ల శ్రీకాంత్, జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శి కొమురవెల్లి వెంకటేశం, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు జీడిగే సాయి కృష్ణ, పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు తణుకు సాయి కృష్ణ,జిల్లా మహిళా అధ్యక్షురాలు చకిలం స్వప్న, పట్టణ మహిళా సంఘం అధ్యక్షురాలు రావికాంటి భాగ్యలక్ష్మి, గుండా చంద్రమౌళి, తోడుపునూరి రాకేష్, కొండూరి సత్యనారాయణ,దొంతుల మనోహర్, సుర శ్రీనివాస్, పైడా శ్రీనివాస్, నలుమాచు విజయ్, పెద్ది శ్రీనివాస్, రాచామల్ల భద్రయ్య, గర్రెపల్లి శ్రీకాంత్, కేశెట్టి మహేష్, కాచం మహేష్, తోడుపునూరి హరి, అలెంకి సంతోష్,మెహెర్, అమరేందర్, కన్న సాయి, సూరజ్, రాహుల్, రామిడి శ్రీధర్, రేగురి మారుతి, పుల్లూరి అశోక్, కైలాస నవీన్, పబ్బ జ్యోతి, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు..

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్**
**ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే**



**షాద్ నగర్ మార్చ్16:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గంలోని చౌదరిగూడ మండలంలోని తూంపల్లి గ్రామంలో, కొందుర్గ్ మండలంలో పులుసుమామిడి గ్రామ పరిధిలోనీ అయ్యవారిపల్లి గ్రామంలో మరియు రామచంద్రపురం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు భూమి పూజ చేసి, పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఇందిరా ఇండ్ల కోసం ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, విడతల వారీగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్లు మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కొందుర్గ్, చౌదరిగూడ మండలాలకు చెందిన మండల అద్యక్షులు,సీనియర్ నాయకులు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మొగిలిగిద్ద గ్రామం లోఎన్ ఆర్ జి ఎస్ కేంద్ర నిధులతో అభివృద్ధి పనులు

**ఎన్ ఆర్ జి ఎస్ నిధులతో రోడ్డు ని ప్రారంభించిన**
**బీజేపీ నాయకులు అందే బాబయ్య, వెంకటేష్ గుప్తా**
**కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర నాయకుడు వంశీ కృష్ణ**



**షాద్ నగర్ మార్చ్16:**ఫరూఖ్ నగర్ మండలం లోని మొగిలిగిద్ద గ్రామం కేంద్ర నిధులు ఎన్ ఆర్ జి ఎస్ క్రింద విడుదల ఐన కోట్ల రూపాయలతో గ్రామంలో వేస్తున్నటువంటి వివిధ రోడ్లను ఈరోజు భారతీయ జనతా పార్టీ నాయకులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య సీనియర్ నాయకులు వెంకటేష్ గుప్తా బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ మండల అధ్యక్షులు పిట్టల సురేష్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ అరుణమ్మ కు ప్రధాన మంత్రి మోడీ కు ధన్యవాదాలు తెలుపడం జరిగింది. ఈకార్యక్రమంలో పోగుల నర్సింలు, అంబటి శివశంకర్, పిల్లి సురేష్ , మైస సురేష్, మాధగారి రాఘవేందర్, మాధగారి మహేష్, మల్లెల ఆనంద్, సార అంజయ్య గ్రామ యువకులు బిజెపి నాయకులు పాల్గొనడం జరిగింది.

# బాధిత కుటుంబానికి 20 వేల ఆర్థిక సహాయం అందజేత



**తొర్రూరు :**తల్లి,తండ్రిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ తొర్రూరు మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ ను కాంగ్రెస్ పార్టీ మండల మహిళ నాయకురాలు మాలోతు సునీత రాజేందర్ దంపతులు అండగా నిలిచారు. మండలంలోని హరిపిరాల గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంతోష్ తండ్రి సుంచు రాములు ఇటీవల మృతిచెందగా ఆదివారం వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సంతోష్ కు రూ. 20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సునీత రాజేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి సంతోష్ కుటుంబం చేసిన త్యాగం ఎంతో గొప్పదన్నారు.కుమారుని పార్టీకి అంకితం చేయడంలో తండ్రి రాములు పాత్ర ఎంతో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం సేవలందిస్తున్న సంతోష్ కుటుంబానికి ప్రజలు అండగా నిలవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెలికట్ట కాంగ్రెస్ పార్టీగ్రామ ఇంచార్జి జలకం శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ దీకొండ యాకన్న, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల కుమార్,బిసి సెల్ అధ్యక్షుడు కొమ్ము శ్రీను, ఎస్సీ సెల్ అధ్యక్షుడు సంజీవ, బోజ్యా తండా గ్రామ అధ్యక్షుడు మాలోత్ శంకర్, నాయకులు బంధు వెంకన్న, మాలోత్ రవీందర్,కొమ్ము యాకన్న,మాలోత్ బాబురావు, జాటోత్ రామ్ లాల్, జాటోత్ శ్రీను, బానోత్ రామచంద్రు, నేతావత్ రాములు, బానోత్ తేజ నాయక్, మాలోత్ యాకు నాయక్,మాలోత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మక్తల్ టీఆర్ఎస్, పార్టీ నాయకులు



**16/3/2025 మహబూబ్నగర్ :**తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ జన్మదిన వేడుకలు ను పురస్కరించుకొని మహబూబ్నగర్ పట్టణంలో వారిని కలిసి శాలువా పూలమాల బొకేలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పి. నర్సింహా గౌడ్ సీనియర్ నాయకులు శ్రీనివాసులు గుప్తా మాజీ సర్పంచ్ కొత్త కాపు గోవర్ధన్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు అశోక్ కుమార్ గౌడ్ బండారి ఆనంద్ ఎలిగండ్ల బాలప్ప తదితరులు పాల్గొన్నారు

# జాతర మహోత్సవానికి హాజరై అనాథ ఆశ్రమం ప్రారంభించిన మంత్రి,జూపల్లి, ఎమ్మెల్యే వాకిటి. శ్రీహరి



**, 16/3/2025/ నారాయణపేట జిల్లా :**మక్తల్ నియోజకవర్గం మాగనూరు మండలం నెరడగం ప్రముఖ పుణ్య క్షేత్రం శ్రీ శ్రీ శ్రీ పంచమ సిద్దలింగేశ్వర పక్షిమాద్రి సౌం స్థన విరక్త మఠం జాతార మహోత్సవానికి హాజరైన తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు గౌరవ శ్రీ జూపల్లి కృష్ణారావుగారు,మక్తల్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ శ్రీ డా వాకిటి శ్రీహరి గారు, గుర్మిట్కల్ ఎమ్మెల్యే కందుకూరు శరణ గౌడ. అంతకు ముందు గౌరవ మంత్రి గారికి కాచ్వర్ టోల్ గేట్ వద్ద స్థానిక శాసన సభ్యులు డా "వాకిటి శ్రీహరి గారు స్వాగతం పలికారు తరువాత జాతర మహోత్సవానికి విచ్చేసిన గౌరవ మంత్రి గారికి,ఎమ్మెల్యే గారికి పూర్ణ కుంభం తో స్వాగతం పలికిన దేవస్థాన అర్చకులు అనం తరం గౌరవ మంత్రి, ఎమ్మెల్యే, దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన అనాథ శరణాలయం ప్రారంభించారు ఇట్టి కార్యక్రమంలో గౌరవ మంత్రి వర్యులు మాట్లాడుతూ ఇంతటి మహా కార్యక్రమాలు చెబడుతున్న నేరడగం మఠానికి తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ లో భాగంగా యాభై లక్షల రూపాయలను మంజూరు అయ్యేలా చేస్తానని అన్నారు
ఇట్టి కార్యక్రమం లో గౌరవ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ మా ముంపు ప్రాంతాల ప్రజల సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కారం చేయాలని గౌర వ మంత్రి గారికి కోరడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రముఖ పుణ్య క్షేత్రములు గురువులు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నా యకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# బి ఆర్ యస్ నేత మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**

**/ నారాయణపేట్ జిల్లా :**



తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అసెంబ్లీలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ మంత్రి జి.జగదీశ్వర్ రెడ్డి చేసిన అణుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ టిపిసిసి మరియు ఎమ్మెల్యే డా. చిట్టెం. పర్ణిక రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో నారాయణపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శివారెడ్డి మరియు పట్టణ అధ్యక్షులు ఎండి సలీంల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ శివారెడ్డి మరియు పట్టణ అధ్యక్షులు ఎండి సలీంలు మాట్లాడుతూ స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి వెంటనే స్పీకర్ కు క్షమాపణలు చెప్పాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. అధికారం కోల్పోయిన బి ఆర్ఎస్ పార్టీ నాయకులకు అహంకారం తగ్గలేదన్నారు. దళితులను కించపరిచే విధంగా మాట్లాడుతున్నా టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వారికి మద్దతుగా వత్తాసు పలకడం సిగ్గుచేటన్నారు. దళిత బిడ్డను అత్యున్నతమైన అసెంబ్లీ స్పీకర్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ కూర్చోబెడితే ఓర్వలేని తనంతో స్పీకర్ ను కించపరిచే విధంగా మాట్లాడడం ఇది దొరల అహంకారానికి నిదర్శనం అన్నారు.స్పీకర్ కు వెంటనే జగదీశ్వర్ రెడ్డి క్షమాపణ చెప్పాలని లేకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ మాజీ మంత్రిని మరియు బిఆర్ ఎస్ నాయకులను తిరగనియ్యకు ండా అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కోట్ల. మధుసూదన్ రెడ్డి మాజీ కౌన్సిలర్లు మహేష్,సతీష్ గౌడ్, రమేష్, సూర్యకాంత్,ఆర్టీఏ బోర్డు మెంబెర్ పోషల్ రాజేష్,మార్కెట్ డైరెక్టర్ బోయ శరణప్ప మహిముద్ ఖురేషి, యూసుఫ్ తాజ్,పళ్ల అనిల్,బండగొండ రాంచందర్,రామ్ గోపాల్, ఎరకలి వెంకటయ్య,జలీల్,మజీద్, మసి పవన్, సునీల్,మాజీద్ పాషా, జనార్దన్, తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీకృష్ణుడి విగ్రహావిష్కరణ మరియు శ్రీ గోమాత కల్యాణం

**నారాయణపేట్ జిల్లా / :** పూజ్యశ్రీ డా.స్వామి శాంతానంద పురోహిత్ గారి ఆధ్వర్యంలో శక్తిపీఠం సురభి గోశాల 5వ వార్షికోత్సవం సందర్భంగా నారాయణపేటలో మొట్టమొదటిసారిగా శ్రీ గోమాత కళ్యాణం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.గోమాత సీమంతం మరియు గోవత్స డోలారోహణము గోశాల లో శ్రీకృష్ణుని విగ్రహ స్థాపన మరియు సురభి హోమము మహాలక్ష్మీ హోమాలు వేద పండితుల మధ్య ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం గురించి స్వామీజీ మాట్లాడుతూ నారాయణపేట ను ధర్మ నగరిగా మార్చడమే తమ సంకల్పం అని అందుకు మీ సహాయ సహకారాలు ఎల్లవేళలా ఇలాగే ఉండాలని విన్నవించారు.



ఈ నెల 1 వ తేదీన , దేశ రాజధాని ఢిల్లీలో అమేరికన్ మేనేజ్ మెంట్ యూనివర్సిటీ ద్వారా గౌరవ డాక్టరేట్ పట్టాను అందుకున్న శుభసందర్భంగా శక్తి పీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ డా? స్వామి శాంతానంద పురోహిత్ గారికి మహేశ్వరి సమాజము, ఆర్యవైశ్య సమాజం, శక్తిపీఠం కమిటీ సభ్యులు మరియు వ్యక్తిగతంగా ఎంతో మంది పూజ్యశ్రీ డా? స్వామి శాంతానంద గారిని సన్మానించటం జరిగింది.తదనంతరం విచ్చేసిన ఆత్మీయులందరికీ కూడా భోజన ఏర్పాటు చేయడం జరిగింది.

# స్పీకర్ ను అవమానించినందుకు జగదీశ్ రెడ్డి క్షమాపణలు చెప్పాలి



**మద్దూరు, (మార్చి 16) :** బిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి స్పీకర్ కు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తూ మద్దూరు పట్టణ కేంద్రం మరియు కొత్తపల్లి మండల కేంద్రాల్లో ఆదివారం నిరసన వ్యక్తం చేస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలకు స్పీకర్ అంటే గౌరవం లేదని మండిపడ్డారు. స్పీకర్ ను ఏక వచనంతో సంబోధించిన జగదీశ్ రెడ్డి కి ఇకముందు కూడా అసెంబ్లీలో ఉండే అర్హత లేదని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నరసింహ మాజి జడ్పీటీసీ రఘుపతి రెడ్డి, సీనియర్ నాయకులు వీరేష్ గౌడ్, మల్లికార్జున్, జంగం బాబు, మాధవరెడ్డి, గణపచందు, శ్రీనివాస్ రెడ్డి మరియు చంద్రప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందుకు హాజరైన జాతీయ మానవ హక్కుల సంఘం రాష్ట్ర నేతలు

**వక్ఫ్ బోర్డు మెంబర్, కాంగ్రెస్ పార్టీ నేతలు**



**షాద్ నగర్ మార్చ్,16:** మేడ్చల్ జిల్లా పోచారం మునిసిపాలిటీ పరిధిలోని నారపల్లి లో జాతీయ మానవ హక్కుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు అక్బర్ (ఇబ్రహీం) తన సోదరుడు యూసుఫ్ ల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన రంజాన్ మాస ఇఫ్తార్ విందుకు నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణుమాధవ్, జనరల్ సెక్రెటరీ జితేందర్ సింగ్ రాణా, స్టేట్ స్పోర్ట్స్ పర్సన్ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ కొమ్ము వెంకన్నబాబు లు హాజరైనారు. అక్బర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో సుమారు 2000 మందికి పైగా భోజనాలు చేసి ఇఫ్తార్ శుభాకాంక్షలు తెలియజేశారు. కుల మతాలకతీతంగా ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు కార్యక్రమంలో పోచారం మున్సిపాలిటీ కో ఆప్షన్ మెంబర్, సీనియర్ కాంగ్రెస్ లీడర్ మహమ్మద్ యూసఫ్, కాంగ్రెస్ పార్టీ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ మరియు కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ జిల్లా ఇన్చార్జ్ యాదవ్, వక్ఫ్ బోర్డ్ మెంబర్ ముజుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫరీద్ భాయ్, అంజాత్ ఖాన్, మహమ్మద్ ఉమర్ ,నిజాంఖాన్, యూత్ నాయకులు అక్షయ్, శ్రీకాంత్, సాయి, అభిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్



**మరిపెడ :**మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం కేంద్రంలోని , బీచ్ రాజు పల్లి గ్రామం తండ శ్రీరాములు యాకమ్మ గార్ల కుమారుడు శివరమప్రసాద్ ప్రవళిక వివాహానికి జె జె రెస్టారెంట్ పైన కరుణ ఫంక్షన్ హాల్లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన. మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీ గుడిపుడి నవీన్ రావు వారి వెంట గ్రామ మాజీ సర్పంచ్ నాతి కృష్ణ, మహేష్, ఫ్యామిలీ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ డికే. అరుణకు భద్రత పెంచాలి :బీజేవైఎం రాష్ట్ర నాయకులు ప్రవీణ్ రెడ్డి



**ధన్వాడ మండలం :** బీజేపీ ఎంపీ డికె అరుణ జూబ్లీహిల్స్ లోని ఇంట్లో అర్ధరాత్రి ఆగంతకుడు కలం కలం రేపాడు ముసుగు ధరించి ఇంట్లోకి చోరబడి దుండగుడు కిచెన్ హాలు లో సి సి కెమెరాలు ఆఫ్ చేసినట్లు తెలుస్తుంది. అర్ధరాత్రి ఒక ఆగంతకుడు పాలమూరు ఎంపీ డీ కే అరుణ ఇంట్లో చొరబడడం పట్ల రాష్ట్రంలో ప్రస్తుత శాంతిభద్రతలు ఏవిదంగా ఉన్నాయో అర్థమవుతుంది అని, నిందితుడిని త్వరగా అరెస్ట్ చేసి దీనిలో దాగి ఉన్న కుట్రకోణాన్ని విచారణ చేయాలనీ అలాగే అరుణమ్మ గారికి భద్రతను పెంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీజేవైఎం రాష్ట్ర నాయకులు ప్రవీణ్ రెడ్డి హెచ్చరించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మి గౌడ్



**:-కేసముద్రం :**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం హరిహర గార్డెన్స్ లోని మాజీ పీసీసీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోత్ దస్రు నాయక్-సునీత దంపతుల కుమార్తె నందిని వివాహము బాలకృష్ణ తో జరగగా ఈ వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు కేసముద్రం కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్.ఈ సందర్భంగా సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ. వివాహం మన సంస్కృతిలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన పర్వదినమని, వధూవరులు తమ వైవాహిక జీవితంలో పరస్పర విశ్వాసం, ప్రేమ,సమన్వయం వంటి విలువలను పాటించి, వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళ్లెం శ్రీనివాస్ రెడ్డి,కొంతం శ్రీను, సామ సుధాకర్ రెడ్డి,గుజ్జునూరి బాబురావు, వేల్పుల రాజు యాదవ్ బండారి మధు తదితరులు పాల్గొన్నారు.

# గౌడసంఘం ఆద్వర్యంలో సన్మానం.



**మహబూబాబాద్ :**మహబూబాబాద్ జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా నియామకం అయిన ఆరెల్లి శ్రీనివాస్ గౌడ్ ను.నేషనల్ పోలీస్ డ్యూటీ మీట్ లో తెలంగాణ రాష్ట్రం తరుపున పాల్గొని జాతీయస్థాయిలో కాంస్యపతకాన్ని సాదించి, తెలంగాణ రాష్ట్రానికి, మహబూబాబాద్ జిల్లాకు కీర్తిప్రతిష్టలు తెచ్చిన కానిస్టేబుల్ అంజయ్య ను.గౌడసంఘం మహబూ బాబాద్ జిల్లాకమిటి ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు.గౌడసంఘం జిల్లాఅధ్యక్షులు జెర్రిపోతుల వెంకన్నగౌడ్ అద్యక్షతన జరిగిన ఈ.సన్మానకార్యక్రమం పలువురు గౌడసంఘ ప్రముఖులు, వివిధ గౌడసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పెరగనున్న మద్యం ధరలు 15 నుంచి 20శాతం పెరిగే చాన్స్



**తెలంగాణ : మార్చి 16,** : సర్కార్కు చేరిన కమిటీ నివేదిక ఆదాయం పెంపుపై ప్రభుత్వం దృష్టి ఇక కొత్త బ్రాండ్ల ఎంట్రీ.మద్యం ధరల పెంపునకు సంబంధించిన దస్త్రం ముఖ్యమంత్రి రేవంత్ వద్దకు చేరింది. ప్రస్తుత ధరలకు అదనంగా మరో 15 శాతం మేర పెంపు ఉండొచ్చని తెలుస్తోంది. వీలైతే ఏప్రిల్ 1 నుంచి కొత్త ధరలు అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

# నేడు ఈ జిల్లాల్లో తీవ్ర వడగాల్పులు



**ఆంధ్రప్రదేశ్ : మార్చి 16,**
ఈ జిల్లాల్లో తీవ్ర వడగాల్పులు
ఆంధ్రప్రదేశ్ : రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. ఆదివారం శ్రీకాకుళం జిల్లాలోని 11, విజయనగరంలోని 16, మన్యం జిల్లాలోని 13, అల్లూరి జిల్లాలో 3, కాకినాడ 1, తూ.గో జిల్లాలోని 1 మండలంలో తీవ్ర వడగాల్పులు వీస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. సోమవారం శ్రీకాకుళం, మన్యం, విజయనగరం జిల్లాలోని 34 మండలాల్లో తీవ్రమైన వడగాల్పులు, మిగతా జిల్లాల్లోని 171 మండలాల్లో మోస్తరు వడగాలులు వీచే అవకాశం ఉందని అంచనా వేసింది.

# శ్రీ సీతారామలీల వసంత నవరాత్రి మహెూత్సవములకు ముహూర్తపురాట



**పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మార్చి 16** 2025 సంవత్సరం శ్రీ శ్రీ సీతారామ లీల వసంత నవరాత్రి మహెూ త్సవాల సందర్భంగా సాలూరు 10 వ వార్డునె య్యిలవీది శ్రీ రామ మందిరం వద్ద ఆకేటి రామకృష్ణ, లక్ష్మి దంపతులచే ఆదివారం ఉ.10.00లకు ముహూర్తపు రాట వేయబడినది ఈకార్యక్రమంలో పలు వీధులు నుండి వందలాది మహిళలు పాల్గొన్నారు.గత నాలుగు దశాబ్దాలుగా ప్రతి సంవత్సరం ఈకార్యక్రమం ఉగాది రోజున ప్రారంభమై 9 రోజులు దంపతులు పూజలు, జరిపి శ్రీ రామ నవమి రోజున కళ్యాణం, పట్టాభిషేకంతో ముగుస్తుందని, నిర్వహక ప్రతినిధిటెక్కలి ధర్మారావు తెలియజేశారు.

# వేటగాళ్లు సోలార్ వైరు కు పెట్టిన మందు పాతర తిని ఎద్దు మృతి.. బాధితుని ఆవేదన



**కొమరం బీమ్ ఆసిఫాబాద్:మార్చి 16**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాసిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండలం తాటి నగర్ గ్రామానికి చెందిన దళిత వర్గానికి చెందినపేద రైతు రత్నం తిరుపతి వ్యవసాయం చేసుకుంటూ కుటుం బాన్ని పోషిస్తున్నారు. పొలంలో మక్కపంట వేసుకుని చుట్టూ సోలార్ పెట్టుకొని అడవి పందుల కోసం. మందుపాతారపెట్టినారు . రత్నం తిరుపతి ఎద్దు ఆ మందు పాతర తినడంతో నోరు పగిలి ఎద్దు చనిపోయిందని.అరువై వేల నష్టం జరిగిందని, ఫారెస్ట్, పోలీస్,రెవిన్యూ, విద్యుత్తు డిపార్ట్మెంట్ అధికారులు,వైర్ వేసిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అదే విదంగా వెంటనే స్పందించాలని రైతుకన్నీరు మున్నిరైఎద్దు చనిపోయినందునమీడియా ద్వారా తన గోడును విన్నావిస్తూనాకు న్యాయం చేసి నష్టపరిహారం ఇవ్వాలని వేడుకుంటున్నారు.

# గుర్రంపోడు బిఆర్ఎస్ కార్యాలయం పాశం గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభించిన ఎమ్మెల్సీ ఎంసి కోటిరెడ్డి



**గుర్రంపోడు :మార్చి 16**
:గుర్రంపోడు మండల కేంద్రంలోరాష్ట్ర బిఆర్ యస్ పార్టీ నాయకులు పాశం గోపాల్ రెడ్డి ఆహ్వానం మేరకు.నూతన బిఆర్ యస్ అభిమానుల కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నల్లగొండ జిల్లా శాసన మండలి సభ్యులు యంసి కోటిరెడ్డి ఈ సందర్భంగా కార్యాలయాన్ని కి కొబ్బరికాయలు కొట్టి,రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ బిఆర్ యస్ పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని, బి.ఆర్.యస్ కార్యకర్తల కోసం కృషి చేస్తానని,ప్రతి ఒక కార్యకర్తలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.ఆర్.యస్ సత్తా చాటాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్రం నాయకులు పాశం గోపాల్ రెడ్డి,మాజీ ఎం .పి.పి పోలే రామచంద్రయ్య,రాష్ట్ర ప్రవైట్ ఉద్యోగుల అధ్యక్షుడు రాజేష్ రెడ్డి,తేనెపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ నాగరాజు,నాయక్,పోచంపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ జాల మల్లేష్ యాదవ్,తాజా మాజీ బాల్ రెడ్డి,పిట్టలగూడెం గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి,బి.ఆర్.యస్ పార్టీ నాయకులు సైదిరెడ్డి,వేముల యాదయ్య, మేకల నాగిరెడ్డి, పాశం వేణుగోపాల్ రెడ్డి, మును కుంట్ల రాజేష్ రెడ్డి, కుంటిగొర్ల లింగయ్య యాదవ్, మేక రఘుపతి రెడ్డి, షేక్ అమీర్ , మోపురి గోవర్ధన్, మోపూరు మురళి, ఇస్మాయిల్,శ్రీధర్,శ్రీరాములు,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎం .పి.టి.సి లు,పార్టీ నాయకులు, కార్యకర్తలు,పార్టీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపేటలో వ్యాస్కులర్ వ్యాధుల ఉచిత వైద్య శిబిరాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**కోనసీమ జిల్లా, కొత్తపేట : మార్చి 16,** కొత్తపే టలోని సత్యసాయి మందిరంలో భగవాన్ శ్రీ సత్యసాయి సేవా సంస్థల సౌజన్యంతో ఏషియన్ వ్యాస్కులర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యాస్కులర్ వ్యాధుల ఉచిత వైద్య శిబిరాన్ని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు సందర్శి ంచారు. ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన సత్యసాయి సేవా సంస్థ ప్రతినిధులను,ఆసుపత్రి యాజమాన్యాన్ని,సిబ్బందిని సత్యానందరావు అభినందించారు.

# ఘనంగా జరిగిన అమరజీవి పొట్టి శ్రీరాములు 124 వ జయంతి ఉత్సవాలు



**ఖమ్మం జిల్లా, మధిర : మార్చి 16,** : మహంకాళి శ్రీనివాసరావు అమరజీవి పొట్టి శ్రీరాములు 124వ జయంతి ఉత్సవాలు మధిర స్విమ్మర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో లింగంపల్లి అప్పారావు, మధిర పౌర సమాచార సేవా కేంద్రం అధ్యక్షులు మహంకాళి వెంకట శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం 58 రోజులు ఆమరనిరాహారదీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు జయంతిని జరుపుకోవడం తెలుగు వారికి గర్వకారణం అని, గాంధీ సిద్ధాంతాలు సత్యం, హింస, హరి జనోదరణ కోసం పరితపించారు. స్వాతంత్ర ఉద్యమం, సామాజిక ఉద్యమంలో కూడా స్వచ్ఛందంగా త్రికరణ శుద్ధిగా పనిచేశారు.1952 డిసెంబర్ 15న రాత్రి 11-20 నిమిషములకు ఆయన శ్వాస ఆగిపోయింది. (అమరులయ్యారు) వీరు హరిజనులకు ఆలయ ప్రవేశం కొరకు 26 రోజుల దీక్షలు కూడా చేసి హరిజనులకు ఆలయ ప్రవేశం కలిగేటట్లు చేశారు. పొట్టి శ్రీరాములు ఆత్మబలిదానం వల్లనే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడింది. అందుకనే ఆయనను రాష్ట్ర పితా అని కూడా పిలుస్తారు. అలాంటి త్యాగధనుని పేరు పెట్టి (పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం) విశ్వవిద్యాలయంలో స్థాపించి కొంత రుణం తీర్చుకుంది అప్పటి రాష్ట్ర ప్రభుత్వం.భారతదేశంలో 20వ శతాబ్దపు 100 మంది ప్రముఖులలో పొట్టి శ్రీరాములు ని ఒకరుగా కొనియాడటం కొంతలో కొంత ఊరట. అలాంటి మహానుభావుని పేరును విశ్వవిద్యాలయం నుండి వేరు చేస్తాననడం చాలా బాధాకరం.ఇలాంటి విషయాన్ని ఇరు తెలుగు రాష్ట్రాల ప్రజలు ముక్త కంఠంతో ఖండిస్తున్నారు.
అంగరంగ వైభవంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జంగా శ్రీనివాస్ రెడ్డి, పల్లబోతుల ప్రసాద్, చల్లా సత్యనారాయణ, రంగిశెట్టి శ్రీనివాసరావు, గండూరి రాంబాబు, ఆవుల సంతోష్ కుమార్, బజాజ్ సాంబిరెడ్డి, కొలగాని ప్రసాద్, బూస కోటేశ్వరరావు, ఊటుకూరి భాస్కరరావు, మే డే గోపీనాథ్, కస్తాల సతీష్, ఒట్టే సైదులు, మార్తా శ్రీను, కళ్యాణపు పున్నయ్య, దాచేపల్లి రాము, జానీ, లింగంపల్లి శ్రావణ్ కుమార్, మహిళా స్విమర్ సుమ, ఉమా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

## పోలీస్ శాఖకు ఎంపికైన అవినాష్ కు అభినందనలు



**కోనసీమ జిల్లా,ఆలమూరు:మార్చి 16,** పశుసంవర్ధక శాఖలో పనిచేస్తూ అకాల మరణం పొందిన పి రామ జనార్ధన్ కుమారుడు పీకే అవినాష్ పోలీస్ శాఖలో ఎంపిక కావడం పట్ల ఏపీ వెటర్నరీ నాన్ గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు డా.ఈదల శ్రీనివాస్ చౌదరి హర్షం వ్యక్తం చేసి అవినాష్ ను అభినందించారు. చింతూరు మండలం మల్రిగుడెంలో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ గా పని చేస్తూ పి రామ్ జనార్ధనరావు 2023లో మృతి చెందిన తర్వాత ఆయన కుటుంబం తీవ్ర ఇబ్బందులలో ఉండటం గుర్తించి వెటర్నరీ ఉద్యోగులు అండగా నిలవాలని నిర్ణయించుకున్నామని శ్రీనివాస్ చౌదరి చెప్పారు. దీనిలో బాగంగా వివిధ శాఖల అధికారులతో చర్చించి పోలీస్ శాఖలో ఎంపిక చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రాజమహేంద్రవరం పోలీస్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా ఎంపికైన పీకే అవినాష్ ఆర్డర్ ను డాక్టర్ శ్రీనివాస్ చౌదరి చేతుల మీదుగా ఆదివారం తీసుకున్నారు. రాజమహేంద్రవరం పోలీస్ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా ఈనెల 17న బాధ్యతలు స్వీకరించనున్నట్లు అవినాష్ తెలిపారు. తన తండ్రి మృతి అనంతరం తన కుటుంబానికి అండగా నిలిచిన శ్రీనివాస్ చౌదరి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మహార్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక




**సిర్పూర్ టీ :మార్చ్ 16,**:కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టీ,మండలంలో డాక్టర్.బిఆర్.అంబేద్కర్ భవన్ లో నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా: దుర్గం గౌతమ్ ఉపాధ్యక్షులుగా: డోంగ్రీ అనిల్ ప్రధాన కార్యదర్శిగా: దుర్కే సజన్ కార్యదర్శిగా: మౌల్కర్ దినేష్ జాయింట్ సెక్రటరీగా: దుర్గం నిఖిల్ సలహాదారుడుగా: దుర్గం భారత్ ప్రచార కార్యదర్శిగా: వికాస్ లను ఎన్నుకోవడం జరిగింది.వారు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను నెరవేర్చడం కోసం, అంబేద్కర్ కొందరి వాడు కాదు అందరి వాడు అని ప్రజలకు తెలియపరచడం కోసం మా వంతు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిర్పూర్ టీ, నియోజకవర్గం మహార్ యువజన సంఘం నాయకులు, మండల నాయకులు, వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీల అమలుతో ప్రతిపక్షాల బేజారు తట్టుకోలేక సీఎం రేవంత్ రెడ్డిపై వ్యక్తిగత దూషణలు

**యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొత్త నాగరాజు**



**గుర్రంపోడు: మార్చి 15**
:ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుంటే ప్రతి పక్షాలు బేజారవుతున్నాయని, తట్టుకోలేక సీఎం రేవంత్ రెడ్డిపై బిఆరెస్ నాయకులు వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని యువజన కాంగ్రెస్ గుర్రంపోడు మండల అధ్య క్షులు కొత్త నాగరాజు అన్నా రు.ఆదివారం మండల కేంద్రంలో ఆయ న మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజలకు మంచి చేస్తుంటే,ప్రతిపక్షంగా బిఆరెస్ పార్టీ నాయకులు సలహాలు, సూచనలు ఇవ్వాల్సింది పోయి సీఎం రేవంత్ రెడ్డి పై వ్యక్తిగత దూషణలకు పాల్పడడం దురదృష్టకరమని అన్నారు.మాజీ మంత్రి జగదీష్ రెడ్డి అహ ంకారంతో దళితుడైన స్పీకర్ ని అవమానిస్తూ మాట్లాడి, ఇప్పటివరకు క్షమాపణలు చెప్పకపోవడం దారుణమన్నారు. తప్పు చేసిన జగదీష్ రెడ్డిని అసెంబ్లీ సమావేశాలకు సస్పె ండ్ చేస్తే కార్యకర్తలతో ధర్నాలు చేయించడం దేనికి సంకేతం అని ఆయన ప్రశ్నించారు.

## నిత్యవసర సరుకుల పంపిణీ



**జోగులాంబ గద్వాల.అలంపూర్ మార్చి 16:** వడ్డేపల్లి మున్సిపాలిటీ పరధి లోని శాంతినగర్, వడ్డేపల్లి, పైపాడ్ లోని నిరుపేద 20 ముస్లిం కుటుంబాలకు దాతల సహకారం తో మరియు శాంతినగర్ సేవా సమితి వడ్డేపల్లి ఆధ్వర్యంలో ఆదివారం రంజాన్ తోఫా క్రింద పండగ కు అవసరమయ్యే నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సేవా సమితి వారు మాట్లాడుతు గత మూడు సంవత్సరాలనుండి నుండి ఈ రంజాన్ తోఫా అందిస్తున్నామని, అందరు పండగ ను సుఖ, సంతోషాలతో జరుపుకోవాలని, భవిష్యత్తులో మరింత మంది పేదలను ఆదుకుంటామని, సేవా సమితి కార్యక్రమా లకు సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో షేక్ అస్లాం షరీఫ్, మాలిక్, దాసువరం నాగరాజు, రిహన్ పాల్గొన్నారు.

## పోలిసులు మీ కోసం లో భాగంగా బందెల గూడెం గ్రామ యువకుకులకు వాలీబాల్ కిట్టు అందజేత

**ఎస్సైకొట్టె ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో**



**బెజ్జూర్ :మార్చి 16,**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూరు మండలంలోని మొగవెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోనిమారుమూల అటవీ ప్రాంతమైన బందెలగూడెం గ్రామయువకులకు ఎస్సై ప్రవీణ్ కుమార్ వాలీబాల్ కిట్టు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం, శారీరక దారుఢ్యం పెంపొందుతుందన్నారు. క్రీడల్లో రాణించిన వారికి పోలీసు ఉద్యోగాల ప్రత్యేకత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు, పోలీసులు. పాల్గొన్నారు.

## ముస్లిం యువకులు ఇఫ్తార్ విందు



**గుర్రంపోడు :మార్చి 16**
:గుర్రంపోడు మండల కేంద్రంలో మసీద్ ముస్లిం సోదరులు ఆదివారం నాడు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఇస్తారు విందు ఏర్పాటు చేశారు. అనంతరం ముస్లిం సోదరులు వివిధ రకాల పండ్లతో ఉపవాసం విరమన చేశారు.రంజాన్ నెలకు విశేషం ప్రాధాన్యత ఉంది. ముస్లిం సోదరులు దానధర్మాలు ప్రత్యేకంగా రంజాన్ మాసం నిలుస్తుందన్నారు. నెలరోజుల పాటు కఠిన ఉపవాసం దీక్షలతో శరీరం ఆత్మలోని మలినాలు ప్రక్షాళన కావడంతో పాటు సర్వ పాపాలు దహించుకు పోతాయని ముస్లిం మత పెద్దలు చెప్తారు. సూర్యోదయం సమయం సహార్ నుంచి సూర్యాస్తమయం సమయంలో జరిపే ఇఫ్తార్ వరకు పచ్చి మంచినీళ్లు సైతం తాగకుండా కఠిన ఉపవాసం చేస్తారు. ముస్లింలు పవిత్రంగా భావించు పవిత్ర ఖురాన్ గ్రంథం రంజాన్ మా సంలోనే ఆవిర్భవించందన్నారు. ప్రతి ముస్లిం సోదరులకు రంజాన్ పండగను అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారు. షేక్ మహబూబ్. షేక్ మమ్మద్, షేక్ ముజ్జీపు, షేక్ ఇమ్రాన్, షేక్ అప్సర్, షేక్ షఫీ, షేక్ అలీ, షేక్ మొహమ్మద్, షేక్ కాసిం, అక్బర్, షేక్ అమీర్, షేక్ ఫరీద్, షేక్ జావిద్, షేక్ ఫరీద్, షేక్ యాసీన్, (అజ్జు) షేక్ రఫీ, షేక్ ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## సాలూరులో పొట్టి శ్రీరాములు కు ఘన నివాళి



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, మార్చి 16,** ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహారదీక్ష చేసి, ప్రత్యేక తెలుగు రాష్ట్రం ఏర్పాటుకు కారణమైన కారణజన్ముడు "అమరజీవి" పొట్టి శ్రీరాములు. మార్చి 16 న పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా సాలూరు పట్టణంలో శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం సమీపంలో విగ్రహానికి, ఇంకా ఆర్యవైశ్య భవన్ వద్ద విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రెసిడెంట్ మండవిల్లి సాంబశివరావు, ఆర్యవైశ్య సంఘం సెక్రటరీ ,రాపాక నాగ సాయి,ఆర్య వైశ్య సంఘం వైస్ ప్రెసిడెంట్ పేర్ల విశ్వేశ్వర రావు, ఆర్యవైశ్య యువజన సంఘం ప్రెసిడెంట్ ఇందుపూరి నారాయణరావు, బలబద్రుని శ్రీనివాసరావు బొర్రా రామారావు, బుడ్డేపు వెంకట అప్పారావు, పూసర్ల శ్రీనివాసరావు మూర్తి, మండ నారాయణరావు, వడ్డాది ఈశ్వరరావు, సముద్రాల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పలివెల ఉమా కొప్పులింగేశ్వర స్వామి ని దర్శించుకున్న బీజేపీ జాతీయ నాయకులు పురిఘళ్ల రఘురామ్



**కోనసీమ జిల్లా, కొత్తపేట: మార్చి 16,** :పలివెల ఉమా కొప్పులింగేశ్వర స్వామి ని దర్శించుకున్న బీజేపీ జాతీయ నాయకులు పురిఘళ్ల రఘురామ్ అర్చకులు వేదమంత్రాలు తో స్వాగతం చెప్పారు. దర్శనం అనంతరం ఆశీర్వచనం ఇచ్చి ఆలయ చరిత్ర ,విశిష్టతను వివరించారు. ఆయన వెంట రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం, పలివేల టీడీపీ నాయకులు సాదే శ్రీనివాసరావు, బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు భమిడి పాటి లక్ష్మీనారాయణ, బీజేపీ మండల అధ్యక్షుడు సంపతి కనకేశ్వరరావు, రాష్ట్ర యువ మోర్చా అధికార ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ నారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు గోనె మడతల కనకరాజు,సబ్బవరపు సత్యనారాయణ,గ్రంధి నవీన్,సూరంపూడి రాంపండు,ఎరుబండి శ్రీను,ఈరంకి సుందరం,బలరాం తదితరులు పాల్గొన్నారు.

# ముంబై అ'ద్వితీయం'మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో ముంబై ఇండియన్స్ చరిత్ర సృష్టించింది

ముంబై: మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్)లో ముంబై ఇండియన్స్ చరిత్ర సృష్టించింది జరిగిన మూడు సీజన్లలో ఏకంగా రెండో టైటిల్‌తో అదరగొట్టింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 66) ఒంటరి పోరాటానికి బౌలర్ల నుంచి గట్టి మద్దతు లభించింది. దీంతో శనివారం జరిగిన ఫైనల్లో ఢిల్లీ జట్టు స్వల్ప లక్ష్యాన్ని ఛేదించలేక 8 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ప్రతీ సీజన్‌లోనూ ఢిల్లీ టేబుల్ టాపర్‌గా నిలిచి నేరుగా ఫైనల్‌కు వెళ్లినా.. అన్నిసార్లూ రన్నర్‌పగానే నిలవడం గమనార్హం. ముందుగా ముంబై 20 ఓవర్లలో 7 వికెట్లకు 149 పరుగులు చేసింది. హర్మన్‌ప్రీత్ (66), సివర్ బ్రంట్ (30) మాత్రమే రాణించారు. కాప్, జొనాసెన్, శ్రీచరణిలకు రెండేసి వికెట్లు దక్కాయి. ఛేదనలో ఢిల్లీ 20 ఓవర్లలో 9 వికెట్లకు 141 పరుగులు చేసి ఓడింది. కాప్ (40), జెమీమా (30), నికీ ప్రసాద్ (25 నాటౌట్) పోరాటం సరిపోలేదు. సివర్‌కు 3, అమేలియా కెర్‌కు 2 వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా హర్మన్‌ప్రీత్ నిలిచింది.ఒత్తిడికి చిత్తు: 150 పరుగుల స్వల్ప ఛేదనలో ఢిల్లీ ఘోరంగా తడబడింది. బ్యాటింగ్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై కాస్త కుదురుకుంటే చాలనే ఆలోచన లేకుండా పేలవ షాట్లతో వికెట్లను సమర్పించుకుంది. కాప్, జెమీమా పోరాటం ఏమాత్రం సరిపోలేదు. పవర్‌ప్లేలో ముంబైకన్నా మెరుగ్గానే ఆడి 37/2 స్కోరుతో నిలిచినప్పటికీ.. ఆరంభం నుంచి వరుస విరామాల్లో వికెట్లు కోల్పోవడం ఒత్తిడిలో పడేసింది. ఓపెనర్లు లానింగ్ (13), షఫాలీ (4).. 17 పరుగులకే పెవిలియన్ చేరారు. కాస్త బ్యాట్ ఝుళిపిస్తున్న జెమీమా 11వ ఓవర్‌లో వెనుదిరగడంతో డీసీ 66/5 స్కోరుతో ఇక కష్టమే అనిపించింది. అయితే చివర్లో కాప్ జట్టును విజయతీరాలకు చేర్చే ప్రయత్నం చేసింది. 16వ ఓవర్‌లో 4,6,4తో 17 రన్స్ రాబట్టి ముంబై శిబిరంలో గుబులు రేపింది.




ఇక గెలుపునకు 27 పరుగులు కావాల్సిన వేళ కాప్‌ను సివర్ అవుట్ చేయడం మ్యాచ్ పూర్తిగా ముంబై వైపు మళ్లింది. నికీ ప్రసాద్ కాస్త బ్యాట్ ఝుళిపించగా.. ఆఖరి ఓవర్‌లో 14 రన్స్ అవసరమయ్యాయి. అయితే సివర్ ఐదు పరుగులే ఇచ్చి ముంబైని సంబరాల్లో ముంచింది.హర్మన్ పోరాటం: 28/2.. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ముంబై తొలి 8 ఓవర్లలో చేసిన పరుగులివి. పేసర్ మరిజానె కాప్ ధాటికి ఓపెనర్లు హేలీ మాథ్యూస్ (3), యాస్తిక భాటియా (8) ఐదు ఓవర్లలోపే వెనుదిరిగారు. అయితే, పేలవంగా ఆరంభమైన వీరి ఇన్నింగ్స్ గౌరవప్రదమైన స్కోరు సాధించడానికి కెప్టెన్ హర్మన్ దూకుడే కారణం. హర్మన్‌కు సివర్ నుంచి కాస్త తోడ్పాటు లభించింది. ఆరంభంలో మాత్రం బౌలర్ల కట్టడితో హర్మన్, సివర్ పరుగుల కోసం చెమటోడ్చారు. దీంతో తమ డబ్ల్యూపీఎల్ కెరీర్‌లోనే రెండో నెమ్మదైన పవర్‌ప్లే (20)ను ముంబై నమోదు చేసుకుంది. కానీ ఓపిగ్గా అదను కోసం చూసిన ఈ జోడీ మధ్య ఓవర్లను తమకు అనుకూలంగా మార్చుకుంది. తొమ్మిదో ఓవర్‌లో సివర్ రెండు ఫోర్లతో స్కోరులో కాస్త కదలిక తెచ్చింది. ఇక పదో ఓవర్‌లో హర్మన్ 6,4తో పాటు తర్వాతి ఓవర్‌లో ఆమె హ్యాట్రిక్ ఫోర్లతో స్కోరుబోర్డు ఉరకలెత్తింది. తానే ఎక్కువగా స్ట్రయిక్ తీసుకుని ఎదురుదాడికి దిగిన కెప్టెన్ 33 బంతుల్లోనే అర్ధసెంచరీని పూర్తి చేసింది. మరో ఎండ్‌లో భారీ షాట్లు ఆడలేకపోయిన సివర్‌ను 15వ ఓవర్‌లో స్పిన్నర్ శ్రీచరణి అవుట్ చేసింది. దీంతో రెండో వికెట్‌కు 89 పరుగుల భారీ భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత ఒక్కసారిగా ముంబై ఇన్నింగ్స్ కూడా తడబడింది. 16వ ఓవర్‌లో అమేలియా కెర్ (2), సజన (0)లను పేసర్ జొనాసెన్ అవుట్ చేయడంతో ఢిల్లీదే పైచేయి అయ్యింది. అటు ఒత్తిడి పెరిగిన హర్మన్ భారీ షాట్‌కు యత్నించి సదర్లాండ్‌కు చిక్కింది. ఆఖరి ఓవర్‌లో 12 రన్స్ సాధించిన ముంబై ప్రత్యర్థికి 150 పరుగుల టార్గెట్‌ను విధించింది.స్కోరుబోర్డుజిముంబై: యాస్తిక (సి) జెమీమా (బి) కాప్ 8బీ హేలీ మాథ్యూస్ (బి) కాప్ 3బీ సివర్ (సి) మిన్ను (బి) శ్రీచరణి 30బీ హర్మన్ (సి) కాప్ (బి) సదర్లాండ్ 66బీ కెర్ (సి) షఫాలి (బి) జొనాసెన్ 2బీ సజన (ఎల్బీ) జొనాసెన్ 0బీ కమలిని (స్టంప్) సారా (బి) శ్రీచరణి 10బీ అమన్‌జోత్ (నాటౌట్) 14బీ సంస్కృతి (నాటౌట్) 8బీ ఎక్స్‌ట్రాలు: 8బీ మొత్తం: 20 ఓవర్లలో 149/7. వికెట్ల పతనం: 1-5, 2-14, 3-103, 4-112, 5-112, 6-118, 7-132. బౌలింగ్: కాప్ 4-0-11-2బీ శిఖా పాండే 4-0-29-0బీ సదర్లాండ్ 4-0-29-1బీ జొనాసెన్ 3-0-26-2బీ శ్రీచరణి 4-0-43-2బీ మిన్ను 1-0-10-0.ఢిల్లీ: లానింగ్ (బి) సివర్ 13బీ షఫాలీ (ఎల్బీ) షబ్నిం 4బీ జొనాసెన్ (సి) యాస్తిక (బి) కెర్ 13బీ జెమీమా (సి అండ్ బి) కెర్ 30బీ సదర్లాండ్ (స్టంప్) యాస్తిక (బి) సైకా 2బీ కాప్ (సి) మాథ్యూస్ (బి) సివర్ 40బీ సారా (రనౌట్) 5బీ నికీ (నాటౌట్) 25బీ శిఖా (బి) సివర్ 0బీ మిన్ను (సి) సజన (బి) మాథ్యూస్ 4బీ శ్రీచరణి (నాటౌట్) 3బీ ఎక్స్‌ట్రాలు: 2బీ మొత్తం: 20 ఓవర్లలో 141/9. వికెట్ల పతనం: 1-15, 2-17, 128.

## ఈ సారి టార్గెట్ షమీ కూతురు.. హోలీ ఆడిన షమీ కూతురిపై ముస్లిం పెద్ద ఆగ్రహం..




ఇటీవల ఆస్ట్రేలియాతో జరిగిన సెమీస్‌లో షమీ కూల్‌డ్రింక్ తాగుతూ కనిపించాడు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం అయిన షమీ ఉపవాసం పాటించకుండా డ్రింక్ తాగడం మత నియమాలకు విరుద్ధమని, ఖురాన్ ప్రకారం షమీ నేరస్తుడు అని షాబుద్దీన్ రజ్వీ విమర్శలు చేశారు. తాజాగా షమీ కూతురిని టార్గెట్ చేశారు.టీమిండియా స్టార్ బౌలర్ మహ్మద్ షమీ కొన్ని రోజులుగా మత సంబంధ వివాదాల్లో ఇరుక్కుంటున్నాడు. ఆల్ ఇండియా ముస్లిం జమాత్ జాతీయ అధ్యక్షుడు మౌలానా షాబుద్దీన్ రజ్వీ.. షమీని టార్గెట్ చేస్తూ వరుసగా విమర్శలు చేస్తున్నారు. ఇటీవల ఛాంపియన్స్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన సెమీస్‌లో షమీ కూల్‌డ్రింక్ తాగుతూ కనిపించాడు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లిం అయిన షమీ ఉపవాసం పాటించకుండా డ్రింక్ తాగడం మత నియమాలకు విరుద్ధమని, ఖురాన్ ప్రకారం షమీ నేరస్తుడు అని షాబుద్దీన్ రజ్వీ విమర్శలు చేశారు.తాజాగా షమీ కూతురిని టార్గెట్ చేస్తూ షాబుద్దీన్ రజ్వీ చేసిన కామెంట్లు వివాదాస్పదమవుతున్నాయి. షమీ కూతురు ఇటీవల హోలీ పండుగను సెలబ్రేట్ చేసుకుంది. ముస్లిం అయిన షమీ కూతురు హిందూ పండగ హోలీని సెలబ్రేట్ చేసుకోవడంపై షాబుద్దీన్ రజ్వీ ఆగ్రహం వ్యక్తం చేశారు. హోలీని సెలబ్రేట్ చేసుకోవడం నేరం అని కామెంట్ చేశారు. లినేను షమీకి, అతడి కుటుంబ సభ్యులకు ఓ సూచన చేస్తున్నా. షరియాలో లేని పనులను మీ పిల్లలు చేయడాన్ని అనుమతించకండి. హోలీ అనేది హిందువులకు పెద్ద పండగ. కానీ, ముస్లిం లు హోలీని సెలబ్రేట్ చేసుకోకూడదు. షరియత్ తెలిసిన వారు హోలీ పండుగను సెలబ్రేట్ చేసుకోవడం నేరంలి అని రజ్వీ కామెంట్ చేశారు.అలాగే ఛాంపియన్స్ ట్రోఫీలో విజయం సాధించిన టీమిండియాకు షాబుద్దీన్ రజ్వీ శుభాకాంక్షలు తెలిపారు. ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన టీమిండియా కెప్టెన్‌కు, ఆటగాళ్లకు, మహ్మద్ షమీకి హృదయపూర్వక శుభాకాంక్షలు అని రజ్వీ పేర్కొన్నారు. ఈ మేరకు ఓ వీడియో మెసేజ్‌ను షాబుద్దీన్ రజ్వీ విడుదల చేశారు.

## ఆస్ట్రేలియన్ గ్రాండ్ ప్రిక్స్‌లో సంచలనం.. వరల్డ్ చాంపియన్‌కు షాక్



ఫార్ములా 1 రేసింగ్ అనగానే ఈ తరం వారికి రెండే పేర్లే గుర్తుకొస్తాయి. అదే లూయిస్ హామిల్టన్, మ్యాక్స్ వెర్‌స్టాపెన్. గత దశాబ్ద కాలం రేసింగ్‌లో ఈ ఇద్దరిదే హవా నడిచింది. 2014 నుంచి 2020 వరకు వరుసగా 7 సార్లు చాంపియన్‌గా నిలిచాడు హామిల్టన్. అయితే 2021లో రివ్వున దూసుకొచ్చిన వెర్‌స్టాపెన్ వరుసగా తిరుగులేని విజయాలతో నంబర్ వన్ రేసర్‌గా రుబాబు చూపిస్తూ వచ్చాడు. నాలుగేళ్ల పాటు అతడి జోరు కొనసాగింది. అయితే ఈసారి వీళ్లిద్దర్నీ కాదని.. మరో రేసర్ కప్పు ఎగరేసుకుపోయాడు. అతడు ఎవరు.. ఎలా గెలిచాడు.. తదితర వివరాలు ఇప్పుడు చూద్దాం..టెన్షన్ టెన్షన్..ఆస్ట్రేలియా గ్రాండ్ ప్రిక్స్‌లో సంచలనం నమోదైంది. చాంపియన్ రేసర్ వెర్‌స్టాపెన్‌కు బిగ్ షాక్ తగిలింది. ఎవరూ ఊహించని రీతిలో మెక్‌లారెన్ రేసర్ లాండో నోరిస్ ట్రోఫీ గెలుచుకున్నాడు. కెరీర్‌లో ఫస్ట్ టైమ్ మెల్‌బోర్న్‌లో గెలుపు బావుటా ఎరగేశాడు నోరిస్. ఓవరాల్‌గా అతడి రేసింగ్ కెరీర్‌లో ఇది ఐదో ట్రోఫీ కావడం విశేషం. దీనిపై అతడు రియాక్ట్ అయ్యాడు. 'ఈ రేస్ అద్భుతంగా సాగింది. వెర్‌స్టాపెన్ నా వెనకాలే ఉన్నాడు. అతడితో పోటీ రసవత్తరంగా నడిచింది. అయితే ఆఖరి 2 ల్యాప్స్‌లో నేను మరింత వేగం పెంచి దూసుకెళ్లాను. ఆ టైమ్‌లో చాలా ఒత్తిడిగా అనిపించింది. మొత్తానికి టాప్‌లో ఫినిష్ చేయడం సంతోషాన్నించింది' అని నోరిస్ చెప్పుకొచ్చాడు. కాగా, ఫెరారీ తరపున బరిలోకి దిగిన లూయిస్ హామిల్టన్ 10వ స్థానానికి పరిమితం అయ్యాడు.

# తలతిక్క రూల్స్ అవసరమా.. బీసీసీఐపై కోహ్లి సీరియస్




భారత క్రికెట్ బోర్డుపై సీరియస్ అయ్యాడు టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ. తలతిక్క రూల్స్‌తో ఏం సాధించారంటూ ఫైర్ అయ్యాడు. టూర్ల సమయంలో ఆటగాళ్లతో వాళ్ల కుటుంబాలు ట్రావెల్ చేయకుండా కొత్త నిబంధనలు తీసుకురావడంపై కింగ్ గరంగరం అయ్యాడు. బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ తర్వాత రూల్స్ మార్చడంపై విరాట్ ఘాటుగా స్పందించాడు. 45 రోజుల టూర్ ఉంటే అందులో 14 రోజులు మాత్రమే ప్లేయర్ల ఫ్యామిలీస్‌ను అనుమతిస్తూ బీసీసీఐ తీసుకున్న నిర్ణయం సరైనది కాదన్నాడు డాషింగ్ బ్యాటర్. తలా తోక లేని నిర్ణయాల వల్ల ఎవరికి ఉపయోగమని ఎదురు ప్రశ్నించాడు విరాట్.అర్థం చేసుకోవాలెఐపీఎల్-2025కు ముందు రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ట్రెయినింగ్ క్యాంప్‌లో జాయిన్ అయ్యాడు కోహ్లీ. ఆ తర్వాత బెంగళూరులో నిర్వహించిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న స్టార్ బ్యాటర్.. భారత క్రికెట్‌ను ఉద్దేశించి పలు ఆసక్తికర విశేషాలు పంచుకున్నాడు. ఈ సందర్భంగానే ఫ్యామిలీ ప్రెజెన్స్ రూల్ మీదా స్పందించాడు. కుటుంబ సభ్యులతో సమయం గడపడం ఆటగాళ్లకు చాలా ముఖ్యమని.. దీన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నాడు కోహ్లీ. దీని వల్ల ప్లేయర్ల మానసిక స్థితిపై ఎంత సానుకూల ప్రభావం పడుతుందో చాలా మందికి తెలియద న్నాడు.ఎవరికి లాభం..ఫ్యామిలీతో సమయం గడపకుండా ఆపుతున్న ఈ రూల్ వల్ల ఎవరికి లాభమని ఇన్‌డైరెక్ట్‌గా క్వశ్చన్ చేశాడు విరాట్. ఇది తనను తీవ్ర అసంతృప్తికి గురిచేసి ఒదన్నాడు. సరిగ్గా ఆడనప్పుడు, నిరాశలో కూరుకుపోయినప్పుడు ఎవరూ ఏకాంతంగా కూర్చొని బాధపడుతూ ఉండాలని అనుకోరన్నాడు. కఠిన సమయాల్లో
కుటుంబంతో గడిపితే దాని నుంచి త్వరగా కోలుకొని తిరిగి పునరుత్తేజం పొందొచ్చన్నాడు స్టార్ బ్యాటర్. ఒక్కసారి నార్మల్ అయ్యాక తిరిగి ఆట మీద ఫోకస్ పెట్టొచ్చన్నాడు. కుటుంబంతో గడిపే చిన్న అవకాశం, సందర్భాన్ని కూడా తాను ఎట్టి పరిస్థితుల్లో చేజార్చుకోనని.. తనకు ఫ్యామిలీ చాలా ముఖ్యమంటూ ముగించాడు కోహ్లీ.

## టెస్టు కెప్టెన్‌గా రోహిత్ ఓకేనా?




**న్యూఢిల్లీ:** భారత టెస్టు జట్టు సారథిగా రోహిత్ శర్మ భవితవ్యం ఇప్పుడు కోచ్ గౌతం గంభీర్ చేతుల్లో ఉందా? అంటే అవుననే వార్తలు వినిపిస్తున్నాయి. న్యూజిలాండ్, ఆస్ట్రేలియా జట ట్లపై టీమిండియా వరుసగా టెస్టు సిరీసలను కోల్పోవడంతో రోహిత్ సారథ్యంపై విమర్శలు చెలరేగాయి. అలాగే ఆటగాడిగానూ అతను విఫ లమయ్యాడు. ఈ నేపథ్యంలో సుదీర్ఘ ఫార్మాట్‌కు కూడా రోహిత్ వీడ్కోలు పలికే అవకాశం ఉందని కథనాలు వినిపించాయి. కానీ వాటిని రోహిత్ తోసిపుచ్చాడు. అయితే జూన్‌లో భారత జట్టు ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లాలి. ఆ సిరీసకు సారథిగా ఎవరనేది బీసీసీఐ ఇంకా నిర్ణయం తీసుకోలేదు. బహుశా ఐపీఎల్ మధ్యలో ప్రకటించే అవకాశం ఉంది. అయితే ఈ సిరీసకు రోహిత్‌నే కొనసాగించే చాన్సుందని సమాచారం. కానీ అంతకంటే ముందు కోచ్ గంభీర్ అభిప్రాయం కూడా తీసుకోవాలని సెలెక్టర్లు భావిస్తున్నారు. 'ఆస్ట్రేలియా టూర్ తర్వాత భారత్ టెస్టులు ఆడలేదు. అలాగే కెప్టెన్సీ మార్పు కూడా జరగలేదు. సాంకే తికంగా రోహితే ఇప్పటికీ టెస్టు కెప్టెన్. అయితే, రోహిత్‌ను కొనసాగించే విషయంలో గంభీర్ నిర్ణయం కూడా పరిగణనలోకి తీసుకునే అవకాశముంది' అని బీసీసీఐ అధికారి గుర్తుచేశాడు.


# హోం లోన్ తీసుకోవాలని భావిస్తున్నారా.. ఇలా చేస్తే రూ.లక్ష సేవ్ చేసుకోవచ్చు..

ఇల్లు కొనుగోలు చేయడం జీవితంలో చాలామంది కల. ఇది కేవలం ఓ ఆస్తిని సంపాదించడమే కాదు. భవిష్యత్తుకు ఆర్థిక భద్రతను అందించే ఒక సురక్షితమైన పెట్టుబడి. అయితే, ఈ ప్రాసెస్‌ను మరింత సులభతరం చేసేందుకు జాయింట్ హోమ్ లోన్ తీసుకోవడం అత్యుత్తమ మార్గమని నిపుణులు సూచిస్తున్నారు. ఈ విధానం ద్వారా దంపతులు ఎక్కువ లోన్ అర్హతను పొందడమే కాకుండా భారీగా పన్ను మినహాయింపులను కూడా దక్కించుకోగలరు.జాయింట్ హోమ్ లోన్ అంటే ఏమిటి..జాయింట్ హోమ్ లోన్ అంటే ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది కలిసి తీసుకునే లోన్. సాధారణంగా దంపతులు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటారు. ఈ విధానంలో ఇద్దరి ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకుని బ్యాంకులు లోన్ మంజూరు చేస్తాయి. ఫలితంగా తక్కువ ఆదాయంతో ఒక్కరికి వచ్చే పరిమితులను అధిగమించి మెరుగైన ప్రాపర్టీ కొనుగోలు చేయడం సాధ్యమవుతుంది. అంతేకాకుండా, ఇలాంటి లోన్‌లో ఈఎంఐ భారం ఇద్దరు పంచుకునే అవకాశం ఉండటంతో ఆర్థిక ఒత్తిడి కూడా తగ్గుతుంది.పన్ను ప్రయోజ నాలెలా..పన్ను ప్రయోజనాల పరంగా చూస్తే భారత ఆదాయపు



పన్ను చట్టం ప్రకారం జాయింట్ హోమ్ లోన్‌పై ఉన్న కో-బారోవర్లు పన్ను మినహాయింపులను పొందే అవకాశం ఉంటుంది. ఇందులో ముఖ్యంగా సెక్షన్ 80%జ% కింద ప్రధాన చెల్లింపుపై మినహాయింపు లభిస్తుంది. ఒకరిద్దరూ కలిపి గరిష్టంగా రూ.1.5 లక్షల వరకు మినహాయింపును పొందగలరు. అదేవిధంగా సెక్షన్ 24%దీ% కింద ఇంటి వడ్డీ చెల్లింపుపై గరిష్టంగా రూ.2 లక్షల వరకు మినహాయింపును పొందవచ్చు. ఈ విధంగా ఇద్దరూ కలిపి వార్షికంగా రూ.7 లక్షల వరకు పన్ను ప్రయోజనం పొందే అవకాశం ఉంటుంది. మహిళలకు స్పెషల్..మహిళా రుణగ్రహీతలకు మరిన్ని ప్రత్యేక ప్రయోజనాలు ఉంటాయి. చాలా బ్యాంకులు మహిళా ప్రైమరీ బారోవర్‌గా ఉన్నప్పుడు వడ్డీ రేటును 0.05 శాతం నుంచి 0.1 శాతం వరకు తక్కువగా అందిస్తాయి. కొన్ని రాష్ట్రాల్లో మహిళలకు స్టాంప్ డ్యూటీ కూడా తక్కువగా ఉంటుంది. ఇది ఒక కుటుంబానికి అదనపు పొదుపును అందించగలదు. ఈ పన్ను మినహాయింపులను పొందడానికి ఇద్దరూ కో-బారోవర్లుగా ఉండటంతో పాటు ఆస్తిలో కో-ఒనర్స్ కూడా కావాలి. అదే సమయంలో, ఈఎంఐ చెల్లింపులో ఇద్దరి పాత్ర కూడా స్పష్టంగా ఉండాలి. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలను పాటిస్తూ సరైన లీగల్ డాక్యుమెంటేషన్‌ను నిర్వహించడం కూడా చాలా ముఖ్యం. ఇల్లు కొనుగోలు అనేది పెద్ద నిర్ణయం. అయితే, జాయింట్ హోమ్ లోన్ ద్వారా దాన్ని మరింత ఆర్థిక ప్రయోజనంతో కూడి నదిగా మార్చుకోవచ్చు. ఇది ఇంటి కొనుగోలు సామర్థ్యాన్ని పెంచటమే కాకుండా, భారీ పన్ను ఆదా చేయడానికి సహా య పడుతుంది. భవిష్యత్తులో ఆర్థిక స్థిరత్వాన్ని సాధించడానికి, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవడం చాలా మంచిదని చెప్పాలి.

## వచ్చే వారం రానున్న పీఓలు.. ఈసారి ఎన్ని ఉన్నాయంటే..




దేశీయ స్టాక్ మార్కెట్ ఎప్పుడూ మారుతూ ఉంటుంది. ప్రతి వారం కూడా కొత్త కంపెనీలు పబ్లిక్ ఇష్యూలను విడుదల చేస్తూ, తమ వ్యాపా రాలను విస్తరించేందుకు ప్రయత్నింటాయి. ఈ క్రమంలో వచ్చే వారం (మార్చి 17 నుంచి ప్రారంభమయ్యే వారం) మార్కెట్‌లో కొన్ని కొత్త పరిణామాలు చోటుచేసుకోనున్నాయి.కొత్తగా ప్రారంభమయ్యే వచ్చే వారం మొత్తం 3 కొత్త ప్రారంభం కానున్నాయి. వీటిలో రెండు విభాగానికి, ఒకటి మెయిన్‌బోర్డ్ విభాగానికి చెందినది.పరదీప్ పరివాహన్మొత్తం ఇష్యూ పరిమాణం: రూ. 44.86 కోట్లుప్రారంభ తేదీ: మార్చి 17, 2025ముగింపు తేదీ: మార్చి 19, 2025ధర పరిధి: ఒక్కో షేరుకు రూ. 93-98లాట్ సైజు: 1200 షేర్లుకేటాయింపు తేదీ: మార్చి 20, 2025భారతీయ మార్కెట్ల ఎలక్ట్రానిక్స్ తన కోసం ఆమోదం పొందింది.

# 2025లో బంగారం కంటే వెండి రేటు పెరిగే ఛాన్స్..

దేశంలో ప్రస్తుతం గోల్డ్ రేటు దాదాపు 90 వేల స్థాయికి చేరింది. కానీ ఓ నివేదిక మాత్రం బంగారం, కంటే వెండి రేటు ఇంకా పెరిగే అవకాశం ఉందని చెబుతోంది. అవును మీరు విన్నది నిజమే. అయితే ఇప్పటికే వెండి రేటు కిలోకు లక్ష రూపాయలను దాటేసింది. ప్రపంచ పెట్టుబడి సంస్థ విజ్డమ్ ట్రీ తాజా నివేదిక ప్రకారం 2025లో వెండి, బంగారం కంటే ఎక్కువ పెరుగుతుందన్నారు. ఈ క్రమంలో వెండిపై పెట్టుబడులు చేసే వారు మంచి లాభాలను పొందవచ్చని అంచనా వేసింది. అయితే దీనికి కారణాలు కూడా ఉన్నాయని తెలిపింది. గత ఏడాది ఇలా..విజ్డమ్ ట్రీ నివేదిక ప్రకారం బంగారం ధర 2024 చివరి నాటికి 17% పెరుగుతుందని అంచనా వేస్తే, అదే సమయంలో వెండి 23% పెరుగుతుందని అంచనా వేసింది. ఈ వృద్ధికి ప్రధానంగా పారిశ్రామిక రంగంలో వెండి వినియోగం పెరగడమేనని తెలిపింది. ఫోటోవోల్టాయిక్ (సౌర ప్యానెల్), విస్తరణ, ఆటోమోటివ్ ఎలక్ట్రానిక్స్, డేటా సెంటర్లు సహా పలు ఉత్పత్తుల్లో వెండి వినియోగం పెరగడం వల్ల, దీని డిమాండ్ రికార్డు స్థాయికి చేరుకుందని విశ్లేషకులు భావిస్తు న్నారు.పారిశ్రామిక రంగంలో వెండి వినియోగంసౌర విద్యుత్ రంగం: అధిక సామర్థ్యం గల రకం సౌర ప్యానెల్ వినియోగం పెరగడం వల్ల వెండి డిమాండ్ మరింత పెరుగుతోంది. ఈ క్రమంలో 2025లో ఫోటో వోల్టాయిక్ ఇన్‌స్టాలేషన్‌లు మరిన్ని నమోదవుతాయని అంచనా వేస్తు న్నారు.ఎలక్ట్రానిక్, టెలి కమ్యూనికేషన్ రంగం: 5 నెట్‌వర్క్ విస్తరణలో వెండి కూడా కీలక పాత్ర పోషిస్తుంది.



న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# దమ్ముంటే దగ్గరకు రారా.. ఏ ప్యాంట్ తడిచిందా..

"తెలుగు భాషలో నాకు నచ్చని ఒకే ఒక పదం క్షమించడం' అని ఠాగూర్ సినిమాలో చిరంజీవి చెప్పిన డైలాగ్ ఎంతగా పాపులరో తెలిసిందే. ఇప్పుడు హాట్ యాంకర్ అనసూయ కూడా అలాంటి డైలాగే కొడుతుంది. అయితే ఇక్కడ చిన్న చేంజ్ ఉంది. తెలుగు, ఇంగ్లిష్.. హిందీ భాష ఏదైనా అనసూయకు నచ్చని ఏకైక పదం 'ఆంటీ'! ఈ మాట ఇప్పటిది కాదు.. కొన్నేళ్లగా ఇదే మాట చెబుతోంది అనసూయ. ఎవరు పడితే వారు ఆంటీ అంటే ఊరుకునేది లేదు.. అలా పిలవాలంటే నా బంధునివులై ఉండాలి, లేదా చిన్నపిల్లలై ఉండాలని కుండ బద్దలుకొట్టి చెబుతోంది అనసూయ. ఆమె పలు మాధ్యమాల వేదికగా ఎన్ని సార్లు మొత్తుకున్నా యువత, నెటిజన్లు అంటీ అనే ఆమెను పిలుస్తుంటారు. సందర్భం కుదిరినప్పుడల్లా ప్రేమగా ఆంటీ అని పిలుస్తూ ఏడిపిస్తుంటారు.తాజాగా హైదరాబాద్‌లో జరిగిన సెలబ్రిటీ హోలీ సెలబ్రేషన్స్‌లో పాల్గొంది అనసూయ.



అక్కడ ఓ ఆకతాయి ఆంటీ అని గట్టిగా పిలిచాడు. అది కాస్త అనసూయ చెవిన పడింది. అంతే మండిపోయింది. అనసూయకు చిర్రెత్తిపోయింది. అంతే 'దమ్ముంటే స్టేజ్‌పైకి రా అని సవాల్ విసిరింది. నన్ను రెచ్చగొడితే ఎలా ఉంటుందో నీకు చూపిస్తా అని వార్నింగ్ ఇచ్చింది. ఏంటీ భయంతో ప్యాంటు తడిసిపోతుందా? అయితే వాష్‌రూమ్‌కు వెళ్లు అన్నట్లుగా వెనక్కి చూపించి సైగ చేసింది. 'నిన్ను మాత్రం మరచిపోను' అంటూ సదరు ఆకతాయి కౌంటర్ ఇచ్చింది. ఈ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. 'అటు అనసూయ తగ్గదు, ఇటు జనాలు మారరు అని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. యాంకర్‌గా కెరీర్ మొదలుపెట్టిన అనసూయ నటిగా క్షణం, రంగస్థలం, మీకు మాత్రమే చెప్తా, పుష్ప, విమానం, రజాకార్ చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కుతున్న హరిహర వీరమల్లు చిత్రంలో కొల్లగొట్టినాదిరో పాటతో సందడి చేయనుంది.

## న్యూ లుక్‌లో అదరగొట్టిన మహేష్ బాబు భార్య ..సినిమాల్లోకి ఫిక్స్

తెలుగు ఇండస్ట్రీలో ది బెస్ట్ జోడీ ఎవరంటే అందరు ఠక్కున చెప్పేది ..సూపర్ స్టార్ మహేష్ బాబు - నమ్రత శిరోద్కర్‌ల పేర్లే. పెద్దలను ఎదిరించి మరి లవ్ మ్యారేజ్ చేసుకున్నారు. భార్య నమ్రత లేకుండా మహేష్ పెద్దగా బయటకు కూడా రారు. మహేష్ భార్య నమ్రత శిరోద్కర్ మిస్ ఇండియా అనే సంగతి అందరికి తెలిసిందే. తరువాత పలు చిత్రాల్లో నమ్రత హీరోయిన్‌గా నటించి మెప్పించింది. మహేష్ బాబుతో వంశీ సినిమాలో హీరోయిన్‌గా చేసింది.ఈ సినిమా షూటింగ్ సమమయంలోనే మహేష్ బాబు నమ్రతతో ప్రేమలో పడటం జరిగింది. పెద్దలను ఒప్పించి మరి ఇరువురు 2005లో పెళ్లి చేసుకున్నారు. వీరికి గౌతమ్, సితార ఇద్దరు పిల్లలు ఉన్నారు. సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నప్పటికీ .. ఫ్యామిలీకి మహేష్ ఇచ్చే విలువ మరే హీరో కూడా ఇవ్వరనే టాక్ ఇండస్ట్రీలో ఉంది. షూటింగ్య మధ్యలో గ్యాప్ దొరికితే చాలు..మహేష్ భార్య , పిల్లలతో ఫారెన్ వెళ్తుంటారు.మహేష్‌ను వివాహం చేసుకున్న తర్వాత సినిమాలకు దూరం అయింది నమ్రత.కానీ అప్పుడప్పుడు స్పెషల్ ఫొటో షూట్స్ తో పాటు మహేశ్ తో పాటు స్పెషల్ ఫొటోస్‌ను ఫ్యాన్స్ తో షేర్ చేసుకుంటుంది నమ్రత. లేటెస్ట్



గా మరోసారి స్పెషల్ ఫోటోస్ ను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఫేమస్ డిజైనర్ మనీష్ మల్హోత్రా ధరించిన లాంగ్ డ్రెస్ లో మెరిసిపోతుంది. అలాగే జ్యువలరీస్ ఆభరణాలు ధరించి ఫొటోలకు ఫోజులిచ్చింది నమ్రత. ప్రముఖ జ్యూవెలరీ డిజైనర్ నాగిని ప్రాసాద్ డిజైన్ చేసిన స్పెషల్ డిజైన్డ్ ఆభరాలతో ఈ తరం హీరోయిన్స్‌కు పోటీ ఇస్తోంది నమ్రతా శిరోద్కర్. ప్రస్తుతం ఈ ఫొటోస్ సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. సూపర్ స్టార్ మహేశ్ బాబు ఫ్యాన్స్ ఈ ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ మరోసారి మహేశ్‌తో ఏదైనా సినిమాలో తళుక్కున మెరిస్తే చూడాలని ఉందని, మిస్ ఇండియా సినిమాల్లోకి ఎంట్రీ ఇవ్వాలని చేస్తున్నారు.

# అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి రిలీజ్ డేట్ ఫిక్స్

30 రోజుల్లో ప్రేమించడం ఎలా' సినిమాతో అలరించిన హీరో ప్రదీప్ మాచిరాజు తన రెండో చిత్రంగా 'అక్కడ అమ్మాయి ఇక్కడ అబ్బాయి' తో వస్తున్నారు. యూనిక్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను డుయో నితిన్, భరత్ దర్శకత్వం వహిస్తున్నారు. మాంక్స్ మంకీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈ ఎగ్జైటింగ్ ఎంటర్‌టైనర్‌లో దీపికా పిల్లి కథానాయికగా నటిస్తోంది. తాజాగా మేకర్స్ ఈ చిత్రం విడుదల తేదీని అనౌన్స్ చేశారు. ఏప్రిల్ 11న ప్రపంచవ్యాప్తంగా సినిమా థియేటర్లలో సినిమా విడుదల కానుంది. రిలీజ్ డేట్ పోస్టర్‌లో ప్రదీప్, దీపిక పిల్లిని ఒక రౌడీ గ్యాంగ్ వెంబడిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇప్పటికే విడుదలైన ఫస్ట్‌లుక్, సాంగ్స్ కి ప్రేక్షకుల నుంచి పాజిటివ్ రెస్పాన్స్ రావడంతో సినిమాపై మంచి బజ్ నెలకొంది. ఈ చిత్రంలో వెన్నెల కిషోర్, సత్య, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఎంఎన్ బాలరెడ్డి కెమెరా మ్యాన్ గా పని చేస్తున్నారు.



# ఐటెమ్ ఫిక్స్ అయినట్టేనా..



శ్రీవిష్ణు వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. 'స్వాగ్' చిత్రం తర్వాత ఆయన నటిస్తున్న మూడు సినిమాలు సెట్స్ మీదున్నాయి. గీత ఆర్ట్స్ నిర్మాణం, కార్తిక్ దర్శకత్వంలో 'సింగిల్' సినిమా చేస్తున్నారు. 'మృత్యుంజయ్' అనే ఓ థ్రిల్లర్ సినిమా చేస్తున్నాడు. దీనికి హుస్సేన్ కిరణ్ దర్శకుడు. ఇవి కాకుండా స్వాతిముత్యం ఫేం డైరెక్టర్ లక్ష్మణ్ కే కృష్ణ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. తాజాగా ఈ సినిమాకి టైటిల్ ఫిక్స్ అయ్యింది. 'ఐటమ్' అనే వర్కింగ్ టైటిల్ తో చిత్రీకరణ చేస్తున్నారని తెలిసింది. దాదాపు ఇదే టైటిల్ ఫైనల్ కావచ్చని చిత్ర బృందం నుంచి టాక్ వస్తోంది. స్వాతిముత్యం మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్. ఈ సినిమా థియేటర్స్‌లో పెద్దగా ఆడలేదు కానీ ఓటీటీలోకి వచ్చాక అందులో విపరీతంగా ఆకట్టుకుంది. అందులో వినోదాన్ని ఆడియన్స్ ఎంజాయ్ చేశారు. ఐటమ్ కూడా హోల్సమ్ ఎంటర్‌టైన్మెంట్‌తోనే రూపొందుతోంది. సితార ఈ సినిమా నిర్మిస్తున్నారు.

## పుష్ప ర్యాంపేజ్ వచ్చేది ఎప్పుడంటే..



అల్లు అర్జున్ సుకుమార్ కాంబినేషన్‌లో వచ్చిన సూపర్‌హిట్ చిత్రం 'పుష్ప'. దీనికి సీక్వెల్‌గా గతేడాది పుష్ప-2 కూడా వచ్చి హిట్ అయింది. దీనికి మరో సీక్వెల్‌గా పార్ట్ -3 ఉంటుందని ఇప్పటికే చిత్ర బృందం ప్రకటించింది. ఈ నేపథ్యంలోనే పార్ట్- 3 రిలీజ్ ఎప్పుడుంటుందనే విషయాన్ని తాజాగా మైత్రీ మూవీ మేకర్స్ నిర్మాత రవిశంకర్ వెల్లడించారు. 'రాబిన్‌హుడ్' ప్రమోషన్స్‌లో భాగంగా విజయవాడ వెళ్లిన ఆయన 'పుష్ప' సీక్వెల్ గురించి మాట్లాడారు. 2028లో 'పుష్ప 3'ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలనుకుంటున్నట్లు తెలిపారు. అల్లు అర్జున్ ప్రస్తుతం తన తదుపరి ప్రాజెక్ట్‌కు సంబంధించిన పనుల్లో బిజీగా ఉన్నారని చెప్పారు. 'పుష్ప' ఫ్రాంచైజీలో భాగంగా 2021లో 'పుష్ప ది రైజ్' తెరకెక్కింది. దీనికి కొనసాగింపుగా పుష్ప-2 వచ్చింది. ఫహాద్ ఫాజిల్, అనసూయ, సునీల్, జగపతి బాబు కీలక పాత్రలు పోషించారు. ఇప్పుడు పుష్ప 3: ది ర్యాంపేజ్' రూపొందనున్నట్లు ఇప్పటికే టీమ్ ప్రకటించింది.


## రెహమాన్ ఆరోగ్యంపై సైరాబాను ఏమన్నారంటే..

సంగీత దర్శకుడు ఏఆర్ రెహమాన్ అస్వస్థతకు గురైనట్లు ఆదివారం ఉదయం వార్తలు హల్‌చల్ చేసిన సంగతి తెలిసిందే. డీహైడ్రేషన్, గ్యాస్ట్రిక్ సమస్య కారణంగా ఆయన అస్వస్థతకు గుర య్యారని.. ఈ మేరకు చికిత్స తీసుకున్నారని ఆయన సోదరి, వైద్యులు తెలిపారు. చికిత్స అనం తరం ఆయన్ని డిశ్చార్జ్ చేసినట్లు వెల్లడించారు. అయితే తాజాగా రెహమాన్ ఆరోగ్య పరిస్థితిని ఉద్దేశించి ఆయన సతీమణి సైరా బాను ఒక ప్రకటన విడుదల చేశారు. ఆయన ఆరోగ్యంగా ఉండాలని కోరుకున్నారు. అంతేకాకుండా, తన గురించి ప్రస్తావించేటప్పుడు రెహమాన్ మాజీ భార్య అనొద్దని ఆమె కోరారు. తాము ఇంకా అధికారికంగా విడాకులు పొందలేదని తెలిపారు. కొంతకాలంగా తాను అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నానని.. అందుకే దూరంగా ఉంటున్నామని మరోసారి చెప్పారు. అంతేకానీ విడాకులు తీసుకోలేదని స్పష్టం చేశారు. ఏఆర్ రెహమాన్, సైరా బాను 1995లో పెళ్లి చేసుకున్నారు.




## రామచంద్ర ప్రభో.. ఏజెంట్‌ను ఆడుకుంటున్నారు

అక్కినేని అఖిల్ హీరోగా నటించిన చిత్రం ఏజెంట్ సురేందర్‌రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రం 2023 ఏప్రిల్‌లో విడుదలైంది. అఖిల్ కెరీర్‌లో పెద్ద ఫ్లాప్ సినిమా ఇది. ఈ సినిమా తర్వాత దర్శకుడు, హీరో నుంచి మరో చిత్రం రాలేదు. అయితే రెండేళ్ల తరవాత ఏజెంట్ ఓటీటీలో విడుదలైంది. అసలు ఈ సినిమా ఎందుకు ఫ్లాప్ అయిందో తెలుసుకోవడానికి నెటిజన్లు ఈ చిత్రం ఓటీటీలోకి రావాలని కోరుకున్నారు. వచ్చాక ఊరికే ఉంటారా? మళ్లీ ట్రోలింగ్ మొదలు పెట్టారు. 'ఏజెంట్' సినిమాల్లోని ఆణిముత్యాల్లాంటి సీన్లు, డైలాగులు, ఎక్స్‌ప్రెషన్లూ.. అన్నీ ఏరి కోరి సోషల్ మీడియాలో పార్టు పార్టులుగా పోస్ట్ చేస్తున్నారు. ఇప్పుడు ఆ పోస్ట్‌లు వైరల్ అవుతున్నాయి. లాజిక్ లేని సీన్లు, అమీర్ పేట్ క్వాలిటీతో దింపిన వీఎఫ్ఎక్స్ షాట్స్.. ఈ సినిమా డిజాస్టర్ అవ్వడం తప్పులేదు. అందుకు ఈ సినిమాకు అర్హత ఉంది" అని కామెంట్స్ చేస్తున్నారు.ఈ మధ్యకాలంలో ఏ సినిమా చూసినా నెల రోజుల్లోనే ఓటీటీలో దర్శనమిస్తుంది. కానీ ఏజెంట్ స్ట్రీమింగ్ కావడానికి రెండేళ్లు పట్టింది. ఓటీటీ సంస్థకూ, నిర్మాతకూ మధ్య కొన్ని సెటిల్‌మెంట్ కాని విషయాలు ఇబ్బంది పెట్టాయి.



Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861